ELUGU VOLUME NINETEEN

# The Voice of Truth
# సత్యవాణి
# International


దేవుడు తానే బయలు పరచుకొనెను
పేజీ 11

క్షేమకరమైన ఏకైక గైడు
పేజీ 19

ప్రభుత్వము యెడల క్రైస్తవుని బాధ్యత
పేజీ 31

పరలోక రాజ్యము
పేజీ 33

రక్షణ ఎవరికి అవుసరము?
పేజీ 67

నేడు అద్భుత స్వస్థతలు జరుగుచున్నవా?
పేజీ 80


వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001. ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

యేసుక్రీస్తు ధనబలము సైన్యబలము లేకుండా అలెగ్జాండరు కంటెను, కైసరు కంటెను, మహమ్మదు కంటెను, నెపోలియన్ కంటెను కోట్లాదిమందిని జయించారు. ఈ లోకంలో యున్న శాస్త్రజ్ఞులందరికంటే, విద్యావేత్తులందరి కంటే, వేదాంతులందరి కంటే దైవ మానవత్వాల్ని బయలుపర్చారు. కళాశాలలో విద్యాభ్యాసము ఎన్నడు చేయకపోయినా మున్నెన్నడు ఎవడు బోధింపని జీవ వాక్యములను బోధించారు. ఆయన మాట్లాడినట్లు ఎవడును, ఎన్నడును ఇప్పటికింకను మాట్లాడనేలేదు. ఆయన ఎన్నడు యేమీ వ్రాయకపోయినను ఆయనను గూర్చి వ్రాయబడిన పుస్తకములు కోకొల్లలు. చేయబడిన ప్రసంగాలు ఆసంఖ్యాకములు, లిఖించబడిన గీతములు వేలకు వేలు, గీయబడిన కళాఖండములు అఖండములు.



## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editor :*** Betty Burton Choate
***Art & Computer Consultant :*** Joshua Gootam
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand

## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson



The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వాయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.

# Voice of Truth International
# Vol - 19

## విషయసూచిక

**Editorials :**


*We Follow Christ - J.C. Choate*........... 3

*Truth has no Voice - Byron Nichols*...... 5

దేవుడు

దేవునికి బదులు యేదీలేదు ........................................ 8

క్షమించుటకు సిద్ధముగా యున్న దేవుడు ..................... 10

దేవుడు తానే బయలు పరచుకొనెను ........................ 11

దేవుని చూచుటే ఆనందము ........................................ 12

నాసా మరియు పరిణామము ........................................ 13

దేవుని వాక్యము:

అందులో తేడా యేమున్నది? ........................................ 14

దేవుని వాక్యము ........................................................ 18

క్షేమకరమైన ఏకైక గైడు ................................................ 19

లేఖనముల అధికారము ................................................ 21

తుఫానులను దేవుడు పంపెనా? .................................... 24

క్రీస్తు - క్రైస్తవ్యము

నిన్ను నడిపించునది ప్రేమా? భయమా? ......................... 25

మనస్సాక్షి దేవుని వాక్యముచే నడిపించబడాలి ..................... 28

విశ్వాసము ఒక్కటే .................................................... 29

ప్రభుత్వము యెడల క్రైస్తవుని బాధ్యత ............................ 31

సంఘము - రాజ్యము

పరలోక రాజ్యము ........................................................ 33

ఆయన రాజ్యమును మొదట వెదకాలి ............................ 36

సమృద్ధి జీవము.......................................................... 39

యేసు మన.................................................................. 41

యేసును వెంబడించుట........................................... 44
ద్రాక్షావల్లి మరియు తీగెలు........................................ 46
దేవుని రాజ్యము........................................................ 49
ఈ దేవుడు సదా కాలము మనకు దేవుడై యున్నాడు ...... 51

**క్రియలో క్రైస్తవ్యం:**

క్రీస్తు సంఘ అర్గనైజేషన్ ఎట్లున్నది?.............................. 53
క్రీస్తులో ఆశీర్వాదములు.............................................. 55
మనము ఒప్పుకొనవలెనా?............................................ 57

**క్రైస్తవ కుటుంబము; ఆరాధన**

జెకర్యా సరియైన తండ్రి.............................................. 59
మరియ చేసిన ఆరాధన............................................... 61
ప్రతి ఆదివారమున ప్రభు రాత్రి భోజనమా?.................... 64
ఆరాధనను గూర్చిన మరికొన్ని తలంపులు...................... 65
రక్షణ ఎవరికి అవుసరము.......................................... 67
వినయము నుండి పరిశుద్ధత....................................... 70

**ప్రత్యేక అంశములు:**

"బోధకులు రెవరెండ్లని పిలువబడాలి" ........................... 73
స్త్రీ బోధింపవచ్చునా? ................................................. 76
నేడు అద్భుత స్వస్థతలు జరుగుచున్నవా?........................ 80
దేవునితో వాదించకు ................................................ 82
బలుల కంటే శ్రేష్టమైనది .......................................... 84
మన గొప్ప అవుసరత ............................................... 86
మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనును ...................... 87

**ప్రసంగ సహకారి:**

దేవుడు జతపరచిన విషయములు .................................. 89
నిజమైన ప్రేమ ......................................................... 92
పాపముకు విరుగుడు-యేసుక్రీస్తు ................................. 94
ఒకడు సర్వలోకమును సంపాదించుకొని ........................ 96



# WE FOLLOW CHRIST

**J.C. CHOATE**
EDITOR-IN-CHIEF

Today's religious world is more confused than ever. There are not only all kinds of religions, churches, and cults, but added to this is fanaticism, liberalism, and materialism. To many who consider only the surface, it seems impossible to sift through the doctrines and to determine which is true and which is false. No wonder so many give up and become unbelievers.

Most overlook the fact that we can bypass all of this confusion by going directly to be Bible to learn the real and genuine truth of God. Why listen to man, and blindly read his writings, when we can hear the Lord Himself speak through His word?

In the Scriptures God has revealed His will for one and all. It is a pattern, a set of blue prints, instructing us in all things pertaining to life and godliness. The Bible is so simple and to the point that any person can understand and follow its teachings, if he is only seeking to do God's will.

Those who go to that inspired Book will learn the beautiful truths of creation and how God has dealt with man through history. The story continues with the virgin birth of Christ who lived among men, died on the cross for the sins of the world, and arose from the grave as a resurrected Lord. The careful reader will learn of the gospel of Christ, the good news of salvation, the chruch that Jesus built, the kind of worship the Lord wants, the life the christian must live, and the reward of eternal life in heaven for those who are faithful.

Why wade through all the filth, rubbish, false teachings, philosophies, and propaganda of yesterday and today when it is possible to bypass that in favor of God's word, the truth, and the one and only way that

leads to heaven?

But don't all religions claim to be 'truth'? Perhaps they would make that claim, but their teachings are not supported by God's word. There is only ONE book of God, ONE truth, ONE Lord, ONE faith ONE church, ONE gospel, ONE name, ONE worship, and ONE way. These did not originate with me, or you, or any man. It is the one and only divine way, given by God for all to follow. Whether we travel that way will depend on who we decide to follow.

As Christians we accept Christ without reservation as the Son of God, the resurrected Lord, as our Lord and Master, our Saviour who reigns in heaven as King of kings and Lord of lords, having all power and authority in heaven and earth. Because we accept Him as such, we believe in Him, in His words and His promises. We believe that one day He will return to receive us unto Himself so that where He is we will be and will abide with Him forever.

Christians choose not to reverence any man or school, or to succumb to any movement, but to follow Christ only. We are pledged not to accept any book but the Bible, not to be a member of any church but the one which belongs to the Lord, not to wear any name but the name of Christ, not to bow in worship to anyone else or anything else but the Lord, and not to live any life but the faithful Christian life.


How can anyone improve on that choice? What would be better or more rewarding?

But is this idealism possible? Certainly it is. The Christian life, as taught in the New Testament, is simple and to the point. Why? Because the Lord wants us to be saved, not burdened down with misunderstanding and confusion, wondering what His will really is.

This is our plea to all people around the world. By accepting and following the Lord only, we will be united since the Lord Himself prayed, "that they all may be one, as You, Father, are in Me and I in You; that they also may be one in Us, that the world may believe that You sent Me.

"And the glory which You gave Me I have given them, that they may be one just as We are one:"

"I in them and You in Me; that they may be made perfect in one, and that the world may know that You have sent Me, and have loved them as You have loved Me" (John 17:21-23).



# TRUTH HAS NO VOICE OF ITS OWN

*Byron Nichols*
**Managing Editor**

There is great value in truth. Surely truth is one of the greatest commodities in the world. Truth is so very important that Jesus identified Himself as the personification of it. The Lord said in John 14:6, "I am the way, and the truth, and the life: no one cometh unto the Father, but by me." Solomon's wisdom led him to recognize the value of truth. He admonished, "Buy the truth, and sell it not....." (Proverbs 23:23). In spite of its remarkable value, truth becomes of no effect if it is not made known. Truth cannot speak for itself, it cannot speak in its own behalf, it cannot tell what it wants said, it cannot make itself known-it is dependent upon us to do these things for it.

"And ye shall know the truth, and the truth shall make you free" (John 8:32). Notice that Jesus here said that freedom results from truth. Freedom is exceedingly important to every person in the whole world; thus truth of the greatest importance.

The church has been charged with the responsibility of revealing the truth to others. Jesus commissioned us to preach the Gospel (the truth) to the whole creation, making disciples and baptizing people in all nations (Matthew 28:18-20; Mark 16:15,16). Jesus implored the Father in behalf of His disciples, "Sanctify them in the truth: thy word is truth" (john 17:17). If people are to be sanctified by the truth, God's Word, they must become aware of the truth. The truth must be given a voice, and Christains are that voice.

In Ephesians 1:13 Paul calls that word of truth "the gospel of your salvation." Without having heard the word of truth those Ephesian Christians would not have had an opportunity for salvation. Christans are Christians because they have learned and obeyed the truth. Those who are not Christians are not Christians because they either have not had the truth made known to them, or they have rejected the truth.

David declared that he had not selfishly hidden God's truth, but he had made that truth known (Psalm 40:7-10). Can we, as God's children today, do anything less than that? Dare we allow God's truth to lie silently hidden in our church buildings, or even in our hearts, while the world plunges headlong into eternity without a saving knowledge of that truth? We must become truth's voice.

There is a growing number of people who believe that there is no such thing as truth that is absolute and unchanging. It is bewildering to think that such could possibly be the case, but there are even folks within the church who have yielded to this erroneous thinking. It is astounding to think that anyone who says he believes in God and believes the Bible could also believe that truth changes, that we really cannot know anything. The reason that this is so astounding is the fact that the Bible uses the word "know' and its related word forms literally hundreds of times. If truth is not absolute, if we cannot really know anything, surely we must totally reject the Bible, because it continually affirms that we can know many things, and that truth is absolute and unchanging.

Christians must stand for truth. We must be the voice of truth. We must be willing to live up to our commitment to stand with Jesus. Remember, He said that we are either for Him or against Him (Matthew 12:30). Someone has said, "He who stands for nothing will fall for anything." Surely that statement has some validity. It is our responsibility to stand with and for Jesus and truth.

While it is true that every Christian is required to stand for

and speak up for truth, this is especially so in the case of those who serve as elders in the church. God's people are facing greater struggles today than ever before in the entire lifetime of nearly all in the church. Please understand very clearly-the situation is not hopeless. However, the welfare of the church depends largely upon those who are the elders, bishops, pastors, overseers. God's inspired Word has charged each of these men with the responsibility of "holding fast the faithful word as he has been taught, that he may be able, by sound doctrine, both to exhort and to convict those who contradict" (Titus 1:9). Elders, please lead us by your example in standing for truth and against error. Please lead us in being the voice of truth. Please also lead us in doing these things "in love" (Ephesians 4:15).


As great as truth is, it cannot speak for itself. Truth can save, but only if it is pro-claimed by people. As God's children, we possess tremendous power-we possess the truth of God. However, we can diminish the power of the truth by not sharing it and declaring it. What a tragedy it will be if we do not become the voice of truth so that souls for whom Christ died can be saved!



# దేవునికి బదులు యేదీలేదు

## (No substitute for God)

**-Bobby Dockery**



ఈ లోకం అంతా దేవుని స్థానంలో ఇంకేదైనా యుంచగలమేమో యని వెదుకుచు యున్నారు. "పాశ్చాత్య దేశ మానవుడు తన వ్యక్తిగత జీవితాన్ని నడిపించ శక్తి గల దేవుని యందు ఏదో ఒక సమయంలో తన విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆ దేవుడు తన జీవితాన్ని నడిపించగలడని, తన క్రియలకు ఆయనే తీర్పరి యని అతడు విస్మరించాడు. దేవుడు మానవుని సృజించాడనే భావం పాతగిలిపోయింది. మనం పరిణామం జెందాము. నరకాన్ని గూర్చిన వార్త నమ్మదగినంత బలముగా లేదు. జీవం అంతా ఏదో ఏక్సిడెంటులా యున్నది. పాపం అనేది సాంఘిక సమస్య, అంత పట్టించుకో దగ్గదికాదు" అని ఒకాయన రీడర్స్‌డైజెస్ట్ అనే మేగజైనులో చాలా కాలం క్రితం వ్రాసాడు.

దేవునికి బదులు వినాశకరమైన సంగతులను నేటి ప్రజలు వెదుకుచున్నారు. విగ్రహారాధన, జ్యోతిషం, శకునం వేదాంతం, మత్తు మందులు, మత్తు పానీయములు, ధనం, సుఖం, సౌభాగ్యం, విలాసం వగయిరాలను దేవుని స్థానంలో వారు ఉంచుచున్నారు. అయితే దేవుని నుండి ప్రజలు ఎప్పుడు తొలగిపోదురో అప్పుడు జీవనం దుర్భరమవుతాది.

కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయి, సాంఘిక వ్యవస్థ కూలిపోతాది, ప్రజలు జీవితాలను పాడుచేసి కొంటారు. దేవుని స్థానంలో దేవునికి బదులు దేనినీ ఉంచలేము!

**1. దేవుడు లేకపోతే మంచికి, నీతికీ ఆధారమే లేదు:** దేవుడు లేకపోతే ఏమైనా చేసుకోవచ్చు! హిట్లరు 60 లక్షల మంది యూదులను హత్యచేసినా, స్త్రీలు, పిల్లలతో నిండియున్న విమానాన్ని తీవ్రవాదులు పేల్చివేసినా తప్పేమీలేదు. దేవుడు గనుక లేకపోతే తప్పు అంటూ యేమీలేనేలేదు. దేవుడు మానవుని సృజించాడని మనం ఇప్పుడు నమ్మకపోతే, మానవ జీవితాన్ని గూర్చిన ప్రత్యేకత యేమీ లేదని మనం చెప్పవచ్చును. మానవుని ప్రాణం ప్రత్యేకం కాకపోతే నరహత్య, అభిచారము, మొదలైనవి యేమీ నేరము కానేరవు!

**2. దేవుడు లేకపోతే జీవితానికి అర్థం యేమీలేదు,** బ్రదికి యుండుటకు భావం యేమీలేదు. మానవుడు ఒక జీవనశాస్త్ర ప్రయోగము మాత్రమే అవుతాడు. అతడు ప్రయోజన శూన్యుడై ప్రకృతి వలన చేయబడిన వాడవుతాడు.

**3. దేవుడు లేకపోతే ఈ విశ్వాన్ని గూర్చిన వివరణ మన యొద్ద యేమీలేదు.** ఈ సృష్టిలో యున్న అనేక సంగతులకు వివరణ మనకు యేమీ దొరుకదు. ఒక కందిరీగ కన్ను ఎట్లు కలిగినది? మానవుని మెదడు, అవయవములు వాటి నిర్మాణము, పనిచేయు విధానము, జీవకణము దాని నిర్మాణవిధానము మొదలైనవి ఎట్లు వివరించగలము? ఈ విశ్వంలో యున్న అనేక వింతలు వాటి గంభీరత ఎట్లు వివరించగలము? ఇవన్నీ వాటికవే ఒక ఏక్సిడెంటువలన కలిగినవా? లేదా సృష్టికర్త అంటూ ఒక దున్నాడా?

**4. దేవుడు లేకపోతే మనం నిరీక్షణ లేని వారమై మనుష్యులందరికంటే దౌర్భాగ్యులమై యుందుము**

ఈఆధునిక మానవుడు నరక భీతినుండి విడుదల పొందుటకు గాను చేసే ప్రయత్నములో పరలోక నిరీక్షణను కోల్పోయాడని డేవిడ్‌క్లెయిన్ గారు చెప్పారు. మానవుడు పుడతాడు, చనిపోతాడు..అంతా అంతేయని ఆధునిక మానవుని తలంపు.

అయితే దేవుడు నిరీక్షణ నిచ్చు దేవుడు. ఆయన లేకపోతే ఈ లోకంలో నిరీక్షణ యేమీలేదు(రోమా 15:13; ఎఫెసీ 5:12). దేవుని యందలి విశ్వాసమే ఈ లోకాన్ని గూర్చి మన జీవితాన్ని గూర్చి నిరాశ జెంద కుండా యుంచును.

దేవుని స్థానాన్ని మరింకొకటి యేదీ భర్తీ చేయలేదు. ఆయన పనిని మరింకొకడెవడు చేయలేడు. మన జీవితానికి భావం యేమైనా వుండాలంటే, దేవుడు దాని కేంద్ర బిందువై యుండాలి (మత్త 6:33), దేవునికి బదులు యేదీలేదు.

**–బాబీ జోకిరి**

# క్షమించుటకు సిద్ధముగా యున్న దేవుడు
## (Quick to Forgive)

*Jack Carter*

దైవికంగా యుండుట యనగా దైవిక లక్షణములు కలిగి యుండుట యని అర్థము. మనం అంతా దేవుని వలె యుండలేము గాని ఆయన వలె యుండుటకు ప్రయత్నము చేయాలి. మానవ ప్రవర్తనలో దైవిక తత్వము బయలు పరచబడును. మనం ఆయన ఆజ్ఞలు పాటించునపుడు ఆయన మనలో నివసించును గనుక యిది సాధ్యమగును (యోహాను 14:23).

యోహాను వ్రాసిన మొదటి పత్రిక 4వ అధ్యాయములో ప్రేమను గూర్చి అతడు చెప్పిన దానిని నేను యిష్టపడుదును. "ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచి యుండలేదు, మన మొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచి యుండును. ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును" (1యోహా 4:12). దేవుడు ప్రేమించు రీతిగా ప్రేమించుట ఉన్నతమైనది. ఆయన పేరుయొక్క లోతు ఎత్తులను గ్రహించు కొనాలంటే ఆయన గ్రంథమును జాగ్రత్తగ పఠించాలి. ప్రవక్తయైన మీకా యెషయా యొక్క సమకాలికుడు. దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులు ఆయనకు లోబడనొల్లని ప్రజలైనందున వారిమీదికి రాబోయే కఠిన శిక్షను గూర్చి ఈ యిద్దరు ప్రవక్తలు ప్రవచించిరి. శిక్షింపబడిన తరువాత దేవుని ప్రజలు నూతనపరచబడుటను గూర్చి మీకా గ్రంథము ఆఖరి అధ్యాయము చెప్పుచున్నది. దానిని మీకా ఇట్లు బయలు పర్చాడు: "తన స్వాస్థ్యములో శేషించిన వారి దోషమును పరిహరించి, వారు చేసిన అతిక్రమముల విషయమై వారిని క్షమించు దేవుడవైన నీతోసముడైన దేవుడున్నాడా? ఆయన కనికరము చూపుటయందు సంతోషించువాడు గనుక నిరంతరము కోపముంచడు. ఆయన మరల మన యందు జాలిపడును, మన దోషములను అణచివేయును, వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములో నీవు పడవేతువు" (మీకా 7:18-19).

మన దేవుడు పాపములు క్షమించుటకు సిద్ధముగా యున్నందున నేను కృతజ్ఞుడను. నిజానికి మనకున్న నిరీక్షణ అదొక్కటియే. తదుపరి దేవుడు క్షమించు రీతిగా క్షమించుట మనకున్న ఒక దీవెన. ఆయన క్షమించు నప్పుడు పాక్షికంగా క్షమించరు. ఆయన మన దోషములను అణచివేయును, మన పాపములన్నిటిని సముద్రపు అగాధములో పడవేయును. దేవుని వలె క్షమించుటకు, ప్రేమించు టకు మనము ఎంతో నేర్చుకొనవలసి యున్నది. దైవికంగా యుండాలంటే గొప్ప సవాలుకాదా? దేవుడు క్షమించుటకు సిద్ధముగా యున్నారు.

జేక్ కార్టర్

# దేవుడు తానే బయలు పరచుకొనెను
## (God Revealed Himself)

**-Rick Cunningham**

మోషే తన జీవితకాల అంతమందు తన ప్రజలకు దేవుడు చేసిన దంతటినీ వారు జ్ఞప్తికి తెచ్చుకొనవలెనని ప్రయత్నించెను. "భూమి మీద నరుని సృజించిన దినము మొదలుకొని నీకంటె ముందుగా నుండిన మునుపటి దినములలో ఆకాశము యొక్క ఈ దిక్కు నుండి ఆకాశము యొక్క ఆ దిక్కువరకు ఇట్టి గొప్ప కార్యము జరిగెనా? దీనివంటి వార్త వినబడెనా? అని నీవడుగుము. నీవు దేవుని స్వరము అగ్ని మధ్యనుండి విని నట్లు మరి ఏజనమైనను విని బ్రదికెనా? మీ దేవుడైన యెహోవా ఐగుప్తులో మీ కన్నుల యెదుట చేసిన వాటన్నిటి చొప్పున ఏ దేవుడైనను శోధనల తోను సూచక క్రియలతోను మహత్కార్య ములతోను యుద్ధము తోను, బాహు బలముతోను చాచిన చేతితోను మహా భయంకర కార్యములతోను ఎప్పుడైనను వచ్చి ఒక జనములో నుండి తన కొరకు ఒక జనమును తీసికొన యత్నము చేసెనా? అయితే యెహోవా దేవుడనియు ఆయన తప్ప మరియొకడు లేడనియు నీవు తెలిసికొనునట్లు అది నీకు చూపబడెను" (ద్వితీ 4:32-35).

అయితే మోషే పూర్ణ గాథను ఎరిగిన వాడు కాడు. ఒక కాలమందు దేవుడే శరీరము దాల్చి మానవుల మధ్య నివసించును. దైవావతారమైన యేసు తండ్రియొక్క మాటలు వినిపించును. ఆయన ఈ లోకమునుండి ఒక ఆత్మీయ రాజ్యమును తన కొరకు ఏర్పరచుకొనును. అది శోధనలతోను, ఆశ్చర్య కార్యముల తోను భయంకర కార్యములతోను, బాహు బలము చేత చాచిన జాలిగ చేతులతోను, భయంకరమైన రోమా దేవుని సిలువతోను ఆరంభమగును.

మానవుల విశ్వాసము నెలకొల్పు నిమిత్తము దేవుడు మోషే ద్వారా ఆశ్చర్య కార్యములు చేసెను. అయితే యేసుద్వారా ఆయన మనలను ప్రేమించుచున్నాడనియు, క్షమించుటకు సిద్ధముగా యున్నాడనియు, మనం ఆయనయందు విశ్వాసముంచితే నిత్యము మనలను రక్షించుననియు మనకు విశద పరచి యున్నారు. యెహోవాయే దేవుడు, ఆయన తప్ప వేరొక దేవుడు లేనేలేడు.

-రిక్ కన్నింగమ్

# దేవుని చూచుటే ఆనందము

## (Happiness is seeing God)

***-Bill Dillon***



నీవు సంతోషముగా యుండ గోరుచున్నావా? దేనిలో సంతోషమున్నది? సంతోషాన్ని అనేక విధాలుగా వర్ణించ వచ్చును గాని కీర్తనాకారుడిట్లను చున్నాడు. "జీవ మార్గమును నీవు నాకు తెలియ జేసెదవు. నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు, నీ కుడిచేతిలో నిత్యము సుఖములు కలవు" (కీర్తన 16:11).

పరలోక పట్టణములో రక్షింపబడినవారి సంతోషమును వివరించుచు యోహాను ఇట్లు తెలియజేయుచున్నాడు: "ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్ష పరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము" (1యోహాను 3:2).

దేవుని ప్రజలు ఆయన సన్నిధిలో యుండి ఆయన ముఖ దర్శనము చేయుట ఎంతో సంతోషము. భక్తిహీనులకు అది ఒక భయంకర అనుభవము. దేవుని తీర్పునుండి పారిపోవు దుర్మార్గులు పర్వతములకు బండరాళ్లకు, "మీరు మా మీదపడి ఆయన సన్నిధికిని గొర్రెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగు చేయుడి అని పర్వతములతోను బండలతోను చెప్పుదురు" (ప్రకట 6:17).

మనము క్రమక్రమముగా దేవుని సారూప్యములోనికి మారవలెనని దేవుని చిత్తమై యున్నది. భూమిపై మనము జీవించునంత కాలము ఈ మార్పు సంభవించుచు యుండగా, ఈ జీవితానంతరం ఒకానొక దినమందు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము. అది నిత్య సంతోషము!!

**-బిల్ డిల్లాన్**

# నాసా మరియు పరిణామము
## (Nasa and Evolution)

National Aeronautics Space Agency వారు అంగారక గ్రహము మీదికి ఈ మధ్య పంపిన ఉపగ్రహము ఆ గ్రహము యొక్క అనేక ఛాయ చిత్రములను భూమికి తిరిగి పంపించినది. అమెరికా దేశము పంపిన ఆ చిన్న ఉపగ్రహముకు బీగిల్-II (Beagle II) అని అంతరిక్ష పరిశోధన సంస్థవారు నామకరణము చేసిరి. ఈ బీగిల్ పేరు చార్లెస్ డార్విన్ జీవరాసుల ఉత్పత్తిని పఠించుటకు గాలపోగోస్ ద్వీపమును పయనించిన ఓడకు మొదట పెట్టబడినది. అతడు భూమిపై దేవుని వలన గాక ప్రకృతి ఏర్పాటు(Natural Selection)వలన జీవమారంభమాయెనను సిద్ధాంతమును మొదలుపెట్టెను.

చెప్పుకోదగ్గ అంశము ఏమంటే 1859లో డార్విన్ బీగిల్ ఓడలో ఆ ద్వీపముకు ఏ ఉద్ధేశ్యముతో వెళ్ళెనో అదే ఉద్ధేశ్యముతో NASA వారు అంగారక గ్రహము యొద్దకు బీగిల్-II అనే అంతరిక్ష నౌకను పంపించిరి. ఇంకొకమాటలో ఈ అంతరిక్షపరిశోధన సంస్థ NASA వారు పరిణామ సిద్ధాంతము రైటేయని నిరూపించుటకు ప్రయత్నించుచున్నారు! లేకపోతే వారు అంగారక గ్రహముకు పంపిన నౌకను బీగిల్-IIఅని ఎందుకు నామకరణం చేసారు? అయితే యదార్ధమని నిరూపించుటకు అసాధ్యమైన దానిని నాసా సంస్థ నిరూపించుటకు ప్రయత్నించుట విచారకరము. వారు అమెరికా ప్రజల ధనమును నిష్ప్రయోజన మైనదాని కొరకు వినియోగించుచున్నారు.


నాసా సంస్థలో యున్న పరిణామ సిద్ధాంత సపోర్టర్లకు ఇదంతా ఎరుకే. వారు బైబిలు చెప్పు సృష్టి క్రమమును అంగీకరిస్తే, అది చెప్పు నైతిక సూత్రములను కూడా వారంగీకరించాలి! అయితే పరిశుద్ధ లేఖనములలో చెప్పబడిన సత్యమును అంగీకరించకుండుటకు NASA వారు ఎంత దూరమైనా వెళ్తారు, ఏమైనా చెబుతారు, ఏమైనా చేస్తారు. "యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను. ఆయననోటి ఊపిరిచేత వాటి సర్వ సమూహములు కలిగెను...ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను" (కీర్తన 33:6-9).

**బిల్ డిల్లాన్**

# అందులో తేడా యేమున్నది?

## (Does it Make a Difference?)

***-Ralph Hunter***



ఆదికాండము మొదటి అధ్యాయములో చెప్పబడిన రోజుల కాలము ఎంతైనా యేమన్నా తేడా యుంటాదా? ఈ ప్రశ్నను గమనించేసరికి మనకు మూడు రకములైన ప్రత్యేక తలంపులు వస్తాయి.

మొదటిగా దేవుడు లేడనే పరిణామ సిద్ధాంతీకులు జ్ఞాపకముకు వస్తారు. అయితే ప్రస్తుతము వారిని గూర్చి సమయము వెచ్చించము.

రెండవదిగా దైవిక పరిణామము నందు విశ్వాసమును వారు దేవుడున్నాడని ఆదికాండములో చెప్పబడిన దినములు చాల పొడవుగా యుండేదని వారు నమ్ముదురు. ఒక్కొక్క రోజు సుదీర్ఘమైన కాలము గనుక దేవుడు సంకల్పించిన సృష్టినంతటిని ఆ రోజులో సమాప్తి చేయగలిగెనని వారు నమ్ముదురు.

మూడవదిగా సృష్టి క్రమమునందు విశ్వాసముంచువారు. ఆదికాండములోని రోజులు ఒక్కొక్కటి 24 గంటలుండేవని వారు నమ్ముదురు.

దేవుడున్నాడని మనం నమ్మినంత కాలము పై మూడింటిలో యేది నమ్మినను అందులో తేడా ఏమైనా యున్నదా?

దిగువ నుదహరించిన తలంపును ఆలోచించుము. దైవిక పరిణామ విశ్వాసులు, సృష్టిక్రమ విశ్వాసులు కూడ దేవుని యందు నమ్మిక యుంచెదరు. గనుక మనం మొదటిగా ఆ సృష్టికర్త యొక్క మాటలనే గమనించుట మంచిది. దైవావేశముతో అపొ. పేతురు, "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగ లేదుగాని మనుష్యులు పరి శుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21) యని చెప్పెను. దీనికి ముందుగానే దేవుని శక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయ చేసియున్నాడని పేతురు పలికెను ( 2 పేతురు 1:2-3). మానవ ఆలోచనను బట్టి పూర్ణము చేయబడ వలసిన ఖాళీ లేఖనములలో ఏదైనా యున్నదా? మన జీవానికి భక్తికి కావలసిన వాటినన్నిటిని ఆయన దయచేసి యున్నందున మానవాలోచనతో పూర్ణము చేయబడ వలసినవి యేమీ లేవు.

2 తిమోతి 3:16-17లో అపొ.పౌలు, "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్య మునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమై యున్నదని" చెప్పెను. లేఖనములను సరిగ విభజించుట ద్వారా మనము దేవుని యెదుట యోగ్యునిగా అగుపడుదుమని 2తిమో 2:15లో అతడు చెప్పెను. దేవుని వాక్యమునకు మనము కలుపుటగాని తీసివేయుటగాని చేయరాదు లేదా ఒక లేఖనాన్ని మరొక దానికి విరుద్ధముగా ప్రయోగించరాదు.

ఈ సంగతులు మనసునందుంచుకొని దిగువ వాటిని గమనించుము: ప్రవక్తయైన మోషే అదే దైవావేశము వలన సృష్టి క్రమమును గూర్చి వ్రాసెను (ఆదికా 1:14-15), మరల అదే దైవావేశముచే ప్రవక్తయైన యిర్మియా, రాత్రింబగళ్లున్నంత కాలము ఆయన క్రొత్త నిబంధన చేయుదునని వాగ్దానము చేసెనని చెప్పుచున్నాడు (యిర్మియా 31:31-36).

రాజైన దావీదుకు చేయబడిన వాగ్దా నములోని వాస్తవములను ప్రవక్తయైన యిర్మియా యిట్లు చెప్పెను: "యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా-దివారాత్రములు వాటి సమయములలో ఉండకపోవునట్లు నేను పగటికి చేసిన నిబంధనను రాత్రికి చేసిన నిబంధనను మీరు భంగము చేయ గలిగిన యెడల, నా సేవకుడైన దావీదు సింహాస నము మీద కూర్చుండి రాజ్య పరిపాలన చేయు కుమారుడు అతనికి ఉండక మానడని అతనితో నేను చేసిన నిబంధన వ్యర్థమగును. యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు. పగటిని గూర్చియు రాత్రిని గూర్చియు నేను చేసిన నిబంధన నిలకడగా ఉండనియెడల భూమ్యాకాశము లను గూర్చిన విధులను నియమించు

వాడను నేనుకాని యెడల... నేను యాకోబు సంతానపువాడగు నా సేవకుడైన దావీదు సంతానమును విసర్జింతును" (యిర్మియా 30:20-21,25).

యిర్మియా 31లో చేయబడిన వాగ్దానము క్రీస్తులో నెరవేరెనని హెబ్రీ 8వ అధ్యాయము చెప్పుచున్నది. 2 సమూయేలు 7:5-17లో దావీదు సింహాసనమును గూర్చి చేయబడిన వాగ్దానము క్రీస్తులో నెరవేరెనని లూకా 1:32,33 చెప్పుచున్నది. రాత్రింబగళ్ళు 24 గంటల వ్యవధి గలవే యని చెప్పుటలో యిర్మియా మనకేమైనా సంశయములు కల్పించెనా? హెబ్రీ పత్రిక లేఖకుడు, లూకా సువార్త లేఖకుడు కూడ మోషేవలె ఒకరోజు వ్యవధిని గూర్చి అతనితో ఏకీభవించుచున్నారా?

ఆదికాండము మొదటి అధ్యాయములో చెప్పబడిన దినవ్యవధిని గూర్చి యేసు యొక్క మాటలను కొన్నిటిని గమనింతము: "ఆయన - సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించె నని...మీరు చదువలేదా?" (మత్తయి 19:4). ఈ మాటలద్వారా యేసు ప్రభువు ఆదికాండము 1:27 లో చెప్పబడిన సంగతిని జ్ఞాపకము చేసెనుగదా. వెయ్యి సంవత్సరముల మట్టుకు స్త్రీ లేకుండా పురుషుడుండెనా? పురుషుడు స్త్రీని విడనాడ వచ్చునే దీర్ఘకాలము ఎప్పుడైనా యుండెనా? మత్తయి 19:4లోను, 19:8లోను చెప్పబడిన "ఆదినుండి" యనే మాట ఒకే సమయాన్ని సూచించుచున్నదా? లేదా ఈ సమయం విషయంలో యేసు గజిబిజి యాయెనా?

మరల మత్తయి 12:40లో "యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగిలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్లు భూ గర్భములో యుండునని" ప్రభువు చెప్పెను. పాత నిబంధనలో చెప్పబడిన రోజులయొక్క వ్యవధి ఖచ్చితమని ప్రభువు వినియోగించిన యెడల, ఆయన సమాధిలో గడిపే కాలము కూడ అంతే ఖచ్చితమని ఆయన ఎరుగరా?

మరియు అపొస్తలులు ద్వారాను ప్రవక్తల ద్వారాను ఇయ్యబడిన యెహోవా వర్తమానము ఖచ్చితము కాకపోతే, ఈ లోకాంతమును గూర్చిన సంగతుల విషయమై మనం ఏమనుకోవాలి? అపొస్తలులు యేసువారికేమి బోధించెనో వాటినే బోధింపవలెనని ఆజ్ఞాపింపబడిరని మనం జ్ఞాపకముంచుకోవాలి (మత్తయి 28:20). పేతురు, పౌలులు ఇట్లు వ్రాసారు: "ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కట మైన వేంద్రముతో లయమై పోవును, భూమియు దానిమీద నున్న కృత్యములును కాలిపోవును" (2 పేతురు 3:10). "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము" (1కొరింథీ 15:51-52).

ఈ మాటలు నమ్మదగినవా?

పరలోక ప్రభువు ఈ లోకాంతమును గూర్చి ఖచ్చితమైన వివరణను అపొస్తలులు కిచ్చారా? యనే ప్రశ్న మన మదుగవలసి ఉన్నది. ఈలోకాన్నంతటిని ఒక రెప్పపాటున నాశనంచేయుటకు శక్తిగల దేవుడు,స్వల్ప కాలములోనే ఈ లోకాన్నంతటిని సృజించు శక్తిలేనివాడా?

ప్రియులారా, ప్రశ్న అంతా సృష్టి జరిగింపబడిన దినముల వ్యవధిని గూర్చి కాదు గాని దేవునిచే మన కియ్యబడిన బయల్పాటును గూర్చియే. ఆదికాండము 1:26-27లో దేవుని స్వరూపమందు చేయబడిన మానవుని గూర్చి చదువుదుము. "దేవుడు-మనస్వరూపమందు మనపోలిక చొప్పున నరులను చేయుదము;...దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను, స్త్రీని గాను పురుషునిగాను వారిని సృజించెను" (ఆదికా 1:26-27). ఆదికాండము 3:6లో మానవుని అతిక్రమమును గూర్చి మనకు చెప్పబడి యున్నది. ("ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను. అతడు కూడ తినెను). మరల 3:15లో రక్షణ నిరీక్షణ అనుగ్రహించ బడెను. ("మరియు నీకును స్త్రీకిని, నీ సంతానమునకు ఆమె సంతానమునకు వైరము కలుగ జేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమెమీద కొట్టుదువు అనెను"). ఈ రీతిగ పాపపు పర్యవసనాన్ని అధిగమించవచ్చును. ఈలాగున వ్రాయబడిన సంగతులు ఖచ్చితమైనవికాకపోతే మన రక్షణను గూర్చిన ఖచ్చితమైన నిర్ధారణను మనమెట్లు కలిగి యుండగలము?

గొప్ప విమోచనను గూర్చి, పాపముల నుండి రక్షణను గూర్చి నేను నిర్ధారణ కలిగి యుండకపోతే, దానివలన కలిగే పర్యవసనాన్ని గూర్చి రాబోవు తీర్పును గూర్చి నేనెట్లు నిర్ధారణ కలిగి యుండ గలను? "మనమందరము దేవుని న్యాయ పీఠము ఎదుట నిలుతుము" అని పౌలు చెప్పాడు (రోమా 14:10). "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైననుసరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీ 5:10).

దేవుడు 24 గంటల వ్యవధిగల రోజులలో తాను సృష్టి జరిగించినట్లు మనం అంగీకరించకపోతే, తాను చెప్పినట్లు ఈ లోకాన్ని ఒక్క ఘడియలో గాక లక్షలాది సంవత్సరములలో నాశనము చేయునా? దీనిని గూర్చి ఆలోచించాలి (1 కొరింథి 15:51-52; 2 పేతురు 3:10-12). సృష్టిక్రమాన్ని, ఈలోకాంతమును, రక్షణ సంకల్పమును మనం ఎట్లు గ్రహించు కొనుచున్నామో యనునది నిజంగా తేడాగానే యుంటాది. చివరి ప్రశ్న అంతా ప్రభువు యిచ్చిన బయల్పాటును అంగీకరించుచున్నానా? లేదా? యనునదియే.

- రాల్ఫ్ హంటర్

# దేవుని వాక్యము
## (God's word)


*-Jerry Jenkins*

చాల శక్తివంతమైన దూర దర్శినులు ఇప్పుడున్నాయి. అయితే భూమికి సమీపముగా యున్న నక్షత్రము నుండి భూమిని చూపించగలిగే దూరదర్శిని మాత్రం ఇంకా తయారు చేయబడలేదు. అయితే భూమిని మాత్రమే కాదు, దానిని మించి చూడగలిగే యంత్రము ఒకటి యున్నది. అది ఎంత ప్రత్యేకమైనదంటే దానివలన మానవుడు గతాన్ని మాత్రమే గాక భవిష్యత్తును కూడ చూడగలుగును. మానవుడు వర్తమాన భూత భవిష్య త్కాలములు చూడగల్గునట్లు చేయగల పరికరమే దేవుని వాక్యము, బైబిలు గ్రంథము. దేవుని వాక్యము ద్వారా దేవుడు సృజించిన లోకమును దానిలోని జీవ రాసులను చూడగలము (హెబ్రీ 11:3). ఆయన ప్రేమను కనుగొన గలము. (యోహాను 3:16) మరియు మన పాపముల నిమిత్తమై మరణించిన రక్షకుని కనుగొన గలము (రోమా 5:6-11).

కొందరు బహుధనవంతులైన బంధువు లను కలిగియున్నారు. వారు తమ బంధువులకు కోట్లాది రూపాయల సంపత్తును స్వాస్థ్యముగ ఇయ్యగలరు. అయితే రక్షింపబడిన వారిలో గల స్వాస్థ్యమును ఏ మానవుడు ఇయ్యలేడు. దేవుని వాక్యము ఒక్కటి మాత్రమే దానిని చేయగలదు. మనము సువార్తకు లోబడి వాక్య ప్రకారము నడుచుకొంటే అది సాధ్యమే (అపొ.కా.20:32).


అందువలననే ఇశ్రాయేలీయుల మధుర గాయకుడైన దావీదు ఇట్లు వ్రాసాడు: "నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను. వేలకొలది వెండి బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మ శాస్త్రమునాకు మేలాయెను" (కీర్తన 119:71). మరల "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" (కీర్తన 119:97)

-జెర్రీ జెంకిన్స్



# క్షేమకరమైన ఏకైక గైడు
## (The only Safe guide)

*-John Thiesen*



మన జీవితానికి క్షేమ కరమైన గైడు యేది? పరలోకమునకు వెళ్లుటకు అనేకమైన వాటిపై మానవులు ఆధార పడుదురు, గాని మనలను అక్కడకు చేర్చుటకు ఒకే ఒక్క మార్గదర్శి యున్నది. అయితే అనేకులు నకిలీ గైడులు ననుసరించుచు మోసపోవుచున్నారు. అది విచారం.

**కొందరు తమ హృదయాన్ని అనుస రింతురు:** కొందరు నా హృదయంలో బాగానే ఫీలవుచున్నారు. గనుక నేను క్షేమమే యని చెబుతారు. అయితే ఒకని

హృదయాన్ని ఈ విషయాల్లో నమ్మకూడదని బైబిలు చెప్పుచున్నది. "హృదయము అన్నిటి కంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధి కలదని" బైబిలు చెప్పుచున్నది (యిర్మియా 17:9). జ్ఞాని యైన సొలొమోను, "తన మనస్సును నమ్ముకొను వాడు బుద్ధిహీనుడని" చెప్పాడు (సామె 28:26). ఈ వాక్యముల వలన ఒకని మనస్సును బట్టి నడుచుకొంటే అది అతనిని కాని స్థానమునకు నడుపునని తెలిసికొన గలము.

**అంతరంగ వెలుగు ఒక మార్గదర్శి?** కొందరు నీ అంతరంగ వెలుగునే మార్గ దర్శిగా ఎంచుకోమని చెబుతారు. మనలో ప్రతివానిలోను దేవుడు ఆత్మీయ జ్ఞానమును ఉంచియున్నాడని మనము చేయవలసిన దంతా ఒక గనిలో దిగినట్లు దానిలోనికి దిగవలయునని వారి ఉద్దేశ్యము. అయితే, "యెహోవా తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" అని యిర్మియా చెప్పుచు న్నాడు (యిర్మి 10:23). అందువలననే మనుష్యునికి వెలుపటనుండి బయల్పాటు అవుసరమాయెను. ఆ వెలుగు మనుష్యు నిలో లేదు సరిగదా అతనికి పరలోక మార్గము చూపు మార్గదర్శి (దీపము) అవుసరమాయెను.

**అంతరాత్మ మార్గదర్శిగా:** నీ అంతరాత్మనే ఒక మార్గదర్శిగా యుండ నిమ్మని మరికొందరు చెబుతారు. యిది చాలమందికి ఆమోదమే. తార్సువాడైన సౌలు క్రైస్తవులును హింసిస్తూ దేవుని యెదుట సరియైనదే చేయుచున్నాననుకొని మంచి మనస్సాక్షితో ఆ పనిచేసెను (అపొ.కా. 23:1; 26:9), గాని అతని మనస్సాక్షి మంచిదికాదు. ఏలయనగా నిజానికి అతడు దేవునికి వ్యతిరేకముగా పనిచేయుచుండెను (1తిమోతి 1:13, 15).


**దేవుని వాక్యము ఒక్కటే క్షేమమైన గైడు**

దేవుని కొరకు జీవించుటకు, పరలోకమునకు సిద్ధపడుటకు వున్న ఏకైక క్షేమకరమైన మార్గదర్శి బైబిలు మాత్రమే. "క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీవెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢి యని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటియందు నిలకడగా ఉండుము" అని పౌలు తిమోతిని హెచ్చరించాడు (2 తిమోతి 3:15). లేఖనములు పరలోకమునుండి దేవునిచే పంపబడిన బయల్పాటు. వాటిలో మనయెడల దేవుని చిత్తము, మన మనస్సులను ప్రకాశింప జేసే వెలుగు, మన పాదములకు దీపమును, నీతిమార్గమున నడిపించు మార్గదర్శియై యుండి ఈ చీకటి లోకమునుండి పైనున్న ప్రకాశమైన పట్టణమునకు నడిపించును.

జాన్ థీసన్

# లేఖనముల అధికారము
## (The Authority of Scripture)

*David Deffenbaugh*



బైబిలు యొక్క అధికారము అనే అంశము అన్ని కాలములలోను చాల ప్రాముఖ్యమైనది. ఈయంశమును గూర్చి ఒకడు ఎట్లు నిశ్చయించుకొనునో దానిపై అతని ఆత్మీయ ఉనికి ఆధారపడి యున్నది. బైబిలు దేవుని అధికారమైతే ఒకని జీవితం ఎట్లు నడిపించబడునో నిశ్చయించబడును. లేఖనములకు భావార్థము చెప్పుట, వివరించుట తదుపరి జరుగును నిజమే, అయినను అది దీనికి సంబంధించిన అంశమే. అయితే బైబిలు అధికారము లేకపోతే, అదిచెప్పునది ప్రాముఖ్యము కాదు. అది కేవలం ఆసక్తిని మరియు పురాతన ఆసక్తిని రేపునది మాత్రమే యగును.

లేఖనములు దేవుని వాక్యమై యున్నవనే భావముతో వాటి అధికారమును పరిగణించవలసి యున్నది. ఆ వాక్యము మూడు ప్రాముఖ్య విధములుగా బయలు పరచబడియున్నది. మొదటిగా అది దేవుడే నేరుగా మాటలాడుటవలన బయలు పరచబడెను. సృష్టి క్రమములో యిది మొదట బయలు పరచబడెను. దేవుడు కలుగును గాక యని పలుకగా అది అట్లాయెను. సృష్టి జరిగిన ఆరు దినములలోను ఆయన చెప్పిన మాట చొప్పున ఆయెను. దేవుని నోటనుండి వచ్చిన వాక్యము యొక్క అధికారము తిరస్కరింపబడనిది. ఇంతకుముందు లేని దానిని ఆయన ఉనికి కలిగియుండు దానిగా తన నోటిమాట చొప్పున చేసెను.


రెండవదిగా దేవుని వాక్యము

శరీరాకారముగా ప్రత్యక్ష మాయెను. "ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" అని యోహాను చెప్పెను (యోహాను 1:14). వాక్యమైన యేసుక్రీస్తు సంపూర్ణాధికారమునకు మాదిరియై యుండెను. దానిని ఆయన అనేక విధములుగా నిరూపించెను. ఆయన మాట పలుకగానే ప్రకృతిలోబడెను (మార్కు 4:41). ఆయన మాట వినగానే మృతులు విని సజీవులైరి (యోహాను 11:43). ఆయన మాట పలుకగానే అపవిత్రాత్మలు ఆయనకు లోబడెను (మార్కు 1:27). ఆయన భూలోక యాత్ర ముగియుసరికి "ఇహమందును పరమందును నాకు సర్వాధికారమీయబడియున్నది" యని చెప్పెను (మత్తయి 28:18).

మూడవదిగా, దేవుని వాక్యము లిఖిత పూర్వకముగా మనకు ప్రత్యక్ష మాయెను. ఇక్కడ లేఖనములు దైవావేశములనే ప్రాముఖ్యాంశమును గుర్తించవలసియున్నది. బైబిలు ఎక్కడనుండి లేక ఎవరినుండి కలిగినదోయను అంశమునకు దైవావేశము జవాబుగా యున్నది. అది దేవునివలన కలిగెనా? లేక మానవుని వలన కలిగెనా? దానిని నిరూపించుటకు ఈ వ్యాసము చాల సంకుచితమైనదే అయినను, లేఖనములు దైవావేశములని నమ్ముటకు చాలినంత ఆధారములున్నవని గ్రహించుకోవలెను. నిజానికి, బైబిలు లిఖిత పూర్వక దేవుని వాక్యమని స్థాపించగలిగితే, అది దేవుడు నోటితోపలికిన మాటయని, శరీరాకారము దాల్చిన వాక్యమని, అధికారపూరిత దైవవాక్కు అని నిర్ధారణ యగుచున్నది.


నిజానికి మనం అడుగవలసిన ప్రశ్న యేమంటే, మానవుడు దేవుని పరిపూర్ణ అధికారమునకు ఎప్పుడు విధేయుడవుతాడు? అతడు కావాలంటే ఈరోజే దేవుని వాక్యమునకు విధేయుడు కావచ్చును. తద్వారా వాగ్దానము చేయబడిన గొప్ప రక్షణను పొందవచ్చును. లేదా అతడు తీర్పు దినము వరకు కనిపెట్టుటకు నిశ్చయించుకొనవచ్చును (యోహాను 12:48), మనం ఆయనకు విధేయు లగుటకు ఎప్పుడు నిశ్చయించుకొనినను, ప్రతివాని మోకాలును ఆయన నామమున వంగుననియు, ప్రతివాని నాలుక ఆయన నామమును ఒప్పుకొనుననియు లేఖనములు చెప్పుచున్నవి (రోమా 14:11).

–దేవిడ్ డిఫెన్‌బాగ్



# తుఫానులను దేవుడు పంపెనా?
## (Did God Send the Storms?)

*-Leon Barnes*



ఏదైనా మంచి జరిగితే అది మనవలననే కలిగినదని మనం గొప్ప చెప్పుకుంటాము. అది వింతగానే యున్నది. వాతావరణం కొన్ని రోజులు మంచిగా యుంటే దానికి మేమే బాధ్యులమని వాతావరణ శాఖవారు చెప్పుకుంటారు. అయితే తుఫానులు, గాలిదుమ్ములు మా వలననే కలిగినవి అని వారెన్నడు చెప్పుకొనరు. ఏదైనా తుఫానుల వలన గాలివానల వలన కలిగిన వినాశము దేవుని వలననే కలిగినదని సాధారణంగా మనం చెప్పుకుంటాము. "ఈ తుఫానులు దేవుడు మన కెందుకు పంపించారు? ఆయనకు మనపై ఎందుకైనా కోపము వచ్చినదా?" యని బాధితులు తరుచు ప్రశ్నించు కొంటారు.

నిశ్చయముగా దేవుడు తుఫానులను పంపించే శక్తిగలవారు. నోవహుకాలము

నాటి పాప ప్రపంచాన్ని నాశనం చేయుటకు గాను దేవుడు జలప్రళయమును పంపించారు. మోషేయొక్క నాయకత్వముపై తిరుగుబాటు చేసిన కోరహును మ్రింగి వేయునట్లు ఆయన భూకంపమును కలుగజేసారు. సొదొమ గొమొఱ్ఱాల యొక్క ఘోర దుష్టత్వమును ఇక భరించలేక దేవుడు ఆ పట్టణములను అగ్ని గంధకములతో నాశనం చేసారు.

ప్రజలపై తుఫానులను పంపడానికి ఒక్కోసారి దేవుడు సాతానుకు అనుమతిని అప్పుడప్పుడు యిస్తారని కూడ మనం ఎరుగుదుము. యోబు గ్రంథములో యోబు యొక్క పదిమంది కుమారులను నాశనం చేయుటకు, వారిపైకి తుఫాను పంపుటకు దేవుడు సాతానుకు అనుమతి నిచ్చారని మనం ఎరుగుదుము.

అయితే నిజానికి, దేవుని యొక్క హస్తము నేరుగా లేకుండా ప్రకృతిసిద్ధముగా అనేక సంగతులు ఈ లోకంలో జరుగు చున్నవి. చెడ్డవారికి మంచివారికి తుఫానులు సంభవిస్తాయి. వాటివలన వ్యాపార స్థలములు, ఇండ్లు, సంఘ ఆలయాలు కూడ కూలిపోతాయి. అది దేవుని తీర్పు వలన గాక, లోకం పాపముతో నిండి యున్నందున ప్రకృతి యొక్క పనియై యుండును.

ప్రకృతి వలన గొప్ప విపత్తు సంభవించినను, దేవుడు కీడునుండి మేలును కలుగజేయగలడని మనం మరిచిపోరాదు. దేవుని ప్రేమించు వారికి, ఆయన సంకల్పము చొప్పున పిలువ బడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగునని కూడ ఆయన మనకు వాగ్దానము చేసారు (రోమా 8:28). తుఫాను మంచిది కాదు గాని దానినుండి ఆయన మనకు మంచిని కలుగ జేయగలరు. తుఫాను బాధితుల వలన యితరుల హృదయాలు కదిలించ బడ్డాయి. తుఫాను వలన కలిగిన నాశనమును బట్టి ఈ లోకంలో మన జీవనం ఎంత సున్నితమైనదో కూడ మనం గ్రహించుకోగలము. మన జీవనం నిజంగా అంతలో కనబడి అంతలోనే మాయమై పోవునట్టి ఆవిరి వంటిదే.

మనం పరలోకమునకు చేరుకొని ఈ లోక విషాదముల నుండి దూరము కాగలము. అది ఆత్మయొక్క నివాస స్థానము. అక్కడ మరణం వుండదు, దుఃఖము వుండదు, వినాశము విపత్తులు అక్కడ వుండవు. అక్కడకు చేరుకొనుటకు అనుదినం జీవించెదము గాక!

**-లియోన్ బార్నెస్**



# నిన్ను నడిపించునది ప్రేమా? లేక భయమా?
## (Controlled by Fear or Love?)

*-David Chadwell*



మానవ సంబంధాలలో మిక్కిలి శక్తివంతమైనవి భయము, ప్రేమ అనునవి. భార్య భర్తలు ఒండొరుల ప్రేమను కాంక్షించుదురుగాని వారిని గూర్చిన భయమును కాదు. తమ పిల్లలు భయము చేతగాక ప్రేమ వలన తమకు విధేయులై యుండాలని తలిదండ్రులు కోరుదురు. వయస్సు వచ్చినవారు తమ మిత్రులు వారికి భయపడాలని గాక ప్రేమించాలని కోరుదురు.

ప్రేమలో సహించే గుణమున్నది. అది జీవితాన్ని పోషించి సంరక్షించును. అది సహించును, అభివృద్ధి నొందును. భయము ఇట్టిదేమీ చేయదు. మానవ సంబంధాలలో ప్రేమనిర్మాణాత్మకమైనదై, లాభదాయకమగును. భయముకంటె ప్రేమ కోరదగును.

అయితే దైవ మానవ సంబంధాల సంగతి యేమిటి? దేవుడు మానవుని ఎట్లు కంట్రోలు చేయును? ప్రేమవలననా? లేక భయము వలననా?

దేవుడు ఇశ్రాయేలును ఒక జనాంగముగా చేసి వారిని పాలించు నిమిత్తము తరుచు భయమును వినియో గించారు. ఇశ్రాయేలీయులు ఆయనను ప్రేమించాలని ఆయన కోరుకొనెను (ద్వితీ 6:4,5). మరియు ఆయనను గూర్చివారు భయపడునట్లు తగిన కారణమును కూడ వారికి చూపించెను. మోషే వారిని నడిపించుట కారంభించి నప్పుడు వారితో ఆయన వ్యక్తిగత సంబంధమారంభమయ్యెను. ఆ

ప్రజలతో ఆయన సన్నిహిత సంబంధ మేర్పడుటకు పది తెగుళ్లను వినియోగించెను (నిర్గమ 7-11 అధ్యా), ఆ తెగుళ్ల ద్వారా ఆయన ఉనికి యొక్క యదార్థతను ఆయన వారి మధ్య స్థాపించెను. ఆయన సర్వశక్తిగల ఏకైక దేవుడని వారికి ఆయన నిరూపించెను. ఆయన వర్తమానము తిరుగులేనిది: "నేను సజీవుడనైన దేవుడను. సర్వశక్తిమంతుడను, నేను భీకరుడను, నా మీద తిరుగుబాటు చేయవద్దు".

ఇశ్రాయేలీయులు దేవునికి లోబడాలని ద్వితీయోపదేశకాండములో మోషే తెలియజేసాడు. వారి విధేయతకు ఆస్కారముగా అతడు భయాన్ని వినియోగించాడు. ఒక మనుష్యుని సోదరుడు గాని, కుమారుడు గాని, కుమార్తెగాని, భార్యగాని లేక మిత్రుడు గాని వ్యభిచరించుటకు ప్రోత్సహించిన యెడల అట్టి సంగతి తెలియ జేయబడవలెను మరియు అట్టి వానిని చావగొట్టవలెను (ద్వితీ 13:6-11). దీని వలన ఇశ్రాయేలీయులు వ్యభిచరించుటకు భయపడిరి.

న్యాయము తీర్చిన యాజకునిగాని, న్యాయాధిపతిని గాని అగౌరవపరచిన వాడు చంపబడవలెను (ద్వితీ 17-8-13). యిది వినిన ఇశ్రాయేలీయులందరు తీర్పరిని అగౌరపరచుటకు భయపడుదురు.

అబద్ధ సాక్ష్యము చెప్పినవాడు తన అబద్ధ సాక్ష్యమును గూర్చి శిక్షనను భవించవలెను (ద్వితీ 19:15-21). ఈ సంగతినెరిగిన ఇశ్రాయేలీయులందరు అబద్ధ సాక్ష్యమును గూర్చి భయపడుదురు.

మాటవిన నొల్లని, తిరుగుబాటు చేయు కుమారుడు కలిగిన తలిదండ్రులు అతని మరణశిక్షకు పాత్రునిగా చేయవలెను (ద్వితీ 21:18-21). ఇందును బట్టి ఇశ్రాయేలీయులంతా భయపడేవారు.

ప్రాథమికంగా మానవుని కంట్రోలు చేయడానికి ధర్మశాస్త్రము వినియోగింపబడినది. సాధారణంగా దానికి భయపడుట వలన విధేయత సంభవించినది.

అదే సర్వశక్తి గలదేవుడు యేసుక్రీస్తు సిలువలో, పునరుత్థానములో తన్నుతాను బయలు పరచుకొన్నారు. ఈ స్వీయ బయల్పాటులో భయం కాదుగాని ప్రేమ మనకు కనబడును. ఐగుప్తులో సంభవించిన తెగుళ్ల కంటే క్రీస్తుయొక్క సిలువ, పునరుత్థానములు భయంకరమైనవి. తెగుళ్లు నాశనముగావించే శక్తిని బయలుపరచెను. సిలువ పునరుత్థానములు ప్రాణమును ధారపోస్తే శక్తిని బయలుపరచెను. తెగుళ్ల ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి విడిపించెను. సిలువ ద్వారా దేవుడు మనలను పాపమునుండి విడిపించెను.

తెగుళ్లలో దేవుని ప్రేమ పనిచేయు చుండెను. అయితే ప్రజలయొక్క దుష్టత్వము, మూర్ఖత్వము వలన దేవుడు భయమును వినియోగించెను. అయితే ఆయన ఇక భయము ఎన్నడు వినియోగించుటకు ఇష్టపడుటలేదు. క్రైస్తవ జీవితంలో కంట్రోలు చేసే శక్తి ప్రేమయే గాని భయము కాదు.

ధర్మ శాస్త్రములో కంట్రోలు చేయుటకు భయము ఎట్లో సువార్తలలో దేవుని ప్రేమ అట్లు బయలు పరచబడినది. ఆయన ప్రేమను బట్టి దేవుడు క్రీస్తును మన రక్షకునిగా పంపించారు. శిక్షించుటకు కాదు (యోహాను 3:16-21). మనమింకను పాపులమై యుండగానే క్రీస్తును మన కొరకు బలియిచ్చి దేవుడు తన ప్రేమను ప్రకటించారు. (రోమా 5:5-8). ఆయన ఒక్కడే అందరికొరకు మరణించారు గనుక క్రీస్తు ప్రేమ మనలను నడిపిస్తాది (2 కొరింథీ 5:14-15). దేవుని గొప్ప ప్రేమవలన రక్షించే ఆయన కృప మనకు బయలు పరచబడినది ( 2 థెస్స 2:16-17). ఆశ్చర్యమేమంటే, ఆయనే మొదట మనలను ప్రేమించారు గనుక దేవుని మనం ప్రేమించుచున్నాము. మనము ఆయన ద్వారా జీవించునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను; దీని వలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను ( 1యోహాను 4:9-11).

ధర్మశాస్త్రము యొక్కయు సువార్తల యొక్కయు తారతమ్యము ఆశ్చర్యకరము. తప్పుచేయకుండుటకు భయపెట్టుట ధర్మశాస్త్రము యొక్క పని. దేవుని ఆశ్చర్యకరమైన ప్రేమకు ప్రజల నేత్రములను తెరచి ఆయనకు లోబడి సేవ చేయునట్లు చేయుట సువార్తల యొక్క పని.

తామెట్లు ఆదరించబడాలని క్రైస్తవులు కోరుకొందురో అట్లే ఇతరులను వారు ఆదరిస్తారు. వారు సహృదయులు, గౌరవనీయులు, యితరుల యెడల దయ కనికరము గలవారు, వారి యెడల ద్రోహము చేసిన వారిని క్షమింతురు. బీదలకు సహాయము చేతురు. తోటి క్రైస్తవులకు వినయముతో పరిచర్య చేయుదురు. అనుదినము వారెందుకు ఇట్లు జీవిస్తారు? భయము వలనా? కానేకాదు! వారు యేసుప్రభువును, ఆయనను పంపిన దేవుని ప్రేమించుటవలన అట్లు జీవిస్తారు. ప్రేమ వలన నడిపించబడు వారు మాత్రమే అట్లు జీవించగలరు.

క్రీస్తు సిలువ, పునరుత్థానములలో దేవుడు నీకేమి చేసారో ఊహించుకోగలవా? క్షమాపణ యొక్క ప్రాముఖ్యతను నీవు అంచనా వేయగలవా? దేవుని బిడ్డగా యుండే ఘనతను తలంచుకో గలవా? నీవు దేవుని, ఆయన కుమారుడైన క్రీస్తును నీకంటే ఎక్కువ ప్రేమించగలవా? క్రీస్తు యెడల నీకున్న పేరును బట్టి నీ తలంపులు, నీ ప్రవర్తన నడిపించబడగలదు!

భయము నిన్ను దేవుని తట్టు త్రిప్పగలదు, గాని అది నిన్ను ఆయనతో బంధించలేదు. ప్రేమ మాత్రమే నీ హృదయాన్ని మనస్సును, జీవితాన్ని ఆయనతో బంధించగలదు. నీవు ప్రేమ చేత నడిపించ బడగలవా?

-డేవిడ్ చాడ్వెల్

# మనస్సాక్షి దేవుని వాక్యముచే నడిపించబడాలి
## (God's word should guide the Conscience)

***- Basil Overton***

ఒకని మనస్సులోని సంగతులను ఆమోదించుటయో, ఖండించుటయో చేయు అతని అంతరాత్మ మనస్సాక్షి యగును. ఉపదేశము ద్వారా మనస్సాక్షి అభివృద్ధి యగును. ఒకడు నేర్చు కొనిన దానిని బట్టి అతని భావములు, అంతరాత్మ వృద్ధి యగును. ఒకడు అబద్ధమును విని యుండియు అదే నిజమని నమ్మిన యెడల, అతని మనస్సాక్షి దానిని సత్యమని అంగీకరించును.

తన కుమారుడైన యోసేపు అడవి మృగము వలన చంపబడెనని యాకోబు యొక్క కుమారులు అతనికి తెలియ జెప్పిరి. వారు చెప్పేది యాకోబు నమ్మునట్లు యోసేపు యొక్క అంగీని జంతురక్తములో ముంచి అతనికి వారు చూపించిరి. యాకోబు వారి అబద్ధమును నమ్మెను. ఇరువది సంవత్సరముల మట్టుకు యాకోబు యోసేపు మృతి జెందెనని నమ్మెను. గాని యోసేపు జీవించియే యుండెను! అతడు ఐగుప్తులో నివసిస్తూ గొప్పగా అభివృద్ధి జెందెను (ఆది 39-50 అధ్యా). యోసేపు నిజంగా మరణిస్తే ఎట్లుండనో అట్లే యాకోబు భావించాడు. అతడు అవాస్తవాలను విశ్వసించినందున అతని భావములు అతని మోసగించెను. తన కుమారులు చెప్పిన అవాస్తవములు నమ్మినందున అతని అంతరాత్మ అతని పెడద్రోవను పెట్టించెను.

అదే రీతిగా కొందరు తమ పాపముల నుండి రక్షింపబడకయే రక్షింపబడితిమని తలంచుదురు. బాప్తిస్మము పొందకయే గత పాపములనుండి రక్షింపబడుదురు అని వారికి బోధించబడెను. దానిని వారు నమ్మినందున, మేము సురక్షితమేయని వారు తలుస్తారు. ఆరీతిగా తమ మనస్సాక్షి వారిని మోసగించును. దేవుని వాక్యానికి అన్వయించిన బోధను వారు వినలేనందున వారు మోసగించబడుదురు. యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్మువారు తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది (అపొ.కా. 2:38). నీ మనస్సాక్షి దేవుని వాక్యము చొప్పున నడిపించబడును గాక!

-బేసిల్ ఓవర్టన్



# విశ్వాసము ఒక్కటే
## (There is one Faith)

*-Charles E. Cobb*



"విశ్వాసము ఒక్కటే" (ఎఫెసీ 4:4). మతసంబంధ విషయాల్లో ఈ లోకం గందర గోళంలో నిండి యున్నది. కొందరికి యిది ఇష్టంగానే యుండవచ్చును. అయితే ఆత్మీయ విషయాలలో మానవుని కిష్టమైనది కాదుగాని, దేవుని కిష్టమైనది ఏదో మనం తెలిసి కోవాలి. దేవుడు తన యిష్టాన్ని తెలియజేసారని మనం మనసు నందుంచు కోవాలి.

విశ్వాసము ఒక్కటేయని బైబిలు బోధించుచున్నది. అది ఏక వచనము. క్రొత్త నిబంధనలో విశ్వాసము అను ఈ మాటలో క్రైస్తవ విధానమంతయు ఇమిడి యున్నది. దీనిని గూర్చి యూదా తన పత్రికలో ఇట్లు వ్రాసాడు: "ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయ వలెనని విశేషాసక్తిగల వాడనై ప్రయత్న పడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను" (యూదా: 3).

పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధలేక విశ్వాసము నిమిత్తము పోరాడ వలెనను మాటలను గమనించుము. అనేక విశ్వాసములు (బోధల) నిమిత్తము కాదుగాని ఒకే ఒక్క విశ్వాసము నిమిత్తము

పోరాడాలి. అనేక బోధలనిమిత్తము పోరాడితే అంతా గజిబిజి, స్వవిరుద్ధము, అర్ధరహితమగును. అయితే నేడు క్రైస్తవ లోకంలో యిదే జరుగుచున్నది. వారు ఏ బోధ అయినా పరవాలేదు, ఏ సంఘమయినా పరవాలేదని చెబుతారు! "విశ్వాస సంబంధమైన మంచి పోరాటము" అని పౌలు తిమోతిని హెచ్చరించాడు (1 తిమో6:12). అతడు అనేక విశ్వాసములను గూర్చి కాదుగాని ఒకే ఒక్క విశ్వాసమును గూర్చి చెప్పాడు. "విశ్వాసమును కాపాడుకొంటిని" యని పౌలు మరియొక చోట చెప్పాడు (2 తిమోతి 4:7). అన్యులకు అపొస్తలుడైన పౌలు తీవ్రమైన ఆసక్తి గలవాడై పాత ధర్మశాస్త్రమును విసర్జించి క్రొత్త నిబంధనకు హత్తుకొన్నాడు. అతడా ఒకే ఒక్క విశ్వాసము కొరకు చివరకు తన ప్రాణమును సయితము కోల్పోయాడు (2తిమో 4:7-8).

ఒకే ఒక్క విశ్వాస క్రమముండవలెనని, ఒకే ఒక్క రక్షణ సంకల్పము, విమోచన పథకముండవలెనని దేవుని యొక్క ఉద్ధేశ్యమై యుండెను. అది మానవ సృష్టికాదు. మానవ సంకల్పము కాదు. అది మానవుల సభల వలన మానవుల యోచన వలనగాని కలిగినది కాదు. విశ్వాసము లేక విశ్వాస క్రమము దేవుని మనస్సులో ఆరంభమై ఆయునచే సంకల్పించబడి మానవుని క్షేమము కొరకు దేవుని మహిమ కొరకు ఉద్ధేశించబడినది.

బైబిలు దానికదే చక్కటి భావార్ధమును చెప్పును. "ఆత్మయు ఒక్కడే" యని పౌలు చెప్పిన దానిని మనము గమనించాలి. దీనిని గూర్చి ఎక్కడా యేమీ సందేహము లేదు. అదే లేఖన భాగము "ఒకే ఒక్క విశ్వాస మున్నదని" చెప్పుచున్నది. యిది కూడ సత్యమే. విశ్వాసము ఒక్కటే. ఆత్మయు ఒక్కడే యని చెప్పు లేఖనమే విశ్వాసము ఒక్కటే యని చెప్పుచున్నది.

యేసు ప్రభువు చనిపోవకముందు తన శిష్యులతో, "మీరు దేవునియందు విశ్వాసముంచుచున్నారు, నాయందును విశ్వాసముంచుడి..... నేనే మార్గమును సత్యమును జీవమునై యున్నాను నాద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు" అని చెప్పెను (యోహాను14:1-6)

యేసేమార్గము, సత్యము జీవమునై యుంటే ఒకటి కంటె ఎక్కువ విశ్వాసము లెట్లుంటాయి? నేడు అనేక రకాల విశ్వాసముండుట వలన లోకమంతా గజిబిజిగా తయారైనది. కుటుంబాలు విడిపోవుచున్నవి, సమాజములు ఒకరితో నొకరు పోరాడుచున్నారు. దేశములు సయితము శాంతిలేకయున్నారు. దేవుని వాక్యమును సరిగ పాటించక పోవుటవలన ఈ లోకమంతయు ఆత్మీయముగా గాయ పరచబడినది.


ఒకే శరీరము, ఒకే నిరీక్షణ, ఒకే ఆత్మ, ఒకే ప్రభువు, ఒకే బాప్తిస్మము, ఒకే దేవుడు ఎట్లున్నారో అట్లే ఒకే విశ్వాసమున్నది.

**-చార్ల్స్ కాబ్**

# ప్రభుత్వము యెడల క్రైస్తవుని బాధ్యత

# (Christian's Responsibility to the Government)

*-Roger Campbell*



క్రైస్తవుడు పాలకులకు లోబడి యుండ వలెను. "అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా ఉండవలెనని" తీతు 3:1 లో వ్రాయబడి యున్నది. "ప్రతి వాడును పై అధికారులకు లోబడియుండ వలెను" అని రోమా 13:1 చెప్పుచున్నది. "మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడి యుండుడి" యని 1 పేతురు 2:13 చెప్పుచున్నది.

ప్రభువు నిమిత్తమై పాలకులకు లోబడి యుండాలి "ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు" (రోమా 13:1). కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించు చున్నాడు" (రోమా 13:2)." రాజు అందరికిని అధిపతియనియు, నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును సన్మార్గులకు మెప్పు కలుగుటకును రాజు వలన పంపబడిన వారనియు వారికి లోబడి యుండుడి....దేవునికి దాసులమని లోబడి యుండుడి" (1 పేతురు 2:14-16).

ప్రభుత్వము యొక్క ప్రతి నాగరిక చట్టమునకు లోబడి యుండాలి. మనుష్యులు నియమించు ప్రతికట్టడకును లోబడి యుండాలని పై వాక్యము చెప్పుచున్నది. ప్రతి కట్టడ అన్నపుడు భవన నిర్మాణ చట్టములు, పన్నులు, శాంతి భద్రతలు మొ॥గు విషయములపై చట్ట సభలు చేయు కట్టడాలన్నీ యని అర్థము. అట్టి కొన్ని చట్టములు సహేతుకములు కావనియు, హాస్యాస్పదమైనవనియు మనము తలంచ వచ్చును. గాని చట్టము, చట్టమే.

ఫలాని చట్టము నా కిష్టము లేదని దానికి నేనులోబడని యెడల ఇంకొకనికి మరొక చట్టము ఇష్టము కాకపోవచ్చును. అట్టి సందర్భములో అందరు అన్ని చట్టములకు అవిధేయత చూపుట సంభవించి గందరగోళము ఏర్పడును.

గనుక అన్నిదశలలోను ప్రభుత్వాధికారులకు మనము లోబడి యుండవలెను. రాజు అందరికి అధిపతి యనియు నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకు పంపబడిన వారనియు మనము గ్రహించవలెను. గనుక మన దేశము యొక్కయు రాష్ట్రము యొక్కయు విధులకు మనము తప్పక లోబడి యుండాలి.

ప్రభుత్వ శాసనములు దేవుని చిత్తానికి భిన్నముగా లేనంత వరకు ప్రభుత్వాధికారులకు అన్నివేళలా మనము లోబడి యుండాలి. బైబిలు బోధకు ఒక దేశ చట్టము విరుద్ధముగా యున్న యెడల బైబిలు బోధకే ఒకడు లోబడి యుండాలి. “మనుష్యులకు కాదు, దేవునికే మనము లోబడ వలెను గదా” (అపో.కా. 5:29). ఏదైనా ప్రభుత్వ చట్టము మనకు ఇష్టము లేనందున దానికి అవిధేయులము కాకూడదు. ఆ చట్టము దేవుని చిత్తానికి వ్యతిరేకముగా లేనంతవరకు దానికి లోబడే యుండాలి. అక్కడ మన వ్యక్తిగత ఇష్టాయిష్టాలు పనకి రావు.

–రోజర్ కేంబెల్



# పరలోక రాజ్యము
## (The Kingdom of Heaven)

*-Derek L.Daniel*

ఇశ్రాయేలీయులు గొప్ప నిరీక్షణ భావముతో ఎదురు చూచుచుండిరి. యోహాను అనే ప్రవక్త పరలోక రాజ్యము సమీపముగా యున్నదని బోధించుచున్నాడు. "ప్రభువు మార్గము సిద్ధపరుచుడి, ఆయన త్రోవలు సరాళము చేయుడని అరణ్యములో కేకవేయు నొకని శబ్దము అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడిన వాడితడే" (మత్తయి 3:3). రాజైన హేరోదు యోహానును చెరసాలలో వేయించిన తరువాత, యేసుక్రీస్తు, "కాలము సంపూర్ణమై యున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది, మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు వచ్చెను" (మార్కు 1:14-15).

**ప్రవచనములలో దేవునిరాజ్యము:** శతాబ్దముల తరబడి ప్రవచింపబడుచు వచ్చిన దేవుని రాజ్యము నిజముగా సమీపించి యున్నదా? వారి రాజు వచ్చుచున్నాడా? దావీదు యొక్క సంతానమును రాజ్యమును నిత్యము స్థిరపరచుదును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడునని దేవుడు దావీదుతో నిబంధన చేసియుండెను (2 సమూ 7:16; కీర్త 89:35-37). ప్రవచనము చేయబడిన కాలము నెరవేర వలసి యున్నది. రాజ్యము సమీపించి యున్నది.

ఈ వాగ్దానము ఆ జనాంగమునకు గొప్ప నిరీక్షణ నొసగెను. బబులోను రాజైన నెబుకద్నెజరు యెరూషలేముపై దండెత్తి ఆ పట్టణమును కాల్చివేసి, దేవాలయమును నాశనముచేసి ఇశ్రాయేలు జనాంగమును బానిసలుగా పట్టుకొన్నప్పుడు వారందరు నిరాశపరులైరి. అదివారికొక చీకటి ఘడియ. దేవతార్చన చేయు ఈ రాజుకు దేవుడు తన నిత్య రాజ్యమును గూర్చిన సంకల్పమును బయలుపరచెను. అతడు కనిన కలను, దాని భావార్థమును దానియేలు గ్రంథము రెండవ అధ్యాయములో మనము చదువగలము.

బాప్తిస్మమిచ్చు యోహాను, యేసుక్రీస్తు ప్రకటించుచు వచ్చుసరికి మూడు గొప్ప సామ్రాజ్యములు అనగా, బబులోను సామ్రాజ్యము, మాదీయ పారశీక సామ్రాజ్యము, గ్రీకు సామ్రాజ్యములు వచ్చి వెడలిపోయెను. ప్రవచింపబడిన నాల్గవ సామ్రాజ్యకాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నడును నాశనము కలుగదు. అది దానిపొందిన వారికేగాక మరెవరికిని చెందదు (దానియేలు 2:36-45).

**రాజు యొక్క ఆగమనము:** కన్యయైన

మరియకు గబ్రియేలు దూత ఇట్లు చెప్పాడు:"ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడన బడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును; ఆయన రాజ్యము అంతము లేనిదై యుండును" (లూకా 1:31-33).

యేసు ప్రభువు డెబ్బది మంది శిష్యులను పంపుచు "దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి" యని చెప్పెను (లూకా 10:9). ఆయన 12 మందిని అపొస్తలుగా ఏర్పరచుకొని వారికిని అదే వర్తమానమునిచ్చి ప్రకటించుడని చెప్పి వారిని పంపెను (మత్తయి 10:7). ఆ రాజ్యము వచ్చేసరికి వారిలో కొందరు ఇంకా బ్రదికియే యుందురని యేసు తన శిష్యులకు చెప్పెను (మార్కు 9:1). యేసు యొక్క శత్రువులు ఆయనను చంపించ వలెనని కోరుచు ఆయన రాజైయున్నట్లు తన్నుగూర్చి చెప్పుకొనెనని పిలాతు యొద్ద ఆరోపణ చేసిరి. (లూకా 23:1-3). తాను రాజునే గాని తన రాజ్యము ఈలోక సంబంధమైనది కాదని యేసు ఒప్పుకొనెను (యోహాను 18:33-37). ఒకప్పుడు ప్రజలు యేసును రాజుగా చేయుటకు ప్రయత్నించిరి. (యోహాను 6:15) గాని యూదా మతనాయకులు ఆయనను అంగీకరించలేరు (యోహాను 19:12-15; యోహాను 1:11).

యేసు యొక్క రాజ్యము ఆత్మీయమైనది. అనేకులు అపోహపడినట్లు, నేటికిని పడుచున్నట్లు అదిభూసంబంధమైనది కాదు. యెరూషలేము దాని ముఖ్యపట్టణమై యుండి పాలింపబడు భూరాజ్యముగా అది ఎన్నడు సంకల్పించబడి యుండలేదు (రోమా 14:17). భూసంబంధ రాజ్యము వలె మనుష్యులపై అధికారము చెలాయించు వ్యక్తులు, పదవులు ఆయన రాజ్యములో వుండునట్లది సంకల్పించబడలేదు (లూకా 22:24-30).

**రాజ్యము స్థాపించబడెను:** పునరుత్థానుడైన తరువాత యేసు నలువది దినముల మట్టుకు తన శిష్యుల కగుపడుచు దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచుండెను (అపో.కా. 1:2-3). వారు యెరూషలేమునుండి వెళ్లక తండ్రి వలన వాగ్దానము చేయబడిన శక్తి కొరకు కనిపెట్టవలెను. పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చినప్పుడు వారు శక్తినొందెదరని చెప్పబడెను (మార్కు 9:1; అపో.కా. 1:8).

వారి మీదికి పెంతెకొస్తునాడు పరిశుద్ధాత్మ కుమ్మరింప బడెను (అపో.కా. 2:1-4). అప్పుడు పేతురు మొట్టమొదటి సువార్త ప్రసంగము చేసి దేవుని రాజ్య ద్వారములు తెరచెను. సత్యసువార్త తాళపు చెవిని అతడానాడు వినియోగించెను (మత్తయి 16:19). తాను ప్రసంగము చేయుచు దేవుడు దావీదుకు చేసిన వాగ్దా

నమును ప్రజలకు గురుతు చేసెను. దావీదు గర్భఫలములోనుండి ఒకని లేవదీసి అతని సింహాసనము మీద కూర్చుండ బెట్టుదునని వాగ్దానము చేయబడెను (అపొ.కా. 2:22-36). దావీదు గర్భఫలమైన యేసును దేవుడు లేపెను. ఆయనను దేవుడు ప్రభువు గాను క్రీస్తుగాను చేసెను. ఈ మాటలు విన్న ఇంచుమించు మూడు వేలమంది ఆ రోజు బాప్తిస్మము పొందిరి. వారు ఆనాడు ప్రభువు రాజ్యములో చేర్చబడిరి (అపొ.కా. 2:41).

ఒకడు దేవుని రాజ్యములో ప్రవేశించా లంటే ఆత్మమూలముగాను నీటిమూలము గాను తిరిగి జన్మించాలని యేసు నికోదేముకు చెప్పెను (యోహాను 3:1-5). పెంతెకోస్తు నాడు ఆ మూడువేల మంది చేసినది అదే.

క్రీస్తు సంఘమునకు గొప్ప హింస కలుగగా, ఫిలిప్పు సమరయకు వెళ్లి "దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు" వారికి బోధించెను (అపొ.కా. 8:5-12). పౌలుకూడ అదే రీతిగా బోధించెను (అపొ.కా. 14:22; 19:8; 20:25; 28:23-31). కొలస్సయ లోని క్రైస్తవులు అంధకార సంబంధమైన రాజ్యమునుండి విడుదల చేయబడి దేవుని ప్రియకుమారుని రాజ్య నివాసులుగా చేయబడిరని పౌలు చెప్పెను (కొలస్స 1:13).

**గొప్ప విలువైన ముత్యము:** పర లోకములో క్రైస్తవుని పౌరసత్వము, అతని స్వాస్థ్యము ఫిలిప్పీ 3:20-21లో వర్ణించ బడినది. "అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవకృప కలిగి యుందము. ఆకృప కలిగి వినయ భయ భక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము" (హెబ్రీ 12:28; 1 థెస్స 2:12; 2 థెస్స 1:5). 1 కొరింథి 6:9-10 మరియు గలతీ 5:21 ప్రకారము ఆస్వాస్థ్యము నొందుటకు కొందరు అర్హు లుగా ఎంచబడినను, మరి కొందరు ఎంచబడరు.

"పరలోక రాజ్యము మంచి ముత్యము లను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని పోయి తనకు కలిగిన దంతయు అమ్మి దానిని కొనును" (మత్తయి 13:45-46).

పరలోక రాజ్యము నీకెంత ప్రాముఖ్య మైనది? దానిని వెదకుచున్నావా? దానిని నీవు కనుగొనినప్పుడు దాని కొరకు నీకున్న దంతయు ఇచ్చుటకు ఇష్టపడుదువా? నీవు ఆ రాజ్యములో యుంటే, "మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసి కొనుటకు మరి జాగ్రత్త పడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. ఆలాగున మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా కలుగును" (2 పేతురు 1:10-11).

**డెరెక్ డేనియల్**

# ఆయన రాజ్యమును మొదట వెదకాలి
## (The Kingdom must be First)

*-Neal Pollard*

యేసు ప్రభువు గొప్ప ప్రసంగము చేయుచు, "మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" అని చెప్పారు (మత్తయి 6:33). ఆరోజులలోను, ఈ రోజులలోను కూడ యిది ఎక్కువ నిర్లక్ష్యము చేయబడుచున్న ఆజ్ఞయై యున్నది. అయితే మన జీవితంలో దేవుని రాజ్యము అత్యంత ప్రాధాన్యమైనదై యుండాలి.

రాజ్యము యొక్క ప్రాముఖ్యతను గూర్చి బోధించుచు మత్తయి సువార్త 13వ అధ్యాయములో యేసు అనేక ఉపమానములు వినియోగించారు. ఈ బోధ మధ్యలో దాని భావమును గూర్చి తన శిష్యులకు చెప్పారు (మత్తయి 13:36-43). గురుగులను గూర్చి చెప్పిన ఉపమానములో దానిలోని భాగములను వివరించారు. గోధుమలు గురుగులు విభిన్నములు. క్రొత్త నిబంధన యంతటితో కలిసి ఈ ఉపమానము నిత్య ప్రాముఖ్యతను కలిగియున్న ఒకే ఒక్క సంస్థ యున్నదియని బోధించు చున్నది. గనుక దేవునికి ప్రీతికరముగా యుండ గోరువాని హృదయములో దానికి మాత్రమే స్థానము ఉండాలి. మొట్టమొదట ఆయన రాజ్యము మన హృదయాల్లో ఉండాలి.

క్రీ॥పూర్వము 600 సం॥లో 18 సంవత్సరముల వయస్సుగల దానియేలు యూదా జనంగముతో బబులోనులో బానిసత్వములో యుండెను. అతడు రాజవంశీయుడు. దేవుని చేత అనుగ్రహింపబడిన జ్ఞానమును సకల శాస్త్రప్రవీణతయు కలిగి యుండుటయే గాక దానియేలు సకల విధములైన దర్శనములకు స్వప్నములకు భావము చెప్పే జ్ఞానము కలిగియుండెను (దానియేలు 1:17). దాని యేలు గ్రంథము రెండవ అధ్యాయములో నాలుగు భూసామ్రాజ్యములు వచ్చిపోవుటను గూర్చి అతడు ప్రవచించెను. అవి బబులోను సామ్రాజ్యము, మాదీయ పారసీక సామ్రాజ్యము, గ్రీకు సామ్రాజ్యము, రోమా సామ్రాజ్యము అనునవి. ఆ నాలుగవ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికి నాశనము కలుగదు అని అతడు ప్రవచించెను (దానియే 2:44). అది నాశనములేనిది, అపజయమునొందనిది, నిత్యము వుండు నట్టిది!

అయితే దానియేలు చెప్పిన రాజ్యము యేది? దానిని గూర్చి మత్తయి 16:13-19 లో చెప్పబడినది. అక్కడ రాజ్యము-

సంఘము అను పదములు సరి సమానముగా యేసు ఉపయోగించెను. ఒకడు రాజ్యములో ప్రవేశించుటకు యేమి చేయాలో సంఘములో ప్రవేశించుటకు అదే చేయవలెను. సంఘములో యున్నవారు ఎట్లు రక్షింపబడుదురో, రాజ్యములో యున్నవారు అట్లే రక్షింపబడుదురు. అందువలన రాజ్యము క్రీస్తు రక్తముచే కొనబడిన సంస్థయై యున్నది (అపో.కా. 20:28). అది క్రీస్తుయొక్క ప్రశస్త శరీరము (ఎఫెసీ 1:22-23), దేవునియొక్క కుటుంబము (1 తిమో 5:1-2)సరియైన ఫలములు ఫలించు ద్రాక్షతీగయై యున్నది (యోహాను 15:1-4).

సంఘము రాజ్యమై యున్నందున, దానికొక ప్రత్యేకమైన రాజు ఉన్నాడు (క్రీస్తు), ప్రత్యేకమైన భూభాగమున్నది (సంఘము-విశ్వవ్యాప్తము), ప్రత్యేక పౌరులున్నారు (క్రైస్తవులు) ప్రత్యేక రాజ్యాంగము (కొత్తనిబంధన) యున్నది. రాజ్యము సామాన్యమైనది కాదు, భూసంబంధమైనది కాదు. క్రైస్తవుడైన వాడు సంఘముతో తనకేమీ పనిలేదని చెబితే, రాజ్యము యొక్క ప్రాముఖ్యతను ఎరిగిన వాడు కాదు.

**అది క్రీస్తుది గనుక ప్రాముఖ్యమైనది:** రాజ్యము క్రీస్తుకు చెందుతాది (అపో.కా. 20:28). అది దైవికమైన పరలోక రాజ్యము (యోహాను 18:36). అది ఈలోకములో యున్నది గాని దాని అధికారమంతయు పరలోకములో యున్నది. అందువలననే క్రైస్తవుని జీవితంలో అది మొట్టమొదట యుండాలి.

నీవెరుగని వాడెవడైన నీవు అనుసరించుటకు కొన్ని నియమములు నిచ్చి యుండిన యెడల, వాటిని బహుశ నీవు మనస్కరించి యుండక పోవచ్చును. నీ పొరుగు వాడు వాటిని యిస్తే వాటి భావం నీకు కొంతయుండవచ్చును. వాటినే నీ భార్యయిస్తే జాగ్రత్తగా ఆలోచిస్తావు. అయితే ప్రభుత్వ ఉద్యోగిగాని, పోలీసు అధికారిగాని వాటిని అనుసరించక పోవుట వలన కలుగు పర్యవసానములను బట్టి వాటికి లోబడుదురు. క్రీస్తుయొక్క సంఘములో యున్నవారు అనుసరింపదగిన సూత్రములను ఏ మానవుడు ఇయ్యలేదు. రాజ్యము క్రీస్తుకే చెందును. ఆయన తన పవిత్ర రక్తము వలన మానవుని రక్షించారు. గనుక అతని జీవితంలో ఆయన సంఘమైన రాజ్యము మొదట యుండాలి.

**అది స్థాపించబడిన కారణములనుబట్టి ప్రాముఖ్యమైనది:** నశించకుండా రక్షింపబడి సురక్షితమైన స్థావరములో యుండగోరు వారందరికి దేవుడు సంఘమును సంకల్పించారు (యోహాను 3:5). ఈ లోక పొలములో ఉన్న ఏకైక మంచి విత్తనములు రాజ్య నివాసులు. రాజ్యములో లేనివాడు నిస్సారమైన, నిష్ఫలమైన విత్తనము, వ్యక్తిగత రక్షణను కోరువాని క్షేమార్థము దేవుడు తన రాజ్యమును స్థాపించెను.

రక్షింపబడిన వారు యేసు యొక్క

సువార్తను ప్రకటించాలి. అది రక్షణ సువార్త. పాపమునుండి రక్షింపబడిన వాడు స్వార్థపరుడై ఆ రక్షణను తన యొద్దనే ఉంచుకొనరాదు. యేసుకు పనివారు అవుసరము (లూకా 10:12). ఆయన శిష్యులు సర్వలోకమునకు సువార్త బోధించాలని ఆయన అజ్ఞాపించారు (మార్కు 16:15).

గాయపరచబడిన వారికి వైద్యశాలగా దేవుడు సంఘమును సంకల్పించారు (యాకోబు 1:27; గలతీ 6:10). సంఘము సాంఘిక పరిచర్య చేయు ఒక సంస్థకాదు గాని ఆపదలలో యున్నవారికి అది సహాయము చేయును. ఆపదలలో యున్న వారిని చూచియు సహాయము చేయకపోతే అది క్రియలు లేని విశ్వాసమగును (యాకోబు 2:14-18).

దేవుని ఘన పరచుటకుగాను దేవుడు రాజ్యమును స్థాపించారు. (ఎఫెసీ 3:21). సంఘము దేవుని చట్టములను నెరవేర్చుచు దాని ప్రయోజనమును పూర్ణము చేసిన యెడల దేవుడు ఘనపరచ బడును.

**సంఘము యొక్క గమ్యమును బట్టి అది ముఖ్యమైనది:** క్రీస్తు మరల వచ్చినప్పుడు ఆయన రాజ్యమును తండ్రియైన దేవుని కప్పగించును. అప్పుడు అంతము వచ్చును అని పౌలు తెలియజేసాడు (1 కొరింథీ 15:24). మనము బ్రదికియుండగా రాజు కొరకు పనిచేయాలి. ప్రతి క్రైస్తవుడు క్రీస్తువలె "పగలున్నంతవరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండ వలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు" అని చెప్పగలగాలి (యోహాను 9:4). భూమిపై నున్న ప్రతివ్యక్తికి ఒక జీవితము, కొన్ని తలాంతులు ఇయ్యబడ్డాయి. ఒకని జీవితం అంతమయ్యేసరికి అతడు పని చేసే టైమ్ ముగియును. గాని పునరుత్థాన దినమొకటి వచ్చును (యోహాను 5:28-29). అప్పుడు అందరు రాజుయొక్క సింహాసనము యెదుట నిలువబడుదురు (మత్త 25:31-34).


చివరిగా రాజ్యము తండ్రికి అప్పగింపబడినను, రాజ్యములో యున్న వారందరు రక్షింపబడరు అని 1 కొరింథీ 15లో బయలు పరచబడినది. గోధుమలు నుండి గురుగులు వేరుచేయబడును. మత్తయి 7:16లో యేసు దీనిని గూర్చి హెచ్చరిక చేసి యున్నారు. రాజ్యములో యున్న గురుగులను దూతలు పోగుచేసి నిత్య నరకాగ్నిలో వాటిని కాల్చివేతురు. నీతిమంతు లైతే సూర్యుని వలె తేజరిల్లుదురు. రాజ్యము నిశ్చలమైనది, అది నాశనము లేనిది (హెబ్రీ 12:28; దానియేలు 2:44).

రాజ్యము ఏమైయున్నదో, అది ఎవరిదో, ఎందువలన అదియున్నదో, ఎక్క డికి వెళ్లుచున్నదో గమనించిన తరువాత దానిని మన జీవితంలో మొదట యుంచాలి. రాజ్యము యొక్క రాజేమనలను దానిలోనికి ఆహ్వానించుచున్నందున దానిలో ప్రవేశింపకపోతే అది ఎంతో దౌర్భాగ్యము!

**నీల్ పొలార్డ్**

# సమృద్ధి జీవము
## (Abundant Life)

*-David Macy*



అమెరికా దేశములో ప్రతి సంవత్సరము రెండు లక్షల మంది ఆత్మహత్య చేసికొనుచున్నారు. 5 లక్షల 25వేల మంది ఆత్మహత్యకు ప్రయత్నము చేయుచున్నారు. వారికి తమ జీవితం జీవించదగినదిగా అగుపడదు.

నీవు క్రీస్తులోను క్రీస్తునీలోను వుంటే ఈ జీవితం జీవించదగినది. "గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 10:10). క్రీస్తులోనున్న సమృద్ధియైన జీవితం విస్తారమైన కృపనను గ్రహించును. "మరణము ఒకని అపరాధ మూలమున వచ్చినదై ఆయొకని ద్వారానే యేలిన యెడల కృపా బాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవముగలవారై మరి నిశ్చయముగా యేసుక్రీస్తను యొకని ద్వారానే యేలుదురు" (రోమా 5:17).

ఒక మనుష్యుని పాపము ద్వారా మానవజాతి యంతటి మీద మరణము ఏలుచున్నది. యేసునందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలకు లోబడువారు కృపా బాహుళ్యతను పొంది క్రీస్తుతో కూడ ఈ

జీవితంలో ఏలుదురు. ఆయన తన నీతిగల జీవితము ద్వారాను, సిలువమరణము ద్వారాను మనకు నిత్యజీవమును సాధ్య పరిచారు గనుక ఆయనతో కూడ మనమును ఏలుదుము.

ఆదాము యొక్క పాప ఫలితముగా మనము మరణించుచున్నాము. అయితే మనము జీవించి ఆయనకు లోబడిన యెడల, క్రీస్తుయొక్క నీతివలన జీవితము వలన మనము జీవింతుము. యిది దేవుని యొక్క శ్రేష్టమైన ప్రేమ, విస్తారమైన కృప అయ్యున్నది. మరణమునుండి, నాశనము నుండి తప్పించుకొనుటకు గాను మనము చేసినది యేమీలేదు. గాని మనలను రక్షించు నిమిత్తము దేవుడు తన కుమారుని పంపెను. ఆయన ప్రేమ గలవాడు, కృపామయుడైన తండ్రి.

మరణ పర్యంతము విధేయత గలవారు దేవునితో పరలోకములో నిత్య నివాసము చేతురు. అది ఆయన కృపయే. అందు వలననే అపో. పౌలు ఎఫెసీయులకు ఇట్లు వ్రాసాడు. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పడవీలులేదు" (ఎఫెసీ 2:8-9).

యేసు ప్రభువునందు విశ్వాసముంచ కుండా మారు మనసు పొందకుండా, ఆయన నామమును ఒప్పుకొనకుండా, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందకుండా మనము రక్షింపబడలేము. తదుపరి నీతిక్రియలు చేయకుండా రక్షింప బడలేము. అయితే మన విధేయత వలనను, నీతి క్రియల వలనను రక్షణను సంపాదించుకొనలేము. రక్షణ, నిత్య జీవము అనునవి ప్రేమామయుడైన దేవుని చేతినుండి కలుగు ఉచిత వరములు. మన విధేయత తద్వారా, నీతిక్రియల ద్వారా ఈ వరములను మనము పొందుదుము.

"ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధిపొందిన వాడై మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారందరికి నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8-10). "సత్క్రియను ఓపికగా చేయుచు మహిమను, ఘనతను అక్షయతను వెదకు వారికి ఆయన నిత్య జీవము నిచ్చును'' (రోమా 2:7). సమృద్ధియనగా నిండి పొర్లి పారుచున్నది యని అర్థము. నీతి ఘటములు కృపతో నిండి పొర్లి పారుచున్నవి. ఇందు నిమిత్తమై మనము దేవుని స్తుతించాలి, ఘనపరచాలి. ఆత్మ హత్యలు చేసికొనే వారు నిరీక్షణను పూర్తిగా కోల్పోవుదురు. క్రైస్తవుని జీవితం అట్టిది కాకూడదు. క్రైస్తవుడు పాపముల విషయమై మృతినొంది క్రీస్తులో నూతనంగా జీవించువాడు.

–దేవిడ్ మేసీ

# యేసు మన......

## (Jesus is our...)

*-Byron Nichols*



ఈ లోకంలో జీవించిన వ్యక్తులందరి కంటే యేసు ప్రజల జీవితాలను మార్చే శక్తిగల వ్యక్తియని ఈ వ్యాసాన్ని చదివే వారందరు అంగీకరిస్తారు. నజరేయుడైన యేసును వర్ణించడానికి మనకున్న పదములు చాలవు. మానవుల పై యేసుకున్న ప్రభావము ఏ మానవుడు ఎన్నడు కలిగి యుండలేదు. ఈ లోకంలో అనేక మంది గొప్ప వారిని గూర్చి గ్రంథాలు వ్రాయబడినా, యేసును గూర్చి వ్రాయబడిన గ్రంథములు వాటన్నిటి కంటే ఎక్కువ. అందుకే "యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతి దానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నదని" యోహాను వ్రాసాడు (యోహాను 21:25).

ఈ యేసుతో మనకున్న సంబంధములో

కొన్నిటిని గూర్చి ఇక్కడ తెలిసికొనుట బహుశ మనకు సహాయకరముగా యుండును.

**యేసు మన సృష్టికర్త:** యేసు ఆది యందు దేవునితో యుండెనని యోహాను 1:1-3 చెప్పుచున్నది. శూన్యమునుండి ఈ లోకాన్ని సృజించుటలో ఆయన ప్రముఖ పాత్ర వహించెనని మనము తెలిసికొన గలము. ఆదికాండము 1:26తో ఇది ఏకీభవించు చున్నది.

**యేసు మన మిత్రుడు:** యేసు మన మిత్రుడనుట ఎంత ఆశ్చర్యమైన తలంపో! మనం ఆయన ఆజ్ఞాపించిన వాటిని చేస్తే ఆయన మిత్రుల మవుదుమని ఆయన చెప్పారు (యోహాను 15:13-15).

**యేసు మన ప్రభువు:** బైబిలు యేసును మన ప్రభువుగా తరుచు గుర్తించుచున్నది! ఆయన ప్రభువు గనుక మనం ఆయన చిత్తానికి ఆయన దర్శకత్వానికి తల యొగ్గాలి. అట్లు చేయకపోతే ఆయన మన ప్రభువు కాలేరు.

**యేసు మన రక్షకుడు:** యేసు మన రక్షకుడనే భావం నిజంగా మన కెంతో ప్రీతికరము. పాపపు అపరాధము నుండి, పాపము యొక్క శిక్షనుండి ఆయన మనలను రక్షించారు (మత్తయి 1:21).

**యేసు మన విమోచకుడు**: యేసు మనలను తిరిగికొన్నారు. ఆయన మనలను విమోచించారు. ఆయన సమస్త దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియల యందాసక్తి గల ప్రజలను తనకోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మన కొరకు అర్పించుకొనెను" (తీతు 2:14).

**ఆయన మన గొర్రెపిల్ల:** మోషే ఆజ్ఞాపించిన పాపపరిహారార్థ బలి స్పష్టము. మచ్చలేని గొర్రెపిల్ల పాపపరిహార్థ బలిగా దేవునికి అర్పించబడాలి. యేసు మాత్రమే కల్మషము లేని దేవుని గొర్రెపిల్లయై యున్నాడు. "పితృపారం పర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టినట్లుగా వెండి బంగారముల వంటి క్షయువైన వస్తువులచేత మీరు విమోచింపబడలేదు గాని, అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్లవంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరి" ( 1 పేతురు 1:18-19).

**ఆయన మన పాపములకు ప్రాయశ్చిత్తము:**"యేసు మన పాపములకు శాంతికరమై (ప్రాయశ్చిత్తమై) యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు" అని యోహాను వ్రాసాడు (1 యోహా 2:2).

**యేసు మన శాంతి సమాధానము:** "ఆయన మన సమాధానమై యుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మ శాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుట

చేత మధ్య గోడను పడగొట్టి, మన ఉభయులును ఏకము చేసెనని" పౌలు వ్రాసాడు (ఎఫెసీ 2:14).

**యేసు మన మాదిరి:** ఆయన పరిపూర్ణ మానవుడు. పాపము చేయలేదు. గనుక అన్ని విషయములలోను మనకు మంచిమాదిరి. "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడలయందు నడుచు కొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏకపటము కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు, శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించు కొనెను" (1 పేతురు 2:21-23).

**యేసు మన కాపరి:** క్రైస్తవులముగా మనం ఆయన మేపు గొర్రెలము. గొర్రెల కొరకు ఆయన సమస్తాన్ని అర్పించారు (యోహాను 10:11-16). మన ప్రభువు మన కాపరి గనుక సంతోషించుదము.

**యేసు మన ప్రధాన యాజకుడు:** యేసు మనదరపున దేవుని సన్నిధిని బలులు అర్పించు ప్రధాన యాజకుడు. ఆయన మన బలహీనతలయందు సహానుభవము కలిగినవాడు గనుక, శోధింపబడినను పాపము చేయలేదు గనుక తండ్రియైన దేవుడు యేసు మన కొరకు చేయు విజ్ఞాపనల నాలకించును (హెబ్రీ 4:14-15).

**ఆయన మన ఉత్తరవాది, మధ్యవర్తి:** క్రైస్తవులమైన తరువాత కూడ మనం పాపము చేస్తుయుంటాము. గాని మనం మారుమనస్సు పొంది తండ్రిని క్షమాపణ వేడు కొనునప్పుడు దేవుని యెదుట యేసు మన కొరకు విజ్ఞాపనము చేయును (1 యోహాను 2:1; రోమా 8:34, హెబ్రీ 7:25; 1 తిమో 2:5).

**యేసు మన తీర్పరి:** గొప్ప అంత్యదిన మందు యేసు అందరికీ తీర్పు తీర్చును (2 కొరింథీ 5:10). ఆయన తీర్పు న్యాయమైనదై యుండును. ఆయన తీర్పు నిష్పక్షపాతమైనది. ఆయన బుద్ధి జ్ఞానము లకు అది గొప్ప నిదర్శనము. (మత్తయి 25:31-46).

**యేసు మన నిరీక్షణ:** నిరీక్షణ లేకపోతే మానవ జాతి గొప్ప దీనస్థితిలో యుండును. యేసే మన నిరీక్షణయై యున్నాడని పౌలు చెప్పుచున్నాడు ( 1తిమోతి 1:1). యేసుకు విధేయత చూపకుండా మరణించు వారు నిరీక్షణ లేనివారు, గాని ఆయన మాటలు విని, విధేయత చూపిన వారు నిరీక్షణ వర్తమానమును యితరులకు అందిస్తారు. యేసు మన నిరీక్షణయై యున్నాడు.

యేసును గూర్చి ఇంకా మనం అనేక ములు చెప్పుకొనగలము. గాని ప్రస్తుతానికి యివి చాలును. "చెప్ప శక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము"! ( 2 కొరింథీ 9:15).

-బైరన్ నికల్స్

# యేసును వెంబడించుట

## (Following Jesus)

-Wayne Barrier



అనేకులు తాము యేసు యొక్క అనుచరుల మనుకొంటారు. దైనందిన జీవితంలో యేసును అనుకరించుట కంటె యోగ్యమైనది వేరొకటి లేదు. నిత్య జీవ మార్గము యేసు ద్వారానే యున్నది (యోహాను 3:15, 16; 14:6). క్రైస్తవుని క్రీస్తు నడిపించు మార్గము అతి శ్రేష్ఠమైనదే అయినను అది ఎన్నడు సులభమైనది కాదు. యేసుయొక్క మాటలను గమనించుము: "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్నుతాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తుకొని నన్ను వెంబడింప వలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దాని పోగొట్టు

కొనును; నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొను వాడు దానిదక్కించుకొనును" (మత్తయి 16:24-25). యేసుతన్ను వెంబడించు వారినుండి అత్యంత పటిష్టమైన పట్టుదలను కోరుచున్నారు. మరల లూకా 9:57-62లో ఆయన చెప్పిన మాటలను గమనించుము.

"వారు మార్గమున వెళ్ళుచుండగా ఒకడు-నీవెక్కడికి వెళ్లినను నీవెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. అందుకు యేసు-నక్కలకు బొరియలును, ఆకాశ పక్షులకు నివాసములును కలవు గాని మనుష్య కుమారునికి తలవాల్చుటకైనను స్థలము లేదని అతనితో చెప్పెను. ఆయన మరియొకనితో నావెంట రమ్మని చెప్పెను. అతడు నేనువెళ్ళి మొదటగా నా తండ్రిని పాతి పెట్టుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందుకాయన మృతులు మృతులను పాతిపెట్టుకొన నిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. మరియొకడు ప్రభువా నీవెంట వచ్చెదనుగాని నా యింట నున్న వారియొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా యేసు-నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని వానితో చెప్పెను".


అపొ.పౌలు ఎఫెసీ 4:1-3లో చేసిన ఉపదేశమును కూడ గమనించుము: "కాబట్టి మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడు కొనుట యందు శ్రద్ధ కలిగిన వారై ప్రేమతో ఒకని నొకడు సహించుచు మీరు పిలువ బడిన పిలుపునకు తగినట్టుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను". యేసు మనలను ఈ జీవితము నుండి నిత్య జీవితముకు నడిపించును. ఆ మార్గము సంకుచితమును, ఇరుకునై యున్నది. (మత్తయి 7:13-14). అయినను ఆ మార్గములో ఆయన మనకు సహాయమును వాగ్దానము చేసియున్నారు (మత్తయి 28:20). మరణపర్యంతము, అంతము వరకు సహించితే పరలోకము మన బహుమానమగును.

**-వేయిన్ బేరియర్**



# ద్రాక్షవల్లి మరియు తీగెలు
## (The Vine and The Branches)

**O.P. Baird**



యేసు ఇట్లు చెప్పెను: "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నాతండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును. ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికి రాని తీగెలను తీసివేయును. నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు. నాయందు నిలిచి యుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచి యుంటేనే గాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు, ఎవడు నాయందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగ వలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవికాలి పోవును. నాయందు మీరును, మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి. అది మీ కనుగ్రహింప బడును. మీరు బహుగా ఫలించుట వలన నాతండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు"(యోహాను 14:1-8).

పై లేఖనములో యేసు ప్రభువు వాడిన ఉదాహరణ పాత నిబంధనలో మనకు

కనబడు అనేక ఉదాహరణలుగా యున్నది.

దేవుని ప్రజలు ఐగుప్తులోనుండి తీసికొని వచ్చి కానాను దేశములో నాటబడిన ద్రాక్షవల్లిగా పోల్చబడిరి (కీర్త 80:8-11). "ఇశ్రాయేలు వంశము సైన్యముల కధిపతి యగు యెహోవా ద్రాక్ష తోట. యూదా మనుష్యులు ఆయన కిష్టమైన వనము" అని యెషయా 5:7లో చెప్పబడినది. ఇదేరకమైన వర్ణన యిర్మియా లోను, యెహేజ్కేలులోను కూడ మనకు కనబడును. ఆ ద్రాక్ష వన ములో ఫలముల కొరకు దేవుడు వెదికెను. గాని ప్రజలు నిష్ఫలులైరి, అవిధేయులైరి.

"శ్రేష్ఠమైన ద్రాక్షావల్లి వంటి దానిగా నేను నిన్ను నాటితిని; కేవలము నిక్కమైన విత్తనము వలన చెట్టువంటి దానిగా నేను నిన్ను నాటితిని; నాకు జాతి హీనపు ద్రాక్షావల్లి వలె నీవెట్లు భ్రష్టసంతాన మైతివి?" యని ఇశ్రాయేలు నుద్దేశించి దేవుడు పలికెను (యిర్మియా 2:21). ఫలములు ఫలించుటే ద్రాక్షావల్లి యొక్క పని. అది ఫలించని యెడల నరికివేయబడి అగ్నిలో పారవేయబడును. యెహెజ్కేలు 15:18లో కనబడ తలంపు యిదే.

పాత నిబంధనలో దేవుని ప్రజలే ద్రాక్షావల్లి. క్రీస్తు వాక్యమైన దేవుడై యుండెను. ఆయన దేవునితో యుండెను, దేవుడై యుండెను (యోహాను 1:1). ఆయన దేవుడు గనుక దాక్షావల్లి యజమాని ఆయనే. ఆయన శరీరము దాల్చిన తరువాత (యోహాను 1:14), "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు" అని చెప్పెను. నేను ద్రాక్షావల్లిని తీగెలు మీరు అని కూడ ఆయన చెప్పెను. క్రైస్తవులు క్రీస్తునందున్న వారు గనుక ద్రాక్షావల్లినందున్న వారు (గలతీ 3:26; రోమా 6:3-4).

తీగెలకు జీవము ద్రాక్షావల్లినుండి కలుగును. ఫలములు ఫలించాలంటే తీగె ద్రాక్షావల్లిలో యుండాలి. దేవుని మహిమార్థమై మనము ఫలములు ఫలించా లంటే మనము క్రీస్తునందుండాలి. ఆయనలో నిలిచి యుండాలి. అందుకే "ఎవడు నాయందు నిలిచి యుండునో నేనెవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగవలె బయట పారవేయబడి యెండి పోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును" అని యేసు చెప్పెను (యోహాను 15: 5-6).


ద్రాక్షావల్లిలో తీగెలు ఫలించాలి. అది సహజ సిద్ధము. క్రీస్తునందున్నవారు క్రొత్త జన్మనొందిన వారు. వారిది మార్చబడిన తత్వము. గత జీవితమునుండి వారు మార్పునొందిన వారు. "కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17). క్రైస్తవులు దేవ స్వభావములో పాలివారు కావలెను (2

పేతురు 1:4).

ఆయన ఆజ్ఞాపించిన వాటన్నిటికి విధేయత చూపు ఫలములను దేవుడు మననుండి కోరుచున్నారు. యిది అనేక లేఖనాలలో చూపబడినది. "అయితే ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీ 5:22-23). పౌలు కొలస్సయులకు ఇట్లు వ్రాసాడు: "మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక... మీరు ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానము నందు అభివృద్ధి పొందుచు అన్ని విషయములలోను ప్రభువును సంతోష పెట్టునట్లు ఆయనకు తగినట్లుగా నడుచు కొనవలెనని...దేవుని బతిమాలు చున్నాము" (కొలస్స 1:9-10).

సువార్త ప్రకటన ద్వారా ఆత్మలను సంపాదించుట చాల ప్రాముఖ్యమైన ఫలమై యున్నది. రోమాలోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: " సహోదరులారా, నేను ఇతరులైన అన్యజనులలో ఫలము పొందినట్లు మీలో కూడ ఫలమేదైనను పొందవలెనని అనేక పర్యాయములు మీ యొద్దకు రానుద్దేశించితిని" (రోమా 1:13). పౌలు మంచి ఫలములు ఫలించిన ద్రాక్ష తీగె, అతడు సువార్త ప్రకటించుచు మంచి ఫలములు సాధించెను. అట్లే ప్రతి క్రైస్తవుడు దేవుని వాక్య జ్ఞానమునందు వృద్ధి పొందుచు యితరులను క్రీస్తు కొరకు సంపాదిస్తు ఫలించవలెను.

-ఒ.పి.బైర్డ్



# దేవుని రాజ్యము
## (The Kingdom of God)

క్రీస్తు రాక 600 సంవత్సరముల పూర్వము దేవుడు భూమిపై రాజ్యమును స్థాపించబోవు దినమును గూర్చి దానియేలు ప్రవచించాడు (దాని 2:44). క్రీస్తు యొక్క మార్గము, క్రీస్తు సంఘమే ఆ రాజ్యము (మత్త 16:18). సంఘమే నిశ్చలమైన ఆరాజ్యము (హెబ్రీ 12:28).

ఆ రాజ్యము పరలోక రాజ్యమనియు (మత్త 3:2), దేవుని రాజ్యమనియు (మత్త 12:28) తదుపరి క్రీస్తు రాజ్యమనియు వివిధములుగా చెప్పబడి యున్నది (కొలస్స 1:13).

క్రీస్తు రాజ్యము భౌతికముగాక ఆత్మీయ రాజ్యమని తెలిసికోవాలి. "నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు; నా రాజ్యము ఈలోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదని" యేసు పిలాతుతో చెప్పెను (యోహాను 18:36). క్రీస్తు రాజ్యము ఏదేని ఒక భూ భాగమును స్వాధీనము చేసికొనిలేదు. దాని శిష్యుల హృదయములే దాని భూభాగము. అందుకే "దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నదని" యేసు చెప్పెను (మత్త 17:20-21). గనుక అది పరలోక రాజ్యమనబడినది. అది పరలోకములోనే ఆరంభమాయెను. పరలోకమే దాని గమ్యము. జనులను పరలోక పౌరస్థితి కొరకు సిద్ధపరుచుటయే దాని ధ్యేయము (ఫిలిప్పీ 3:20).

దేవుని రాజ్యము దైవిక చక్రవర్తిచే పాలింపబడును. యేసుకు దేవుడు ఇహ పరముల యందు సర్వాధికారమిచ్చి యున్నారు (మత్త 28:18). అందువలన అదిదేవుని ప్రియకుమారుని యొక్క రాజ్యము (కొలస్స 1:12-13). ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నారు (1తిమో 6:14-16). ఆయన రాజ్యమైన సంఘమును పాలించుటకు ఏ మనుష్యునికి గాని, మనుష్యుల గుంపుకు గాని అధికారము లేదు ఏలయనగా క్రీస్తు ఒక్కడు మాత్రమే ఆయన సంఘమునకు లేదా రాజ్యమునకు శిరస్సై యున్నారు (ఎఫెసీ 1:22).

క్రీస్తు యొక్క ఆత్మీయ రాజ్యపౌరులు ఆయన రక్తము వలన రక్షింపబడి సంఘముతో చేర్చబడిన వారు. పరలోకమందున్న తండ్రి ఒకని అంధకార సంబంధ రాజ్యమునుండి విడుదల చేసినప్పుడు వానిని తన ప్రియకుమారుని రాజ్యమందు చేర్చును (కొలస్స 1:13; అపొ.కా. 2:47). ఆయన మనలను దేవునికి ఒక రాజ్యము

గాను యాజకులనుగాను చేసెనని యోహాను క్రైస్తవులకు తెలియం జేయుచున్నాడు (ప్రక 1:6). ప్రతి క్రైస్తవుడు దేవుని యాజకుడే. అందువలన అతడు ఆయన రాజ్యసభ్యుడు (1 పేతురు 2:5,9). ఇంకా రక్షింప బడకుండా యున్నవారు అంధకార సంబంధ రాజ్యములో యున్న వారు, దేవుని రాజ్యములో లేనివారు. దేవుని రాజ్య పౌరుడు కావాలంటే ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించాలి (యోహాను 3:3-5). పాపియైన వాడు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు ఈ క్రొత్త జన్మ సంభవించును (అపొ.కా. 2:38).

క్రీస్తు యొక్క ఆత్మీయ రాజ్యము నీతి సూత్రములతో పాలించబడును. “యెహోవా న్యాయ విధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి” (కీర్తన 19:9). “ఆత్మయొక్క నియమము పాప మరణముల నియమము నుండి విడిపించును” (రోమా 8:2). క్రీస్తు యొక్క నియమము (గలతీ 6:2) శ్రేష్టమైన నూతన నియమము (హెబ్రీ 8:6-13). అది స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణ నియమము (యాకోబు 1:25).

దేవుని రాజ్యపౌరసత్వము విలువైన అనేక దీవెనలనిచ్చును. ఆయన రాజ్యములో మనకు విమోచనము అనగా మనకు పాపక్షమాపణ కలుగుచున్నది (కొలస్స 1:13). పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదము మనకు కలుగుచున్నది (ఎఫెసీ 1:3). రాజ్యపౌరులుగా క్రీస్తు మనయందు నివసిస్తు, మహిమ నిరీక్షణయై యున్నారు (కొలస్స 1:27).

పరలోక రాజ్యము యొక్క గమ్యము ప్రకాశమానమైనది, మహిమ గలది. మృతులను లేపుటకు యేసు మరల వచ్చు నప్పుడు ఆయన తన రాజ్యమును తండ్రి అప్పగించును (1 కొరింథీ 15:24). “వ్యభిచారియైనను అపవిత్రుడైనను విగ్రహారాధకుడై యున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడు” (ఎఫెసీ 5:5; 1 కొరింథీ 6:9-11). పరలోకములో ఈ రాజ్య పౌరులు నూతన శరీరములు గలవారై వ్యాధి బాధలు, వృద్ధాప్యము లేని వారై యుందురు (1 కొరింథీ 15:50-52). అనుభవించుటకు నిత్యజీవము వారిదగును (2 పేతురు 1:11). వారు తమ సృష్టి కర్తయు విమోచకుడైన వాని ముఖ దర్శనము చేయుచు యుందురు గనుక అది వర్ణింప శక్యముగాని నిత్య జీవము (ప్రక 22:1-5).


నీవు నీటిమూలముగాను, ఆత్మ మూలము గాను జన్మించావా? నీవు నమ్మకమైన పౌరునివలె రాజ్యము కొరకు జీవిస్తు రాజును సేవించు చున్నావా? నమ్మకముగా యున్నవారే నిత్య జీవ కిరీటాన్ని అందుకొంటారు! (ప్రక 2:10).

–జాన్ వాడీ (CTN)

# ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు

## This is Our God Forever and Ever

*-Charles Box*



"ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నారు. మరణము వరకు ఆయన మనలను నడిపించును" (కీర్తన 48:14). ప్రతిమానవుడు రక్షించు దేవుని గూర్చిన జ్ఞానము కలిగియుండాలి. మనకు తెలియని దేవుని ప్రేమింపలేము, నమ్మలేము, సేవించలేము, ఆరాధించ లేము. మన విశ్వాసము యొక్క పునాది ఆయన యందలి నమ్మకమే. "దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్నువెదకు వారికి ఫలము దయ చేయుననియు నమ్మవలెను" (హెబ్రీ 11:6).

దేవుని యొక్క కొన్ని లక్షణములను గ్రహించుకొనుటవలన ఆయన యందలి మన విశ్వాసము బలపడును. "ఆయనను ఎరిగియున్న యెడల (సహవాసము చేసిన యెడల) నీకు సమాధానము కలుగును. ఆలాగున నీకు మేలు కలుగును" (యోబు 22:21).

## దేవుడు స్వయం సంభూతుడు

"తండ్రి యేలాగు తనంతట తానే జీవము గలవాడై యున్నాడో అలాగే కుమారుడును జీవముగలవాడై యుండు టకు కుమారునికి అధికారము అనుగ్ర హించెను" (యోహాను 5:26). దేవుడు సృజింపబడిన వ్యక్తికాదు. అలాగే కుమారు డైన క్రీస్తు కూడ సృజింపబడిన వ్యక్తికాదు. ఆయన సృష్టికర్త (ఆదికా 1:31). ఆయనకు ఆదిలేదు, అంతము కూడ లేదు. ఆయన ఎల్లప్పుడు ఉన్నవాడు (నిర్గమ 3:14).

## దేవుడు నిత్యుడు

"యెహోవా శాశ్వతముగా సింహాస నాసీనుడై యున్నాడు. న్యాయము తీర్చుటకు ఆయన తన సింహాసనమును స్థాపించి యున్నాడు" (కీర్తన 9:7). దేవుడు ఎల్లప్పుడు యుండువాడు, ఎల్లప్పుడు ఉండును. ఆయన నిత్యుడగు తండ్రి. ఆయన మానవు లకు నిత్యజీవము నను గ్రహించును (హెబ్రీ 5:8-9).

## దేవుడు అనంతమూర్తి

దేవునికి సమస్తము తెలుసు, ఎల్లవేళలా అన్నిచోట్లా యుండువాడు, సర్వశక్తి మంతుడు. ఆయన సర్వాంతర్యామి (కీర్తన 139) సర్వజ్ఞాని (దానియే 2:22). సర్వశక్తి గలవాడు (మత్తయి 19:26). ఆయనను సేవింపుము.

## దేవుడు మార్పులేనివాడు

"యెహోవా నైన నేను మార్పులేని వాడను" (మలాకీ 3:6). ఆయన ఆకాశ విశాలమును పరచిన వాడు. అదృశ్యుడు. తన గొప్పశక్తి చేత ప్రపంచములు నిర్మించారు. ఆయన స్వరమును పూర్వకాలమందు ప్రవక్తలు వినిరి. నేడు తన ఆత్మావేశలేఖనముల ద్వారా మనతో పలుకు చున్నారు. మనం ఆయన స్వరమును వినాలి. మానవ జీవిత విధానమునంతటిని వారికి తెలియక పోయినను, ఆయనకు సమస్తమును తెలుసు. తన కుమారుడైన యేసుక్రీస్తును సిలువపై ఆయన మనకొరకిచ్చారు. ఆయన యందు విశ్వాసముంచితే మనం నిరంతరం జీవించగలము. ఆయన సజీవుడైన దేవుడు. ఆయన యందు మనము బ్రదుకు చున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగి యున్నాము. ఆయన నిత్యము వుండు గొప్ప దేవుడు.

దేవుడున్నాడు గనుక ఆయనకు విధేయుల మవ్వాలి. క్రైస్తవుడగుటకు నీవు ఆయన వాక్యమును వినాలి (రోమా 10:17), యేసు క్రీస్తు దేవుని కుమారుడని నమ్మాలి (యోహాను 8:24), పాపముల విషయం మారు మనస్సు పొందాలి (అపొ.కా. 2:38), క్రీస్తునందలి విశ్వాసాన్ని నోటితో ఒప్పుకొనాలి (మత్తయి 10:32), పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి (అపొ.కా. 22:16).

పరమందొక దేవుడున్నాడు. ఆయనకు నీవెందుకు లోబడకూడదు?

–చార్లెస్ బాక్స్

# క్రీస్తు సంఘ ఆర్గనైజేషన్ ఎట్లున్నది?
# (What is the organisation of the Church?)

*-Bob Prichard*



యేసు తన సంఘమును నిర్మింతునని వాగ్దానము చేసారు (మత్తయి 16:18). మరియు తండ్రియైన దేవుడాయనను తన శరీరమైన సంఘముకు శిరస్సుగా నియమించారు (ఎఫెసీ 1:22-23). సంఘముకు క్రీస్తు ఏకైక శిరస్సు గనుక, సంఘముపై ఏమానవునికి అధికారము లేదు. ఏ మానవుడు దానిపై అధికారిగ యుండుటకు అవకాశము లేదు. లేఖనములలో క్రీస్తు సంఘము అంతా స్థానికంగానే ఆర్గనైజ్ చేయబడినది. స్థానిక సంఘముపై అధికారము చేయుటకు మరియే సంస్థకు, మానవునికి బైబిలు అవకాశమిచ్చుట లేదు.

సంఘమును నడిపించుటకు క్రీస్తు మొదట్లో అపొస్తలుల నేర్పరచారు. అపొస్తలులను నడిపించుటకు ఆయన పరిశుద్ధాత్మను పంపించారు (యోహాను 16:13). వారు చేయుచుండిన అద్భుత

ములు వారు దేవుని సంబంధులని ప్రజలకు ధృవపరిచాయి. అపొస్తలుల తరువాత అపొస్తలులుగా ఎవరు నియమించ బడలేదు గనుక నేడు అపొస్తలులు ఎవరు లేరు. వారిస్థానమున ఎవరును నిలబడి చెప్పుటకు అధికారము ఎవరికీ లేదు.

అపొస్తలులు మరణించిన తరువాత ప్రతిస్థానిక సంఘము స్వీయపాలన కలిగి ఒక దానితో నొకటి స్వాతంత్ర్యము కలిగియున్నది. ప్రతిస్థానిక సంఘము బైబిలును మాత్రమే అనుసరిస్తు పెద్దలు, పరిచారకుల పర్యవేక్షణలో నడిపించ బడవలెను. ప్రతి స్థానిక సంఘములోను ఇద్దరు లేక అంతకంటె ఎక్కువ మంది పెద్దలుండవలెను. క్రొత్త నిబంధనలో ఒక స్థానిక సంఘము ఒకే పెద్దచే నడిపించ బడినమాదిరి యేదీలేదు (అపొ.కా. 20:17).


పెద్దల పర్యవేక్షణలో సేవచేయు పరిచారకులుందురు. "ఫిలిప్పీలో క్రీస్తు యేసు నందలి సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును పరిచారకులకును" అని చెబుతు పౌలు వారికొక పత్రిక వ్రాసాడు (ఫిలిప్పీ 1:1). ప్రతి స్థానిక సంఘములోను పరిచారకులు కూడ బహుళ సంఖ్యలోనే యుందురు. పరిచారకులను గూర్చి మొదట అపొ.కా. 6:1-6లో మనకు కనబడును.

పెద్దలకు, పరిచారకుల కుండ వలసిన నిర్దిష్టమైన అర్హతలను పౌలు తన పత్రికలలో తెలియజేసాడు. వాటిని తప్పక పాటించ వలెను (1తిమోతి 3:1-9; తీతు1).

ప్రతిస్థానిక సంఘములోను సువార్తికు లుందురు. ముఖ్యముగా వారు సువార్తను చాటింతురు, దేవుని వాక్యమును బోధిం తురు (2 తిమో 4:2). తిమోతి ఒక పెద్ద పాస్టర్ కాదు. అతడొక సువార్తికుడు. అతడు వాక్యమును బోధిస్తూ స్థానిక సంఘములు పెద్దలు పరిచారకుల నేర్పాటు చేసుకొనుటకు సహాయ పడ్డాడు.

మొదటి శతాబ్దములోని సంఘములకు భిన్నముగా నేటి సంఘములు పాలింప బడుటకు కారణం యేమీలేదు. పెద్దలు సంఘ పనిని పర్యవేక్షిస్తూ, పరిచారకులు పరిచర్య చేస్తు, సువార్తికులు వాక్యమును బోధిస్తూ స్థానిక సంఘాభివృద్ధి కొరకు తోడ్పడాలి. యిది దేవుని సంఘ పాలన పద్ధతి. దీనికి వేరైనది మానవుని పాలన పద్ధతి.

-బాబ్ ప్రిచర్డ్



# క్రీస్తులో ఆశీర్వాదములు
## (Blessings in Christ)

*Owen D. Olbricht*

క్రీస్తులో ఉండి, క్రీస్తు ద్వారా ఆశీర్వాదములు పొందే ఆధిక్యత కల్గియుంటారని బైబిలు చదివి దాని బోధనలయందు విశ్వాసము కల్గిన వారందరు అంగీకరిస్తారు. క్రీస్తుకు వెలుపల ఉన్న ఏ ఒక్కరు ఈ ఆశీర్వాదములు పొందరు. క్రీస్తులో యున్నవారికి ఆత్మసంబంధమైన ప్రతీ ఆశీర్వాదమును ఆయన అనుగ్రహించారు. (ఎఫె 1:3). పౌలు క్రీస్తుకు దూరముగా ఉన్నవారిని గూర్చి ఈలాగు వ్రాయుచున్నాడు "ఆకాలమందు ఇశ్రాయేలీయులతో సహపౌరులు కాక పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును నిరీక్షణ లేనివారును లోకమందు దేవుడు లేని వారై యుండి క్రీస్తుకు దూరస్థులై యుంటిరని జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు, క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు" (ఎఫె 2:12,13).

### 1. లోపల ఉండుటవల్ల ప్రాముఖ్యత

'బయట' ఉండుటకు బదులుగా 'లోపల' ఉండుట వల్లకలిగే ప్రాముఖ్యత ఏమనగా 'లోపల' ఉన్నవారు పొందే లాభము 'బయట' ఉన్నవారు పొందలేరు. నోవహు, అతని కుటుంబము విషయములో ఇది నిజమైనది. పేతురు నోవహు ఒడనుగూర్చి వ్రాస్తూ "ఆ ఓడలో కొందరు అనగా ఎనిమిదిమంది నీటిద్వారా రక్షణ పొందిరి" యని చెప్పాడు (1పేతురు 3:20). దేవుడు జలప్రళయము రప్పించి భూమిని నాశనము చేసినపుడు ఓడలో ఉన్న నోవహు కుటుంబము మాత్రమే రక్షింపబడెను. ఓడకు వెలుపయున్నవారు నశించిపోయిరి.

### 2. క్రీస్తులో ఉండుటవల్ల ప్రాముఖ్యత

క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదము మనకనుగ్రహించెను (ఎఫె 1:3). క్రీస్తులో ఉన్నవారు పొందే ఈ ఆశీర్వాదములు క్రీస్తుకు వెలుపల యున్నవారు పొందలేరు. క్రీస్తు లోనికి ప్రవేశించి ఆయన ఇచ్చే ఆశీర్వాదములు పొందుటకు గల ఒకే ఒక మార్గమేదనగా బాప్తీస్మము. "క్రీస్తు యేసులోనికి బాప్తీస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తీస్మము పొందితిమని మీరెరుగరా? (రోమా 6:3). "క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ 3:27). క్రీస్తుకు వెలుపలుండి, అనగా బాప్తీస్మము తీసికొనకుండా, దేవునికి దూరముగా యుండి ఆయనను వెంబడించకుండా

ఉన్నవారు క్రీస్తుకు వెలుపల ఆ ఆశీర్వాదములు లేక వాగ్దానములు పొందలేరు. "ఆకాలమందు ఇశ్రాయేలీయులతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణ లేని వారును, లోకమందు దేవుడు లేని వారునైయుండి క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు క్రీస్తు యేసు రక్తమువలన సమీపస్థులై యున్నారు (ఎఫె 2:12,13).

**3 క్రీస్తులో ఉండుటవల్ల పొందే ఆశీర్వాదములు**

1. క్రీస్తును కల్గియుండుట
2. దేవుని వాగ్దాన నిబంధనల వల్ల కల్గు ప్రయోజనాలు
3. నిరీక్షణ
4. దేవుని కల్గియుండుట
5. దేవునియొద్దకు చేర్చే క్రీస్తు రక్తము

**4. క్రీస్తురక్తమువలన కల్గే ఆశీర్వాదములను, క్రీస్తు వెలుపల ఉండే వ్యక్తి, అనగా బాప్తీస్మము పొందని వ్యక్తి, పొందలేడు.**

1. క్రీస్తు రక్తమువలన విమోచన అనగా మన అపరాధములకు పాపక్షమాపణ: "దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆప్రియుని యందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది". (ఎఫె 1:7)

2. పాత జీవితము గతించిపోయి ఆత్మ సంబంధముగా నూతనవ్యక్తిగా ఉడుట:-

"కాగా ఎవడైనను క్రీస్తునందున్న ఎడల వాడు నూతన సృష్టి. పాతవిగతించెను ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథి 5:17).

3. రక్షణ:-"అందుచేత ఏర్పరచ బడిన వారు నిత్యమైన మహిమతో కూడ క్రీస్తు యేసునందలి రక్షణ పొందవలెనని నేను వారి కొరకు సమస్తమును ఓర్చుకొనుచున్నాను (2 తిమోతి 2:10)

4. నిత్యజీవము:- "ఆసాక్షమేమనగా- దేవుడు మనకు నిత్యజీవమును దయ చేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది" (1 యోహాను 5:11).

**5. మన నిరీక్షణ**


క్రీస్తులో లేకుండా బాప్తీస్మము పొందకుండా ఉన్నట్లయిన మనము నిరీక్షణ లేనివారము. అపొస్తలుల కార్యములలో వ్రాయబడిన రీతిగా సువార్తను విని దానినంగీకరించి బాప్తీస్మము పొందవలసిన అవుసరత యున్నది (అపో. 2:41; 8:12, 35-38, 9:18; 10:47, 48; 16:15 16:33, 34; 19:5).



# మనము ఒప్పుకొన వలెనా?

## (Must we make a confession?)

***-Bob Richard***



"మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును" అని యేసు చెప్పెను (మత్త 10:32). బైబిలు ప్రకారము క్రీస్తును ఒప్పుకొనుట అంటే ఆయన యందలి విశ్వాసమును ప్రకటించుట మరియు ఆయన అధికారమును స్వీకరిచుట యని అర్థము.

తానెవరినని జనులు చెప్పుకొను చున్నారని యేసు తన శిష్యుల నొకమారు అడిగెను. కొందరాయనను బాప్తిస్మమిచ్చు యోహానినియు, కొందరు యిర్మియా యనియు మరికొందరు ప్రవక్తలలో ఒకడనియు తలంచుచున్నారని వారు జవాబిచ్చిరి. "అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొను చున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు అని చెప్పెను" (మత్త 16:15-16). ఇవ్విధముగా పేతురు క్రీస్తును ఒప్పుకొనెను.

"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతికలుగునట్లు మనుష్యుడు హృదయము లో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" అని పౌలు చెప్పెను (రోమా 10:9-10). రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనవలెను గనుక దానిని సంకుచితము చేయరాదు. హృదయ పూర్వక విశ్వాసాన్ని బహిరంగ ఒప్పుకోలుతో పౌలు జతకూర్చాడు.

అయితే క్రీస్తును ఒప్పుకొనుట ఒక మంత్రము వంటిది కాదు. హృదయములో యున్న విశ్వాసాన్ని బహిరంగ పర్చే విధానమది. ఒప్పుకొనుట ద్వారా మన జీవితంలో అన్ని విషయములలోను ఆయన అధికారమును స్వీకరించుదుము మరియు ఆయనకు, ఆయన పనికి మన వ్యక్తిగత పూచీకత్తును యిస్తాము.

రాణియైన కందాకే యొక్క ఆర్థికమంత్రి యెషయా వ్రాసిన ప్రవచన భాగమును గ్రహింపక యుండగా, సువార్తికుడైన ఫిలిప్పు ఆ లేఖనమునుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను (అపొ.కా. 8:35). వారు త్రోవలో వెళ్లు చుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు-ఇదిగో నీళ్లు; నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. అందుకు ఫిలిప్పునీవు పూర్ణహృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు-యేసు క్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తర మిచ్చెను. ఆ ఒప్పుకోలుపై ఆధారపడి ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను (అపొ.కా. 8:36-37).

ఆయన మన కొరకు చేసిన త్యాగము వలన, ప్రతి మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతి నాలుకయు యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును అన్ని నామముల కంటే పై నామమును తండ్రియైన దేవుడు ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2:10-11). ఆత్మీయ విషయాల్లో నిస్వార్ధ తత్వమునకు ఒప్పుకోలు జన్మ స్థలమని చెప్పబడింది. నీవు నిస్సందేహంగా, నిస్వార్ధంగా క్రీస్తును ఒప్పుకొన్నావా?

**బాబ్ పిఛర్డ్** (H to H)



# జెకర్యా-సరియైన తండ్రి

## Zechariah, The right kind of Father

*John Gipson*



తండ్రులందరూ సమానముగా సృష్టింపబడలేదు. అజాగ్రత్తగా ఉండే ఇతరులవలె కాక తమ పిల్లలతో ఆనందముగా గడిపే మంచి పాత్రను పోషించే తండ్రులూ ఉన్నారు. ప్రేమించే, తనను గూర్చి జాగ్రత్త వహించే తండ్రి గల కుమారుడు ధన్యుడు.

బాప్తీస్మమిచ్చు యోహాను సరియైన తండ్రిని కలిగియున్నాడు. అతని తండ్రి జెకర్యా దేవుని ఎదుట యాజకుడుగా యున్నాడు. విచారకరమైన విషయమేమనగా అందరి తండ్రులు దైవభక్తి కలిగినవారు కారు. కొందరు తమ ఆస్తి, ఆనందముపైనే లక్ష్యము కలిగియుంటారు. వారియొక్క జీవితములో దేవునికి స్థానము లేదు. అంతేకాక వారిపిల్లలకు నీతి

మార్గమున గూర్చి తర్ఫీదునిచ్చే ఆలోచన కూడా ఉండదు. క్రొత్త నిబంధనలో పేరొందిన తిమోతి ఆశీర్వదించబడినవాడు ఎందుకనగా చిన్నతనమునుండి పరిశుద్ధ లేఖనములు బోధింపబడెను. క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా రక్షణ కలుగునని నేర్పింపబడెను.

సరియైన భార్యగ మరియు తల్లిగా ఎవరైతే ఉండగలరో అలాంటి సాటియైన సహాయమును ఎంపిక చేసికొనుటలో జెకర్యా తెలివైన ఎన్నిక చేసికొనెను. ఆమె కూడ దైవభక్తిగల వ్యక్తి. ఆమె పేరు ఎలీసబెత్. ప్రధాన యాజకుడైె అహరోనువంతావళిలో అహరోను కుమార్తెలలో ఒకతె. సరియైన తండ్రి తన భార్యగా ఉండుటకు సరియైన స్త్రీని ఎంచుకుంటాడు.

సరియైన తండ్రి దైవభీతిగల గృహమును, పెంపొందించుకుంటాడు. ఈ జంటను గూర్చి లూకా ఈ విధముగా సాక్ష్యమిచ్చుచున్నాడు. "వీరిద్దరు ప్రభువు యొక్క సకలమైన ఆజ్ఞల చొప్పునను న్యాయవిధుల చొప్పునను నిరపరాధులు గానడచుకొనుచు దేవుని దృష్టికి నీతిమంతులై యుండిరి" (లూకా 1:6). వారి యొక్క భక్తి గల మాదిరిని గమనిద్దాం. వారి జీవితములు దేవుని సంతోషపరచు చుండెను. వారు నటించుట లేదు. దేవుని దృష్టికి నీతి మంతులై యుండిరి కాని ఇతరుల ఎదుట వారినీతిని ప్రదర్శించు కొనలేదు.

జెకర్యా ప్రార్థనా పరుడైన తండ్రి. ఈ కుటుంబములో హృదయవిదారకమైన విషయ మేమనగా వారికి పిల్లలు లేకపోవుట-మరియు వారిరువురు వయసు మీరినవారు. కాని దేవుడు అసాధ్యమైన దానిని సాధ్యము చేయగలడు. దేవుని ఎదుట యాజక ధర్మము చొప్పున ప్రభువు ఆలయములలో ధూపము వేయుచుండగా ప్రభువు దూత ప్రత్యక్షమై అతనితో ఈలాగు సెలవిచ్చెను"జెకర్యా భయపడవద్దు నీ ప్రార్థన వినబడినది. నీ భార్యయైన ఎలీసబెతు నీకు కుమారుని కనును. అతనికి యోహాను అని పేరు పెట్టుదువు" (లూకా 1:13).

యేసుక్రీస్తు ప్రభువు కూడా జెకర్యా ఎలీసబెతుల కుమారుడైన యోహానును గూర్చి ఈలాగు చెప్పుచున్నారు: "స్త్రీలు కనిన వారిలో యోహానుకంటే గొప్ప వాడెవడునులేడు" (లూకా 7:28). ఇది సరియైన తల్లి దండ్రులను కల్గియుండాలి అని తెలియ జేయుచున్నది.

- జాన్ గిప్సన్



# మరియ చేసిన ఆరాధన

## (Mary's Worship)

*-Gary C.Hampton*



సామూహిక ఆరాధనలో మనం పాలుపంచుకోవాలి. అయినను దేవుడు ప్రతిమానవుని యొక్క హృదయాన్ని పరీక్షిస్తూ యంటారని, సంఘపరముగా మనం ఆరాధించినా, ఆరాధన వ్యక్తిగత మేయని గ్రహించుకోవాలి. మనం జీవించు

నట్లు మనకొరకు మరణించుటకు తన ఏకైక కుమారుని పంపిన దేవుని యెదుట మనలో ప్రతివాడు సాష్టాంగ పడవలెను. దానిని హృదయ పూర్వకముగా ఆయన చిత్తము ననుసరించి చేయవలెను (యోహాను 4:24). ప్రభువును మరియ అభిషేకించిన సందర్భము చదువుటద్వారా ఆరాధనను గూర్చిన కొన్ని ప్రాముఖ్య సంగతులు తెలిసికొనగలము మరియు ఆత్మీయముగా ఎదుగ గలము (యోహాను 12:1-8; మత్తయి 26:6-13; మార్కు 14:3-9).

యేసు బేతనియలో కుష్టరోగియైన సీమోను ఇంటనున్నప్పుడు మరియ మిక్కిలి విలువగల అత్తరుబుడ్డి తీసికొని ఆయన యొద్దకు వచ్చి దానిని ఆయన తలమీద పోసెను. మరియ ఈ పనిని తన యొక్క కృతజ్ఞతను వ్యక్తపరుచుటకు చేసెను. ప్రభువు యొక్క పాదముల యొద్ద కూర్చొని ఆయన మాటలను వినుతరుణములను ఆమె పొంది దీవించబడెను. తన సోదరు డైన లాజరును అంతకుముందే ఆయన మృతులలోనుండి లేపి బ్రదికించెను. గనుక ఆయన తలను పాదములను మిక్కిలి సువాసన యిచ్చు అత్తరుతో ఆమె అభిషే కించుట సరియైన పనియే. అదే రీతిగా తన పాపపు జీవితమును గుర్తించిన ప్రతివాడు ప్రభువుకు కృతజ్ఞత చెల్లించునట్లు ఆయన యొద్దకు మరియవలె చేరవలెను (రోమా 3:10, 23; 6:23; 1 పేతురు 1:18-19). అందుకే "ప్రతివిషయము నందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి; ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" అని పౌలు చెప్పెను ( 1 థెస్స 5:18).

మరియ చేసిన పని త్యాగపూరిత మైనది. ఆ అత్తరు మూడు వందల దేనారములకు అమ్మివేయ వచ్చునుగదా యని ఇస్కరి యోతు యూదా చెప్పాడు. ద్రాక్ష తోటలో పనిచేయుటకు వెళ్లిన కూలి వారిని గూర్చి మత్తయి 20లో యేసు చెప్పారు. ఉదయమున పనికి వచ్చినవారికి ఒక్కో దేనారము వాగ్దానము చేయబడెను. దీనిని బట్టి మరియ ఒక సంవత్సరకాల ఆదాయమును ఆ రోజు ప్రభువు కొరకు వినియోగించినది! ఆ అత్తరులో ఒకటి రెండు చుక్కలను తన వ్రేలిపై వేసికొని ఆయనకు వ్రాయలేదు. ఆరోజులలో అత్తరును అలాగే వాడేవారు గాని ఆమె అత్తరు బుడ్డిని పగులగొట్టి దానిలోని దంతటిని ఆయనపై ప్రయోగించింది. అది ఎంత విస్తారమైనదంటే ఆ ద్రావకము యేసు తలమీద నుండి క్రింది ప్రాకు చుండగా దానిని తుడుచుటకు ఆమె తన తలవెంట్రుకల నుపయోగించింది. "ఇల్లు అంతయు అత్తరు వాసనతో నిండెను" అని యోహాను వ్రాసాడు. అదే రీతిగా నేడు మనం ఆరాధన చేయునప్పుడు త్యాగ పూరితముగా దేవునికి ఇయ్యాలి. మనలను పాపమునుండి విడుదల చేయుటకు ఆయన తన ఏకైక కుమారుని యిచ్చారు గదా! (రోమా 12:1-2, 2 కొరింథీ 9:15).

విచారం యేమంటే, మరియ యొక్క

పరిచర్య విమర్శకు సరియైనది. ఆ అత్తరు అమ్మి దానివెలను బీదలను ఇయ్యవచ్చును గదాయని ఇస్కరియోతు యూదా విమర్శించుట మొదలు పెట్టాడు. అతడీలాగు చెప్పినది బీదలమీద శ్రద్ధ కలిగికాదు గాని వాడు దొంగయైయుండి తన దగ్గర డబ్బు సంచి యుండినందున దానిలోనుండి వాడు దొంగిలుచు వచ్చెను గనుక ఆలాగు చెప్పెనని యోహాను మనకు తెలియజేయు చున్నాడు. యూదా విమర్శించుట మొదలు పెట్టిన తరువాత యితరులును ఆమె ఆయత్తరును నష్ట పరచనేల? యని విమర్శించిరి (మార్కు 14:4,5). అయినను మరియు వలె యితరులు మనలను వివర్శించినా, మన అర్పణలను దేవునికి అర్పించుటకు వెనుకాడ కూడదు.

మరియ చేసిన ఆరాధన అసాధారణ మైనది. యేసు ఆమెను గూర్చి ఇట్లు చెప్పారు. "నన్ను పాతిపెట్టు దినమునకు ఆమెను దీనినుంచు కొననియ్యుడి; బీదలు ఎల్లప్పుడు మీతో కూడ ఉందురు గాని నేనెల్లప్పుడు మీతో ఉండను" (యోహాను 12:16). ఇంకొక మాటలో యేసు ఇంకా బ్రదికి యుండగానే, సమాధి కొరకు ఆయన శరీరమును అభిషేకించి సిద్ధ పరచుట కొరకు మరియ ఆ పనిచేసెను (యోహాను 12:4,5; మార్కు 14:8). నీకొదేము నూటయేబదిసేర్ల యెత్తుగల బోళముతో కలిపిన అగరును తెచ్చి ఆయన మృత దేహమును సమాధికి ముందు సిద్ధపరచెను. గాని మరియ అయితే ఆయన ఆ సుగంధ ద్రవ్యమును వాసన చూడగల్గునట్లు ఆయన బ్రదికి యుండగానే ఆయన దేహమును సిద్ధపరచెను. మనము చేసే ఆరాధన అసాధారణము కాకపోయినను, యితరు లను క్రీస్తులోనికి ఆకర్షించునట్లు మన ఆత్మీయ సువాసన వెదజల్లునట్లుదిగా యుండవలెను.

అన్నిటికంటె ముఖ్యముగా మరియ యొక్క పరిచర్యను ప్రభువు అంగీకరిం చారు. మార్కు వ్రాసిన దానిని బట్టి యిది మనకు వ్యక్తమగు చున్నది. "ఈమె నా యెడల మంచి కార్యము చేసెను. ఈమె తనశక్తి కొలది చేసెను" అని ఆయన చెప్పెను (మార్కు 14:6-7). తరువాత "సర్వలోకములో ఎక్కడ ఈ సువార్త ప్రకటింపబడునో అక్కడ ఈమె చేసినదియు జ్ఞాపకార్ధముగా ప్రశంసింపబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" యేసు చెప్పెను (మార్కు14:8,9). తాను ఎవరిని ఆరాధించు చుండెనో, ఆయన దగ్గర నుండియే ఈ అభినందన వచనములు వచ్చుట చాల ప్రాముఖ్యము.

మన ధ్యేయము కూడా అదే అయ్యుం డాలి. ఆరాధించి ప్రభువును మనం వ్యక్తిగతముగా ఘనపరచుదుము. మన ఆరాధన ఆయనకు అంగీకార యోగ్యమైనదై యుండాలి.

–గేరీ హాంప్టన్

# ప్రతి ఆదివారమున నీవు ప్రభురాత్రి భోజనము నాచరింతువా?

## (Do you observe the Lord's supper every Sunday?)

***-Jane McWhorter***

ప్రతి ఆదివారం ప్రభురాత్రి భోజనము నాచరించుటను గూర్చి కొందరు గజిబిజి అవుతారు. అది సామాన్యమైన పోదా? క్రీస్తు గురువారం రాత్రి దాని నాచరించారు కదా? యని మరికొందరు అడుగుదురు.

నిజమే యేసుప్రభువు మరణించక ముందు గురువారం రాత్రి ఆ విందును స్థాపించారు (మత్తయి 26:17-29; మార్కు 14:12-25; లూకా 22:7-20). లూకా వ్రాసినదానిని బట్టియు పౌలు 1 కొరింథీ 11:23-25లో చెప్పిన దానిని బట్టియు అది ఒక జ్ఞాపకార్థ చిహ్నమై యున్నది. "నన్ను జ్ఞాపకము చేసికొనుటకై" దీనిని చేయుడని ప్రభువు చెప్పారు. అందున్న రొట్టె నలుగ గొట్టబడిన క్రీస్తు శరీరమునకు గురుతుగాను, ద్రాక్షారసము ఆయన చిందించిన రక్తమునకు గురుతుగాను ఇయ్యబడినవి.

దీనిని నాచరించుటకు క్రొత్త నిబంధన క్రైస్తవులు ఏరోజున కూడుకొన్నారో గమనించుము. అది క్రీస్తుయొక్క మరణ, సమాధి, పునరుత్థానములను జ్ఞప్తికి తెచ్చునది గనుక క్రీస్తు సమాధిని జయించి తిరిగి లేచిన దినముననే ఆదిమ శిష్యులు దాని నాచరించుటకు కూడుకొనేవారు. త్రోయలో యున్న క్రీస్తుసంఘము వారములో మొదటి దినమున(ఆదివారమున)రొట్టె విరుచుటకు కూడుకొనిరి (అపొ.కా. 20:7).

వారములో మొదటి దినము యేది? వారములో ఎన్ని దినములున్నవి? మీరు కాలమును ఎట్లు లెక్కపెట్టినా, వారములో మొదటిదినము ఎప్పుడు వస్తే అప్పుడే ప్రభు రాత్రి భోజనము నాచరించాలి. కొరింథు లోని క్రీస్తు సంఘము వారు కూడుకొని నప్పుడు ప్రభురాత్రి భోజనము నాచరించిరి (1 కొరింథీ 11:20-29). వారు ఆదివార మున కూడుకునే అలవాటు కలిగిన వారు (1 కొరింథీ 16:1-2). రొట్టె విరుచుట తరుచు జరుగుచున్న పని (అపొ.కా. 2:42), "వారు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ఎడతెగక యుండిరి".

మన ఆరాధనలో లేఖనముల అధికారము, ఆదిమ క్రైస్తవుల ఉదాహరణ యొక్క భావము యేమీ లేకపోతే, వారములో ఏరోజైనా మొదటి రోజుతో సమానమే. క్రొత్త నిబంధన క్రైస్తవ్యమును అనుసరించుటకు ప్రయత్నము చేయువారికి ప్రభురాత్రి భోజనము నాచరించుటకు దైవానుమతి బడసిన సమయం ఒకే ఒక్కటి యున్నది. అది ఆదివారముననే!

-జేన్ మెక్‌హోర్టర్

# ఆరాధనను గూర్చి మరి కొన్ని తలంపులు

## (Further Thoughts on Worship)



యేసు తన శరీర రక్తములను గూర్చి ఇట్లు చెప్పారు: "యేసు ఒక రొట్టె పట్టుకొని దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి-దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుతున్న నిబంధన రక్తము, నాతండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగు దినము వరకు ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 26: 26-29).

క్రొత్త నిబంధన ఇట్లు చెప్పుచున్నది: "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్థరాత్రి వరకు విస్తరించి మాటలాడు చుండెను" (అపొ.కా. 20:7).

ప్రభురాత్రి భోజనమును గూర్చి పౌలు కొరింథీయులకు ఇట్లు వ్రాసాడు. "మీరు ఈ రొట్టెను తిని యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1కొరింథీ 11:26).

పరిశుద్ధాత్మద్వారా ఎఫెసులోని సంఘమునకు పౌలు ఇట్లు చెప్పాడు:

"ఒకని నొకడు కీర్తనలతోను సంగీతము లతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి." (ఎఫెసీ 5:19).

"కాబట్టి మీరీలాగున ప్రార్థన చేయుడి" యని యేసు చెప్పెను (మత్తయి 6:9).

ఆదిమ సంఘము "అపొస్తలుల బోధ యందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42).


పరిశుద్ధాత్మావేశము వలన కొలస్సయ లోని క్రీస్తు సంఘమునకు పౌలు ఇట్లు వ్రాసాడు. "ఈ పత్రిక మీరు చదివించు కొనిన తరువాత లవొదికయు వారి సంఘములోను చదివించుడి; లవొదికయకు వ్రాసి పంపిన పత్రికను మీరును చదివించుకొనుడి" (కొలస్స 4:16).

కొరింథులోని క్రీస్తు సంఘముకు ఇట్లు చెప్పబడినది: "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" ( 1 కొరింథి 16:2).

"కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక ఒకని నొకడు హెచ్చరించుచు ఆదినము సమీ పించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పురికొల్పవలెనని" క్రైస్తవులు హెచ్చరింపబడిరి (హెబ్రీ 10:25).

"ప్రభువు దినమందు నేను ఆత్మవశుడనై యుంటిని" యని యోహాను వ్రాసెను (ప్రకటన 1:10).

ఈ రీతిగా క్రొత్త నిబంధన బోధించు ప్రకారము దేవుని ప్రభువు దినమునందు మనము ఆరాధింప బద్ధులమై యున్నాము.



# రక్షణ, ఎవరికి అవసరము?

## (Salvation, who needs it?)

*-Allen Webster*

"సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి" (2 పేతురు 1:10). "జీవముకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నదని" యేసు చెప్పెను (మత్త 7:13-14). పరలోకములో ప్రవేశించుట ఎంత కష్టమో యేసుచెబితే, దానిని గూర్చి శిష్యులు ఆశ్చర్యపడిరి. ప్రభువా రక్షణ పొందువారు కొద్దిమందేనా? అని వారయన నడిగిరి (మత్త 19:23-26; లూకా 13:23-24). ఆలాగైతే ఎవడు రక్షణ పొందగలడని వారడిగిరి. గనుక ఎవరు రక్షణ పొందగలరో, రక్షణ ఎవరికి అవసరమో తెలిసి కొందము.

**భక్తిపరులకు రక్షణ అవుసరము:** (అపొ.కా.2:1-47).

క్రీ॥శ॥ 33లో యేసు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తునాడు యెరూషలేములో ఆకాశము క్రింద నుండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల యూదులు కాపురముండిరి (అపొ.కా. 2:5). వారు పలు ప్రాంతముల నుండి, బహుదూరము నుండి. వ్యయ ప్రయాసల కోర్చి అక్కడ కూడియుండిరి. అంత భక్తి శ్రద్ధలు గలవారికి రక్షణ అవుసరమా? వారు నశించిన స్థితిలో యున్నారని, రక్షింపబడుటకు చర్య తీసికోవాలని పేతురు వారికి బోధించాడు (అపొ.కా. 2:22, 37-38). యేసునందు విశ్వసించి, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము వారు బాప్తిస్మము పొందాలని పేతురు మూడువేల మందిని ఆనాడు ఒప్పించాడు (అపొ.కా. 2:37-41). బాప్తిస్మము పొందిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చెనని గ్రంథకర్తయైన లూకా వ్రాసాడు (అపొ.కా. 2:4-7).

నేడు కూడ భక్తి పరులైన వారనేకులకు రక్షణ అవుసరము. వారు మార్పు జెందాలి. భక్తి కంటె ఎక్కువను దేవుడు చూచు చున్నారు. అట్టి వారి భక్తి పూర్వక చర్యలు ఆయన వాక్యము ననుసరించి యున్నావో లేదోయని ఆయన గమనించు చున్నారు (కీర్తన 19:8). అబద్ధ సిద్ధాంతములకు, మతశాఖలకు కట్టుబడి భక్తిగా యుంటే రక్షింపబడలేము (గలతీ 1:6-9; రోమా 9:2-3; 10:1-3).

**'అద్భుతముల' వలన మోసగించబడిన వారిక రక్షణ అవుసరము:** గారడీ వాడైన సీమోను బహుకాలము గారడీ చేయుచు సమరయ ప్రజలను విభ్రాంతి పరచు

చుండెను. దేవుని మహాశక్తి యనబడిన వాడు ఇతడేయని వారు చెప్పుకొనుచుండిరి (అపొ.కా. 8:10-11). గాని వారు దేవుని యొక్క నిజశక్తిని చూచి, అయన సత్య వాక్యమును ఫిలిప్పు ద్వారా విని వారు యేసువైపు మార్పు జెంది బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 8:12). వారి వలెనేడు కూడ అనేకులున్నారు.

సీమోను లాంటి గారడీవాళ్లు నేడు అనేకులున్నారు. వారు గొప్ప అద్భుతములు చేయు, 'స్వస్థత వరము' గల భక్తుల మని ప్రకటించుకొంటారు. దేవుని మర్మములు తమకు తెలియునని, భవిష్యత్తును చెప్పగలమని వారు ప్రకటించుకొంటారు. అనేకులు ఈ గారడీవారిని సమరయుల వలె వెంబడిస్తారు. అయితే ప్రజల నెలాగు ప్రలోభపెట్టాలో, వారి 'అద్భుతక్రియలు' తెరవెనుక ముందే ఏలాగు ప్రాక్టీసు చేసుకొంటారో ప్రజలకు వారు తెలియ జెప్పరు. వారు సైకాలజీ చదువుదురు, వారి దగ్గరకు వచ్చే 'రోగులను' ముందేవాళ్లు ఇంటర్వ్యూ చేస్తారు. వారి గారడీలో ఏకీభవించిన వారు, గారడీ చేస్తున్నవారు కూడ సత్యము లోనికి మరలాలి.

ఇప్పుడు అద్భుతములన్నీ ఆగి పోయినవి ( 1 కొరి 13:8-10). గాని యేసు పనిచేయుట విరమించుకోలేదు. ఆయన యొద్దకు వచ్చువారిని ఆయన ఇప్పుడును రక్షించు చున్నారు (మత్త 11:28-30). బైబిలును బట్టియే మనకు తీర్పు తీర్చబడును గనుక, మన భక్తి విశ్వాసములు మన అభిప్రాయములు, మనోభావములపై గాక బైబిలు పైనే ఆధారపడి యుండవలెను.

**నిష్కపటులేగాని సత్యమునకు విధేయులు కాని వారికి రక్షణ అవుసరము:** (అపొ.కా. 10:1-48). కొర్నేలి చాల మంచివాడు, భక్తిపరుడు, దానధర్మములు చేయువాడు (అపొ.కా. 10:2). రక్షణ పొందనక్కర్లేని వాడుగా కొర్నేలి మన కగుపడతాడు. అయితే రక్షణ పొందుటకేమి చేయవలెనో తెలిసికొనుటకు పేతురుకు కబురు పంపమని అతనికి తెలియు జేయబడినది (అపొ.కా. 10:48). నేడు అనేకులు సత్ప్రవర్తన గలవారు, దాన ధర్మములు చేస్తారు, చట్ట ప్రకారము జీవిస్తారు, బహుశా ఆదివారం చర్చికి వెళ్తారు. అయితే "మంచి వానిగా యుంటేనే సరిపోదు. బాప్తిస్మము పొంది వారు క్రీస్తు సంఘ సభ్యులవ్వాలని" కొర్నేలి వారికి సలహా నిచ్చుచున్నాడు (గలతీ 3:26-27).

**దేవుని వాక్యమును బొత్తిగా ఎరుగని వారికి రక్షణ అవుసరము:** (అపొ.కా. 16:30-34). ఫిలప్పియిలో పౌలు సీలలను బంధించి యుంచిన చెరసాల అధిపతి యూదుడు కాదు. అందువలన రాబోవు రక్షకుని గూర్చి పాత నిబంధన చెప్పునది అతడెరిగిన వాడు కాదు (అపొ.కా. 16:31). అతడు ప్రభువైన యేసు నందు విశ్వాస ముంచవలెనని పౌలు, సీలాలు చెప్పగా అతడును, అతని యింటి వారును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 16:34).

గనుక క్రీస్తును గూర్చి ఎరుగనివారు ఆయనను గూర్చి విని, విశ్వసించి, బాప్తిస్మము పొంది రక్షణ పొందుట అవసరం.


**పాపములో జీవించుచున్న వారికి రక్షణ అవసరము:** (అపొ.కా. 18:8): మొదటి శతాబ్దములో కొరింథులో యున్నవారు అక్రమము, అవినీతితో జీవించుచున్నవారు. వారికి సువార్త బోధించుటకు అపొ.పౌలు భయపడ్డాడు (అపొ.కా. 18:9-10; 1 కొరి 2:3). గాని ప్రభువు పౌలును కొరింథునకు పంపించారు. దేవుని వాక్యమును విని అనేకులు విశ్వసించి బాప్తిస్మము పొందారు. ఎంత ఘోరపాపినైనను రక్షించే దేవునిశక్తి, సువార్తయై యున్నది (రోమా 1:16).

త్రాగుబోతులు, వ్యభిచారులు, దొంగలు, మాదక పదార్థముల బానిసలు మొదలైన వారినందరినీ మార్చగలిగే శక్తి సువార్తలో యున్నది. యేసుప్రభువు పాపులతోను సుంకరులతోను సహవాసము చేసారు. వారిని బాగుచేసారు (లూకా 7:34). నేడు కూడ ఆయన అట్టివారిని బాగుచేస్తారు. ప్రజలు మారుదురు. అది సులభం కాదుగాని, అది సాధ్యమే. నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయ గలనని పౌలు చెప్పాడు (ఫిలిప్పీ 4:13). నీవు పాపములో జీవించు వాడవైతే రక్షణ నీకవుసరము.

**గతంలో సరిగా బాప్తిస్మము పొందని వారికి రక్షణ అవసరం:** (అపొ.కా. 19:1-6) ఎఫెసు పట్టణములో పౌలు గతంలో బాప్తిస్మము పొందిన కొందరి శిష్యులను కనుగొన్నాడు. అయితే వారు సరిగా బాప్తిస్మము పొందలేదు గనుక వారు ప్రభువైన యేసునామమున బాప్తిస్మము పొందాలని వారికి బోధించాడు. నేడు కూడ గతంలో పలు విధాలుగా, పలు కారణాల కొరకు బాప్తిస్మము పొందిన వారున్నారు. కొందరు పసిపిల్లలుగా యున్నప్పుడో, పెద్దలైనప్పుడో చిలకరింపు పొంది యుండవచ్చును. మరికొందరు బాప్తిస్మమునకు ముందే రక్షింపబడ్డారని బోధింపబడి యుండ వచ్చును. ఇంకా కొందరు వేర్వేరు విధా నాల్లో బాప్తిస్మము పొందియుండ వచ్చును. ఇట్టి వారందరు రక్షింపబడాలంటే క్రీస్తు బోధించిన బాప్తిస్మము పొందాలి (మార్కు 16:16; అపొ.కా. 22:16; 1 పేతురు 3:21; అపొ.కా. 2:38).

రక్షణ ఎవరికి అవుసరము? మనం దరికీ యని మన మెరుగుదుము. దేవుడు నిన్ను రక్షించాలని కోరుచున్నారు. సాతాను నిన్ను తన పక్షమున చేర్చుకోవాలను కొను చున్నాడు. నీవెవరి పక్షమున నుంటావు?

**- అలెన్ వెబ్‌స్టర్**



# వినయము నుండి పరిశుద్ధత

## (Holiness from Humility)

*-Jeff Wealand*

పరిశుద్ధత, వినయము. వీటిలో ఒక దానిని దేవుని నుండి మనము పొందుదుము. రెండవది మనకు మనము తగ్గించుకొనుట వలన కలుగును. ఈ రెండూ మనకు ప్రాముఖ్యమే. అవిలేకుండా మన రక్షకుని వలెయుండలేము, పరలోకము చేరుకోలేము.

"మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోకములో గొప్పవాడు" అని యేసు చెప్పెను (మత్తయి 18:3-4). పరిశుద్ధాత్మ ద్వారా అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు. "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు" (హెబ్రీ 12:14) వినయము, పరిశుద్ధత ఈ రెండు ప్రాముఖ్యమే. అవిలేకుండ మనము పాపము వలన కలుగు ఘోర పర్యవసానమునుండి తప్పించుకొనలేము.

వినయము దేవుని వాక్యము వినుటకు ప్రోత్సహించును. అది మన రక్షణకు అత్యవసరము (రోమా 10:17).

మనము దేవుని వాక్యమునుండి వినుచున్నది సత్యమని నమ్ముటకు వినయము మనకు సహాయపడును (మార్కు 10:10; హెబ్రీ 11:6).

మారు మనస్సు పొంది, గత జీవితము నుండి వేరైన విధముగా జీవింప నిశ్చయించుకొనుటకు వినయము మనకు సహాయపడును (లూకా 13:3; అపొ.కా. 17:30).

వినయ హృదయము వలన యేసే ప్రభువులకు ప్రభువని నోటితో ఒప్పుకొనుటకు సహాయపడును. ఆయన నామమును ఒప్పుకొనకుండా మనము రక్షింపబడలేము (రోమా 10:9).

వినయము కలిగి యుంటే పాప క్షమాపణ నిమిత్తము మనము బాప్తిస్మము పొందుదుము. బాప్తిస్మము యొక్క భావమును గ్రహింతుము. (అపొ.కా. 2:38; 1 పేతురు 3:21;రోమా 6:3-4).

వినయము కలిగియుంటే విశ్వాస జీవితమును సంపూర్ణముగా జీవించుదుము. రక్షణలో ఎదుగుదుము (1పేతురు 2:11-12).

వినయము లేకుండా మనం రక్షింప

బడలేము. మన ఆత్మల రక్షణ నిమిత్తము దేవుని సంకల్పమును స్వీకరించుటకు అంగీకరించుటకు అది నడిపించును.

మనం రక్షింపబడాలంటే అనేక సంగతులు అవసరము. అనుక్షణం ఆయన మనకు అవసరం. బాప్తిస్మము యొక్క అవసరతను ప్రజలు ఎందుకు శంకింతురు? నిజమైన మారు మనస్సు ఏదో ప్రజలు ఎందుకు వాదింతురు? వినయము యొక్క అత్యవసరతను వారు మరచి నందునా? మనకుకాదు, దేవునికే ఘనతను ఆపాదించుట వినయ మగును. మన స్వార్థాన్ని ప్రక్కన పెట్టి, రక్షణ నిమిత్తము ఆయన సత్యము అవుసరమని మనం గ్రహించాలి.

దేవుడు మాత్రమే మన ఆత్మలను పరిశుద్ధ పరచగలరు. ఆయనచే కడుగబడి నప్పుడు పరిశుద్ధతతో ఆయన మనలను ఆశీర్వదించును. అప్పుడు పవిత్ర హృదయ మును గూర్చిన మన ప్రార్థనలకు జవాబు లభించును. మనము వినయమును గూర్చి నేర్చుకొని దానిని కొనసాగించుచు యున్న యెడల దేవుడు మనకు పరిశుద్ధత ననుగ్రహించును. అది మనకు లభ్యము కానిదికాదు. మన నేత్రములను క్రీస్తు సిలువపై కేంద్రీకరించి మన సొంత సిలువను అనుదినము భరించుచు యుంటే అది మనకు సాధ్యమగును (లూకా 9:23).

పరిశుద్ధత ఈలోకంలో ఎంత అరుదై నదంటే అది భూమిలో ఎక్కడో దాచబడిన ముత్యము వలె యున్నట్లున్నది.

దానిని పొందుటకు అనుదినము దేవుడు మనకు అవకాశములు కల్పించుచు యున్నారు. మనం వినయ విధేయతలతో ఆయన గ్రంథమందు వెదకి ఆయనకు లోబడాలి.

దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధాత్మ యను వరము ద్వారా దేవుడు పరిశుద్ధతను మనకు ప్రసాదించుచున్నారు (అపో.కా. 2:38-39). ఈ రీతిగా దేవుడు మనలను పరిశుద్ధులుగా చేయును.

దేవుని ఆజ్ఞలన్నిటి యెడల వినయ విధేయతలు మనం ప్రదర్శించి తేనే దేవుడు మనలను పరిశుద్ధులుగా ఎంచును.

మనకు అనుగ్రహింపబడేది పరిశుద్ధత. గాని దానిని అనుదినం మనము జీవించాలి. అపో. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు. "పరలోకమునుండి పంపబడిన పరిశుద్ధాత్మ వలన మీకు సువార్త ప్రకటించిన వారిద్వారా మీకిప్పుడు తెలుపబడిన సంగతుల విషయమై తమ కొరకు కాదుగాని మీకొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలుపరచబడెను; దేవదూతలు ఈ కార్యములను తొంగి చూడగోరుచున్నారు.

"కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసుక్రీస్తు ప్రత్యక్షమై నప్పుడు మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగి యుండుడి. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని


వ్రాయబడి యున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడి. పక్షపాతము లేకుండ క్రియలను బట్టి ప్రతివానికి తీర్పు తీర్చువాడు తండ్రి అని మీరాయనకు ప్రార్థన చేయుచున్నారు గనుక మీరు పరదేశులై యున్నంత కాలము భయముతో గడుపుడి. పితృపారం పర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టు నట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునైన గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింప బడితిరని మీరెరుగుదురు గదా. ఆయన జగత్తు పునాది వేయబడకమునుపే నియమింప బడెను. గాని తన్ను మృతులలో నుండి లేపి తనకు మహిమనిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము కడవరి కాలములయందు ఆయన ప్రత్యక్ష పరచబడెను" (1 పేతురు 1:1-20).

మన జీవితంలో పరిశుద్ధత, వినయ ములు కలిగి యుండునట్లు ప్రోత్సహించు టకు ఈ మాటలు మనకు వ్రాయబడ్డాయి. అవి నీకున్నాయా? మన మిత్రులకు, కుటుంబమునకు, ఈ లక్షణములు గోచరమవుచున్నాయా? మనం ధరించే దుస్తులలో ఈ లక్షణములు కనబడు చున్నవా?

నీ జీవితంలో పరిశుద్ధత ఎక్కడవున్నది? నీ జీవితంలో వినయం ఎట్లున్నది? వినయం ప్రదర్శించుట నీకు కష్టమయితే చిన్నబిడ్డల జీవితం చూడు. తప్పుచేస్తే వారు ముందే 'సారీ' చెబుతారు. జీవిత విలువలు నేర్చుకొనడానికి ఆసక్తి చూపుతారు. పెద్దవారికంటె పిల్లలు ప్రేమ చూపిస్తారు. ఎక్కువ ప్రేమిస్తారు. సాత్వికులు గనుక తలిదండ్రులకు సమీపముగా ఎల్లవేళలా యుంటారు. వారు సంతోషముతో యుంటారు. భద్రత కలిగి యుంటారు. తమ వినయాన్ని బట్టి చిన్న పిల్లలు ఈ లక్షణమును కలిగియుంటారు. అట్టివారిదే పరలోక రాజ్యమని అందుకొరకే యేసు ప్రభువన్నారు.

మనందరం పసితనపు అమాయ కత్వాన్ని కోల్పోయాము. పెద్దవారమై ఆత్మావలోకనం చేసుకుంటే పరిశుద్ధత యొక్క సౌందర్యము మనలో కానరా కున్నది. అయితే శుభవార్త యేమంటే దేవుడు దానిని మనకియ్య గోరుచున్నారు. మనం ఆయన వలె ఆత్మీయంగా పెరుగుచు యుంటే ఆయన పరిశుద్ధతతో అభివృద్ధి జెందగలము.

-జెఫ్ వీలెండ్



# "బోధకులు రెవరెండ్లని పిలువబడాలి"

## (Preachers should be called Reverend)

*-John Harris*



బోధకులు రెవరెండ్‌లని పిలువబడాలనే దొక అబద్ధ బోధ. అట్లు పిలువబడుట వలన ప్రజలు బోధకుల యందు అమిత విశ్వాసము ప్రకటిస్తారు మరియు అట్టి బోధకుల బోధను ప్రశ్నించడానికి ప్రజలు భయపడ్తారు. వారి బోధలకు బైబిలు నిదర్శనములియ్యాలని ప్రజలు వారి నడుగరు. అయితే మిత్రులారా, అది అట్లుండ కూడదు. 'రెవరెండ్' అనే ఆంగ్ల పదము ఇంగ్లీషు బైబిలు అంతటిలో ఒకే ఒక్కసారి వాడబడినది. ఆ ఒక్కదఫా అది యెహోవా దేవునికి వాడబడినది. "ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింప తగినదని" కీర్తన 41:9లో వ్రాయబడియున్నది. "Holy and Reverend is His name" "యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావమును ఆయనకు ఆరోపించుడి" యని కీర్తన 29:2 చెప్పుచున్నది.

చాలమందికి ఇంకొక సంగతి తెలియదు. అదేమంటే బోధకులను బైబిలు ఎన్నడు పాస్టర్లని పిలుచుట లేదు. సంఘము

యొక్క పాస్టర్ (కాపరి) సంఘపెద్ద అయ్యుండును. ప్రతిస్థానిక సంఘములోను ఒకని కంటే ఎక్కువమంది పెద్దలుందురు. వారు దేవుని మందను సంరక్షించు వారు (అపో.కా. 20:28). దేవుడు తన స్వరక్త మిచ్చి సంపాదించిన సంఘమును కాయుడి యని సంఘ పెద్దలకు (పాస్టర్లకు) అక్కడ చెప్పబడినది. పాస్టర్ అనగా మందను కాయువాడని యర్థము. మందకాపరులు గొర్రెలమందలను పర్యవేక్షించేవారు, సంరక్షించేవారు. ఇదే భావము సంఘ పెద్దల (పాస్టర్ల) విషయంలో వ్యక్త పరచబడినది.

యేసుక్రీస్తు అత్యున్నత బోధకుడే అయినను ఆయన రెవరెండ్ అని ఎన్నడు పిలువ బడలేదు. ఆయన పరిశుద్ధా లయమునకు పరిచారకుడని హెబ్రీ8:2లో చెప్పబడినది.

మత్తయి 23:8లో యేసు తన శిష్యుల నుద్దేశించి మీరందరు సహోదరులని చెప్పారు. 2 కొరింథీ 2:13లో 'సహోదరుడైన తీతు'ను గూర్చి చెప్పబడినది. హెబ్రీ 13:23 మన సహోదరుడైన తిమోతిని గూర్చి చెబుతాది. క్రీస్తు సంఘములో యుండి అనేక సంవత్సరముల మట్టుకు బోధించుచున్న యోహాను 'మీ సహోదరుడను' అని ప్రకటన 1:9లో చెప్పుచున్నాడు. 2 పేతురు 3:15లో మన ప్రియ సహోదరుడైన పౌలును గూర్చి పేతురు చెబుతాడు. 1 కొరింథి 16:12 సహోదరుడైన అపొస్తలులను గూర్చి చెబుతాది. 1 కొరింథి 1:1లో మన సహోదరులైన తిమోతియు' అని చెప్పబడినది. ఫిలిప్పీ 1:14 సహోదరులైన ఎక్కువమందిని గూర్చి చెబుతాది. మిత్రులారా, డినామినేషన్ల బోధకులను సహోదరులని పిలువకూడదు, వారు ప్రభువు నందున్నవారు కాదని ఈ లేఖన భాగములను బట్టి గమనించగలము.

1 థెస్స 3:4లో "మన సహోదరుడును, క్రీస్తు సువార్త విషయములో దేవుని పరిచారకుడునైన తిమోతిని" గూర్చి చెప్పబడినది. సువార్తకులను పరిచారకులని (ministers) పిలుచుట లేఖనార్థమైనదని ఇక్కడ తెలిసికొనుచున్నాము. రోమా 15:16లో పౌలు యేసుక్రీస్తు పరిచారకుడు నైతిని యని తన్ను గూర్చి చెబుతాడు. "అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా" యని 1 కొరింథీ 3:5 చెప్పుచున్నది. ఎఫెసీ 3:7లో పౌలు క్రీస్తు "సువార్తకు పరిచారకుడనైతిని" యని చెబుతాడు. "మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను" అని మత్తయి 20:26లో యేసు బోధించారు. 1 తిమోతి 4:6లో పౌలు తిమోతిని "మంచి పరిచారకుడవై యుందువు" అని హెచ్చరించాడు. "ఆ సువార్త విషయములో నేను ప్రకటించు వాడను గాను అపొస్తలుడనుగాను, బోధకుడను గాను నియమింప బడితినని పౌలు చెప్పాడు (11తిమో 1:11). ఈ హేతువు చేతను వారిని సహోదరులని పిలుచుటకు సిగ్గుపడుట లేదని హెబ్రీ 2:12లో వ్రాయ బడి యున్నది.

వారు తమ దురాశల చొప్పున నడుచుచు, లాభము నిమిత్తము మనుష్య లకు ముఖస్తుతి చేయుదురు. (కొనియాడు దురు)" అని యూదా:16లో వ్రాయబడిన ప్రకారము అనేకులు నేడు చేయుచున్నారు. దేవునికి పక్షపాతము లేదని మనము గుర్తించు కొనాలి (ఎఫెసీ 6:9). యెహో షువ మోషేకు సేవ చేసినందున అతడు మోషే పరిచారకుడని పిలువబడ్డాడు (యెహోషువ 1:1).

బోధకులు గర్విష్టులు కాకూడదు. దీన మనస్కులై యుండుడియని 1 పేతురు 5:6 చెప్పుచున్నది. "ఘనతకు ముందు వినయ ముండునని" సామెతలు 15:33 చెప్పుచు న్నది. "కైసరువి కైసరుకును, దేవునివి దేవునికిని చెల్లించుడని" మత్తయి 22:21 చెప్పుచున్నది. మిత్రులారా, రెవరెండ్ అను నామవాచకము దేవునిదేగాని మానవునిది కాదు.

తమ పాస్టర్‌గారు తప్పేమీ చేయడని కొందరు తలుస్తారు. దేవుని "ప్రవక్తలు బయలు పేరట ప్రవచనములు చెప్పుదురు, నిష్ప్రయోజనమైనవాటిని అనుసరింతురు" అని యిర్మీయా 2:8 చెప్పుచున్నది. నేను ఏదైనా బోధకుని దగ్గరకు వెళ్లి "దేవుడు లోకము నెంతో ప్రేమించెను..." అను వాక్యము ఎక్కడవున్నది యని అడిగితే, యోహాను 3:16 అని తక్షణమే జవాబి స్తాడు. గాని బోధకులు రెవరెండ్లని పిలువ బడాలనే వాక్యము ఎక్కడ వున్నదని అడిగితే అతడు బైబిలు రిఫరెన్సును యేమీ చెప్పలేదు. ఎందువలన? అది బైబిలులో లేనందువలన! "నామాటలు వట్టివని దృష్టాంత పరచు వాడెవడు?" అని యోబువలె వినయముతో అడుగుచున్నాను. సత్యమును అంగీకరించండి.

-జాన్ హేరిస్



# స్త్రీ బోధింప వచ్చునా?

## (Can a Woman Teach?)

*Betty Choate*



స్త్రీ బహిరంగ ప్రదేశములలో బోధింప వచ్చునా? అనే ప్రశ్న వచ్చినపుడు దాని జవాబు కాదు, లేదు కూడదు అని వచ్చును. దేవుని వాక్యము ఈవిధముగ చెప్పుచున్నది. "స్త్రీలు సంఘములో మౌనముగ యుండ వలెను; వారు లోబడి యుండవలసిన వారే గాని, మాటలాడటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు యేమైనను నేర్చుకొనగోరిన యెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను. సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము (1 కొరింథి 14:34-35). స్త్రీ మౌనముగా యుండవలసినదే గాని, ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరికారా? మరియు ఆదాము మోసపరచబడలేదుగాని, స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను". (1 తిమోతి 2:12-14)

మన అనుదిన జీవితములో మన మందరము ప్రతిదినము మనము బోధించు

చునే యుందుము. బోధించుట యనేది బహిరంగ సమాజములలో చెప్పుదాని కంటె కొంత యెక్కువ ప్రాధాన్యతను సంతరించు కొనుచున్నది.

i) ఇతరుల యెడల మన ప్రవర్తన ద్వారా మనము బోధించుదుము. యౌవన స్థుడైన తీతుకు అపొస్తలుడైన పౌలు ఈ విధముగ వ్రాయుచున్నాడు. "దేవుని వాక్యము దూషింపబడ కుండునట్లు, యవ్వన స్త్రీలు తమ భర్తలకులోబడి యుండి తమ భర్తలను, శిశువులను ప్రేమించు వారును, స్వస్థబుద్ధి గలవారును, పవిత్రు లును, ఇంటఉండి పనిచేసుకొను వారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయు వారునై యుండవలెననియు బోధించుము" (తీతు 2:5). యౌవ్వనస్థులైన విధవరాండ్రను గూర్చి తిమోతికి ఈ విధంగ వ్రాయు చున్నాడు. "కాబట్టి యౌవ్వన స్త్రీలు వివాహము చేసికొని, పిల్లలను కని, గృహ పరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమీయకుండవలెనని కోరుచు న్నాను" (1 తిమోతి 5:14). దీనిని బట్టి మన మందరము మంచి విషయము లను గాని, లేక దేవునికి, ఆయన ప్రజలైన వారికిని అవమానకరమైన, లేక నిందతో కూడిన మాటనుగాని బోధించుచునే యుందుము. ఈ విధముగ మనము యితరుల మధ్య జీవించు చుందుము.

ii) స్త్రీలు నిరంతరము ఇంటిలో బోధించుచునే యుంటారు. కొంతమంది క్రైస్తవ స్త్రీలు అన్యులకు వివాహము చేయబడుదురు. పేతురు కొన్ని సలహాలు వ్రాయుచున్నాడు. "అటువంటి స్త్రీలారా, మీరు మీ స్వంత పురుషులకు లోబడి యుండుడి. అందువలన వారిలో యెవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తనను చూచి, వాక్యము లేకుండనే తమ భార్యల నడవడి వలన రాబట్ట బడవచ్చును (1 పేతురు 3:11).

భార్య క్రైస్తవురాలై యుండి, భర్త అన్యుడయినచో తన భార్య యొక్క విశ్వాస జీవితమును బట్టియే వాని రక్షణ ఆధారపడి యుండును. అయితే ఆమె తన విశ్వాస జీవితము నందు వెనుకబడి యుండి ఆరాధనలకు క్రమముగ వెళ్లక, తన అనుదిన ఆత్మీయాభివృద్ధిని వూర్చి నిర్లక్ష్యము వహించునట్లు ఇతరులను బోధింపక యుండినచో ఆమె తన భర్తకు ఒక అడ్డు బండగా యుండును. ఆమె తన ప్రవర్తన ద్వారా, సువార్త విషయములో తన భర్తకు గ్రుడ్డితనము కలుగ జేయును.

అయితే ఆమె ప్రేమ, గౌరవములలో దేవునిని తన జీవితము లోనికి ఆహ్వానిం చిన యెడల ఆమె పవిత్ర ప్రవర్తనను బట్టి ఆమె భర్త, బిడ్డలు కూడ నేర్చుకొనెదరు.

iii) విశ్వాస జీవితమును నేర్చుకొనుట యందు బిడ్డలకు యింటియందే తల్లి బోధించును, నీయందున్న మిక్కుటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, నా

పితురాచార ప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవుని యెడల కృతజ్ఞుడనై యున్నాను. ఆ వాక్యము మొదట నీఅవ్వ అయిన లోయిలోను, నీతల్లియైన యూనీకేలోను నివసించెను; అది నీయందు సహవసించుచున్నదని నేను రూఢిగా నమ్ముచున్నాను (2 తిమోతి 1:5). తిమోతి యొక్క తండ్రి అన్యుడు. క్రొత్త నిబంధన విశ్వాసమున కాధారమైన పాత నిబంధనలోని విషయములు వానికేమియు తెలియవు. తిమోతి తన అవ్వనుండియు, తల్లినుండియు ఆవిషయము లన్నింటిని బాల్యమందే నేర్చుకొనెను. తన అవ్వయు, తల్లియు బహుజాగ్రత్తతో తిమోతికి వారు చిన్నబిడ్డగ యున్నపుడే నేర్పిరి. తరుణము దొరకినప్పుడెల్లను వారి ప్రవర్తన ద్వారా యింటిలోనే వారు దేవుని వాక్యమును బోధించుటకు స్వేచ్ఛా పరులై యున్నారని పై ఉదహరింపబడిన దానిని బట్టి తెలియుచున్నది. అయితే తన కుటుంబ సభ్యులు కాని వారికి స్త్రీ బోధింప వచ్చునా?

iv) పౌలు ఏథెన్సు నుండి బయలుదేరి కొరింథునకు వచ్చి పొంతు వంశీయుడైన అకుల అను ఒక యూదుని, అతని భార్య అయిన ప్రిస్కిల్లను కనుగొని వారి యొద్దకు వెళ్లెను. వారు వృత్తికి డేరాలు కుట్టువారు. పౌలును అదే వృత్తిగలవాడు గనుక వారితో కాపురముండెను. వారు కలసి పనిచేయు చుండిరి. ప్రిస్కిల్ల, ఆకులలు మందుగనే అనగా అప్పటికే క్రైస్తవులయి యుండిరో లేక పౌలు ద్వారా వారు క్రైస్తవులుగ మార్చబడిరో ఆ విషయములు గ్రంథములో వ్రాయబడి యుండలేదు. పౌలు కొరింథును విడిచి వెళ్లుచున్నపుడు వీరు ఎఫెసు వరకు పౌలుతో కూడ వెళ్లిరి. అచ్చటవారు విద్వాంసుడును, లేఖనముల యందు ప్రవీణుడైన అపొల్లో అను యూదుని కనుగొనిరి. ఈ విషయ ములను (అ.కా 18:2, 24, 25, 26) మనము చూడగలము. వారు అపొల్లో మాటలు వినినప్పుడు అతని చేర్చుకొని దేవుని వాక్యము మరి పూర్తిగా అతనికి విషద పరచిరి (26వ). ఈ వాక్యములను బట్టి చూచినట్లయిన అపొల్లోకు ప్రిస్కిల్ల అకుల యిరువురును కలసి అతనికి బోధించినట్లు తెలియుచున్నది. ఈ బోధన ఆరాధన కుయోగించు సునగోగులో గాని, సమాజ మందిరములోగాని జరిగి యుండక పోవచ్చును. కనుక యిది బహిరంగ బోధన లోనిక రాదు. వానికి వారి యింటి దగ్గరనే బోధించినట్లు వాక్యము ద్వారా గ్రహించ గలము. స్త్రీలు కూడ బోధనలో పాలు పొందుటకు వీలుగా చాలమంది యిండ్లలో బైబిల్ తరగతులు జరుగుచున్నవి. అట్టి సమయములలో బోధించు స్త్రీ క్రైస్తవ స్త్రీ వలె ప్రేమతో, మృదువుగా బోధించవలెను.

v) అనేక ముద్రణా యంత్రాంగము లుండి అనేకములైన పుస్తకములు ముద్రింప బడుచున్న ఈ దినములలో స్త్రీతో వ్రాయబడిన పుస్తకముగాని, ఒక ప్రత్యేక విషయము గాని పురుషుడు చదువుట పొరబాటా? అను ప్రశ్న కొన్నిసార్లు

లేవనెత్తబడును. ఇది ఒక గృహములో జరిగే బైబిల్ కూడికలో స్త్రీ బోధించుటకు సమానము. దీనికిని, బహిరంగ బోధన కును సంబంధము లేదు. పురుషుడు స్వేచ్ఛాపరుడై తనకిష్టమైతే చదువవచ్చు, లేదా మానవచ్చు. తన నాయకత్వమునకు యెట్టి విధమైన ఒత్తిడిలేదు.

VI) స్త్రీ, బహిరంగముగా బోధించిన దాఖలాలేమైన గలవా! వృద్ధస్త్రీలను గూర్చి పౌలు తిమోతి కిచ్చుచున్నటు వంటి సలహాలు "వృద్ధ స్త్రీలు కొండెకత్తెలును, మిగుల మధ్యపానాసక్తులునై యుండక ప్రవర్తన యందు భయభక్తులు గలవారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యౌవ్వన స్త్రీలు తమ భర్తలకులోబడి యుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును, పవిత్రు లును, ఇంట ఉండి పనిచేసుకొను వారును, మంచివారునై యుండవలె ననియు బోధించుము" (తీతు 2:3-5). దీనిని బట్టి స్త్రీలు యితర స్త్రీలకు బోధింపవలెనని చెప్పబడుటయే గాక ఆజ్ఞాపింపబడు చున్నారు. ఆ స్త్రీలు తమ బిడ్డలకు బోధించ వలెను. పురుషులు హాజరుకాని స్థలము లలో అనగా సెమినార్సులోను, వర్కుషాపుల లోను, చిన్న కూడికలలోగాని, పెద్ద కూడికలలోగాని వారు బోధింపవచ్చును.

VII) స్త్రీలచే యేర్పాటు చేయబడిన కొన్ని చిన్న సంఘములు కూడగలవు. అట్టి పరిస్థితులలో వారు చేయవలసిన పని యేమిటి? వారి సంఘములో పురుషుడు లేనందున వారు ఆరాధనను మానుకొన వలెనా? లేదు. సంఘములోని వారందరు స్త్రీలే అయియుంటే వారు క్రైస్తవుడైన పురుషుడు అచ్చట లేనంత వరకు వారు ఆరాధనలను వారే నడుపుకొన బాధ్యులై యున్నారు.

స్త్రీ బోధింప వచ్చునా అను దానికి సమాధానము దొరికినది. మరియొక ప్రశ్న నాయకత్వమును గూర్చినది. పురుషులు కూడ కూడి యుండు బహిరంగ సమావేశ ములో స్త్రీ బోధింపకూడదు. పురుషులు కూడ హాజరగు బహిరంగ కూడికలలో క్రైస్తవులైన పురుషులే ఆరాధన విషయమైన పనులన్నిటి యందును పురుషులే నాయ కత్వము వహించి, బోధించ వలెను. ఇది దేవుని ద్వారా వారికీయబడిన బాధ్యత. అట్లు కాక విద్యాధికురాలైన స్త్రీ ఉన్నదని ఆమెను పిలిచి ఆ బాధ్యత స్త్రీకి అప్పగించిన యెడల ఆ పురుషుడు దేవునికి అవిధేయు డగును.

బిడ్డలకు, ఇతరస్త్రీలకు, అవిశ్వాసులకు బోధించుటయనేది చాల గొప్ప విషయము. సమయము కూడ గడచిపోవును. స్త్రీలు ఆపనిని బాగుగా నిర్వర్తించగలిగిన యెడల అనేకమంది దేవునితో నిత్యజీవములో కలసి జీవించగలరు. నశించి పోవువారెవరు? స్త్రీలు యేమి చేయలేరు అను అంశముపై చర్చలు, చమత్కారములు మాని వారు యేమి చేయగలరు అనుదాని గూర్చిన ఆలోచన కలిగియుందము.

–బెట్టీ ఫోట్

# నేడు అద్భుత స్వస్థతలు జరుగు చున్నవా?
## (Are miracles of Healing done Today?)

మొదటి శతాబ్ధములో అద్భుత స్వస్థతలు యదార్థము. నేడు 'భక్తుల' ద్వారా యదార్థముగా జరిగే అద్భుత స్వస్థతలు యేమీ లేవు. యేసు ప్రభువు నిజముగా దేవుని కుమారుడని మనము నమ్మునట్లును అపొస్తలులు కూడ దేవుని యధికారము పొందిన వారని నిర్ధారించుటకును దేవుడు వారికి అద్భుత వరములననుగ్రహించెను (యోహాను 20:30-31; మార్కు 16:20). పరిశుద్ధాత్మావేశము వలన అపొస్తలులు దేవుని చిత్తమును పరిపూర్ణముగా మనకు రికార్డు చేసి యిచ్చిరి (1 కొరింథీ 2:12-13). అపొస్తలులకును, వారు చేతులుంచిన వారికిని అద్భుతములు చేసే శక్తి ఈయ బడెను (అపో.కా. 2:4; 8:17). అందరికీ ఈ అద్భుత వరములు ఇయ్యబడలేదు (అపో.కా. 8:18-19).

క్రొత్త నిబంధన సంపూర్తిగా వ్రాయబడినప్పుడు అద్భుతములు నిలచిపోయెను. 1 కొరింథీ 12, 13 అధ్యాయములు ఈ అద్బుత వరములను గూర్చి తెలియ జేస్తాయి. అవి తాత్కాలికమైనవని అవి తెలియజేస్తాయి. పూర్ణమైనది వచ్చినపుడు పూర్ణము కానిది నిరర్థకమగును" (1 కొరింథీ 13:10). 'పూర్ణము కానిది' ఈ యద్భుత వరములు. 'పూర్ణమైనది' క్రొత్త నిబంధన (యాకోబు 1:25, 2తిమో 3:16-17). బైబిలు క్రీ॥శ 100వ సంవత్సరము లోపు సంపూర్తి చేయబడెను. తదుపరి అద్భుతములు నిలిచిపోయెను. చారిత్రాత్మకముగా దీనిని నిర్ధారించ వచ్చును. దేవుని వాక్యమును బయలు పరచి దానిని స్థిరపరచుటకు అద్భుతములు అవసరమాయెను. క్రొత్త నిబంధన ఇయ్య బడి, స్థిరపరచబడినప్పుడు రికార్డుచేయ బడినప్పుడు అద్భుతములు అవుసరత యిక లేకపోయెను.

క్రీస్తు కాలములోను, అపొస్తలుల కాలములోను అద్భుతములు యదార్థముగా జరిగినవి. వారి శత్రువులు సయితము అవి నిజముగా జరిగెనని అంగీకరించిరి (అపో.కా. 4:14-16).

యేసుక్రీస్తును, ఆయన అపొస్తలులును వారి యొద్దకు వచ్చిన వివిధ రోగుల నందరిని అద్భుతముగా స్వస్థపరచిరి (అపో.కా. 5:16). నేటి 'స్వస్థతవరముగల భక్తులు' ఎవరినీ బాగుచేయడంలేదు, సరిగదా ఆరోగులు పదేపదే వారి యొద్దకు స్వస్థత కొరకు వస్తు యుంటారు.

నేటి 'ఆధునికభక్తులు' వారి యొద్ద స్వస్థతనొందని వారిలో తగినంత విశ్వాసము లేదని ఆ రోగులనే నిందింతురు. క్రొత్త నిబంధన కాలములో అద్భుత రీతిగ స్వస్థతనొందిన వారిలో 36 సందర్భములలో మాత్రమే వారికి విశ్వాసమున్నట్లు గమనించగలము.

బైబిలులో రోగులు తక్షణమే బాగుపడిరి. నేడైతే ఈ భక్తులు తమయొద్దకు వచ్చిన రోగులు స్వస్థత నొందుటకు తమ తమ యిండ్లకు పంపించుదురు.

బైబిలులో జరిగిన అద్భుతములు వాక్యమును స్థిరపరచుటకు జరిగించబడెను. అవి కేవలము స్వస్థత కొరకే జరిగించబడలేదు. పౌలు, తిమోతి, త్రోఫిములు కూడ రోగులే, అయినను వారి కొరకు అద్భుతము జరిగించబడలేదు (2 కొరింథీ 12:7-10; I తిమో 5:23, 2 తిమో 4:20).

స్వస్థత నొంద గోరినవారి నుండి అపొస్తలులు ఎన్నడు ధనము నాశించలేదు. నేటిభక్తులు చేసేదంతా ధనార్జన కొరకే.

అపొస్తలులు మూగవారిని, గ్రుడ్డివారిని, కుష్ఠురోగులను, అవిటివారిని, పక్షవాయువు గలవారిని తక్షణమే బాగుచేసిరి. వారు దయ్యములను వెళ్ళగొట్టిరి, చనిపోయిన వారిని బ్రదికించిరి. ఇట్టివేమీ నేటి 'స్వస్థత భక్తులు' చేయరు, చేయలేరు.

కొందరు రోగులు వీరి దగ్గరకు వెళ్ళుట వలన స్వస్థత పడుదురు. అది అభక్తుల ప్రభావము యేమీకాదు. మనకు సంభవించే రోగములు, బాధలు కాలాన్ని బట్టి నయమగును. దేవుడు మన శరీరాన్ని అట్లు చేశారు. స్వల్ప నొప్పులు, రోగములు వాటికవే ప్రకృతి సహజముగా నయమవుతాయి సరిగదా మనకు సంభవించే వ్యాధి బాధలు 85 శాతం మానసికమైనవే, అంటే మానసిక ఆందోళనవలన, ఒత్తిడి వలన సంభవించినట్టివే. అట్టి సందర్భములో ఈ 'అద్భుతవైద్యుడు' ఆరోగిని దేవుడు స్వస్థతపరిచాడని నమ్మించగలిగితే, దానిని బట్టి ఆ రోగి బాగుపడినట్లు భావిస్తాడు. అందువలననే "Power of mind over matter" అనే మాటను మీరు వినియేయుంటారు.

మానసిక ఆరోగ్యము కొరకు విశ్వాసము, పట్టుదల అత్యవసరము, అందువలన రోగియైన వాని మానసిక స్థితి కుదుట పడుటవలన అతడు బాగుపడవచ్చును. అయితే అది అద్భుతము కాదు. సైకియాట్రిస్టులు, హిప్నోటిస్టులు, కౌన్సిలర్లు రోజూ చేసే పనే యిది. వారేమీ స్వస్థతా వరము గల వారమని ప్రకటించుకోరు. స్వస్థత వరము గలవారమని చెప్పుకొనే వారందరు మోసగాళ్లుకాదు. వారు సత్య వాక్యమును సరిగ గ్రహించక అపవాది చేత మోసగించబడినవారు (2 థెస్స 2:11-12).

-జాన్ వాడే

# దేవునితో వాదించకు

## Don't Argue with God

*-Clem Thurman*

నయమాను తన భయంకరమైన కుష్ట రోగము నుండి స్వస్థత నొందుటకు ప్రయత్నించు చుండగా, ప్రవక్త ద్వారా ఆదేశింపబడెను. (II రాజులు 5వ. అధ్యా) కాని సిరియా దేశములో ప్రధానమైన స్థాయిలో ఉన్న నయమాను ఈనాడు చాలా మంది వలె గర్వించి అయిష్టతను ప్రదర్శించాడు. "దమస్కునదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటే శ్రేష్టమయినవి కావా? వాటిలో స్నానము చేసి శుద్ధి నొందలేనా? అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్ళిపోయెను (5:12) స్వస్థత కలుగునని తలంచాడు (II రాజు 5:11) కాని సులభ పద్ధతిలో ఏడుమార్లు యోర్దానులో మునుగుమని ఆదేశించబడ్డాడు. నయమాను అవమానముగా తలంచాడు. అతనికి దేవుని యొక్క సంకల్పము ఇష్టము లేదు.

అలాగే నయమాను వంటి మనస్సు కల్గిన వారు నేడు బాప్తీస్మము యొక్క అవసరతను గూర్చి దేవుని ప్రశ్నిస్తాయున్నారు. (అపొ. 2:38, 22:16, రోమా 6:3,4) మొ॥గు లేఖన భాగాలలో చెప్పబడిన రీతిగా బాప్తీస్మమనునది పాప క్షమాపణ కొరకు, క్రీస్తుతో కూడా చనిపోయి, ఆయన రక్తములో కడుగబడుట అని తెలియజేయు చున్నది. దేవుడు లేఖనములలో సులువుగా చెప్పినను చాలామంది దానిని అంగీకరించుట లేదు. "నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16). కాని చాలామంది నయమానువలె దృశ్యమైన వాటి కొరకు కోరుచున్నారు. -అవి పరిశుద్ధాత్మ నింపుదల ఉండాలని, అంతరాత్మ ప్రబోధము చేయాలని అపుడు రక్షింపబడతాము అని అనుకొనుచున్నారు. నయమాను వలె దేవుడు ఇచ్చే రక్షణను అంగీకరించక దేవునితో వాదులాడుటకు మొదలుపెట్టుచున్నారు. దేవుని యందు విశ్వాసముంచుటకు బదులుగా వారు దేవుని సంకల్పాన్ని లేక ప్రణాళికను ప్రశ్నించు చున్నారు.

కొందరు సంఘము విషయములో కూడా నయమాను యొక్క స్వభావాన్ని కల్గియుంటున్నారు. మన అందరికి తెలిసిన విధముగా క్రీస్తు తన ఒకే ఒక సంఘమును కట్టుదునని, సంఘము ఆయన వధువు అని లేఖనములలో చెప్పెను. సంఘము క్రీస్తు శరీరము. రక్షించబడినవారు ప్రతీవారు దినదినము దానిలో చేర్చబడుదురు (మత్తయి 16:18 ఎఫెసీ 5:31, కొలస్సీ 1:18 అపో 2:47). కాని కొందరు క్రీస్తు

**నష్టము:** అంతకంటే తక్కువ దేదిపోయినా నష్టమే. గాని ఒకడు ఈలోకమునంతయు సంపాదించుకొని తన ప్రాణమును పొగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనం? రుచిగల ఆహార పదార్థములను భుజించు టకు కావలసినంత ధనము కలిగి యున్నా వాటిని తినుటకు ఆరోగ్యము లేకపోతే యేమి ప్రయోజనము? గొప్ప విలువైన కారును కొనుగోలు చేసి దానిలో ప్రయాణం చేయలేకపోతే యేమి ప్రయో జనము? గాని వీటన్నిటికంటే కావలసి నంత ధనాన్ని సమకూర్చుకొని ఒకడు తన ఆత్మను పొగొట్టుకంటే, అది అన్నిటికన్నా ఘోర నష్టము.

ఆత్మ నాశనమయితే అది రెండు విధములైన నష్టము. తదనంతరము పరలోకము నష్టపోవుట (ప్రక 21:27), ఇప్పుడు ఇహలోక మందు అనేక ఆశీర్వాదములు నష్టపోవును. తన ఆత్మను పొగొట్టుకొనినవాడు ఈ లోకంలో అనేక ఆత్మీయాశీర్వాదములను కోల్పోవును, గొప్ప సంతోషము కోల్పోవును (అపొ.కా. 8:39, కీర్తన 144:15), మనోహరమైన పలుకుబడి కోల్పోవును (ప్రక 14:13), క్రైస్తవులు సహవాసము కోల్పోవును (ఫిలిప్పీ 1:5) క్రీస్తు వలె యుండే భాగ్యము కోల్పోవును (ఫిలి 1:21), యిట్టి నష్టములను పూడ్చగలిగేది యేదీ లేదు.

మనుష్యుని ఆత్మయొక్క విలువ దేవుని ప్రేమలో కనబడుచున్నది (రోమా 5:8). క్రీస్తు దాని కొరకు చనిపోయారు (1 కొరి 15:3). ఆత్మకొరకు యేసు పరలోకాన్ని సిద్ధపరచుచున్నారు (1 యోహా 14:1-4)

ఆత్మ నిత్యము వుండునది, "భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమై పోయినను, చేతిపనికాక దేవుని చేత కట్టబడి నదియు నిత్యమైనదియునైన నివాసము పరలోక మందు మనకున్నదని యెరుగుదుము" (2 కొరింథీ 5:11). "మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరలపోవును" (ప్రసంగి 12:7).

ఈ భూమిపై నీ జీవితం అంతమయ్యే సరికి నీ ఆత్మ ఎక్కడికి పోవును?

**లీరోయ్ బ్రౌన్లో**



తీరిక లేక పనిచేస్తారు. గృహ వ్యవహారాల్లో తీరిక లేక బైబిలు చదువరు, ఆరాధనకు వెళ్ళరు, దేవుని సేవ చేయరు. వారు మార్తవలె విస్తారమైన పనులు పెట్టుకొంటారు. మరియ వలె కొందరు మాత్రమే యుంటారు. "మరియ ఉత్తమ మైన దానిని ఏర్పరచుకొనెను. అది ఆమె యొద్ద నుండి తీసి వేయబడదు" (లూకా 10:42). పరిశుద్ధునిగా యుండుటకు సమయము వెచ్చించు.

2) దుష్టసాంగత్యము. సాంగత్యము యొక్క ప్రభావమునుండి మనము తొలగి పోలేము ( 1 కొరింథీ 15:33). "పులిసిన పిండి కొంచమైనను ముద్దంతయు పులి జేయునని మీరెరుగరా?"( 1కొరింథీ 5:6). నీవు మేకలతో సహవాసము చేస్తే వాటివలె కంపుకొట్టుట తథ్యము.

3) అబద్ధ బోధ: మానవుని ఆరాధన అబద్ధ బోధవలన వ్యర్థమగును. (మత్త 15:9). యితర సువార్త ఏదయినను మనలను శాపముకు గురిచేయును (గలతీ 1:8,9). అబద్ధ బోధలను ప్రోత్సహించుటే అపవాది యొక్క రహస్య ఎజెండా.

4) పాప జీవితము (యోహాను 3:19). అల్పకాల ముందు పాపభోగమును గూర్చి బైబిలు చెబుతుంది (హెబ్రీ 11:25). పాపభోగము అమితానందమే గాని అది క్షణభంగురమే. అనేకులు తాత్కాలిక భోగము కొరకు పాపములో పడుచున్నారు.

5) సుఖజీవితము: దేవుని సేవ చేయాలంటే మనం కొంత వెచ్చించాలి. "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడింపవలెను" అని యేసు చెప్పెను (మత్త 16:24). గాని అనేకులకు యిది ఇష్టముండదు. మనం గొప్ప సుఖయుగంలో జీవించు చున్నాము. కష్టపడి జీవించుట మరచిపోయాము.

**మనుష్యుడు సమస్తాన్ని కలిగి యుండ లేడు:** అతడొక దాన్ని సంపాదిస్తే ఇంకొక దాన్ని పోగొట్టుకొంటాడు. యిట్టి మార్పుల నుండి తప్పించుకోలేము. ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా యేమివి ఇయ్యగలడు? అని యేసు అడిగారు (మత్త 8:37). మనుష్యుడు ఇప్పుడు పాపములో జీవించి తదుపరి పరలోకమును పొందలేడు (కీర్తన 1:4,5). అతడు శరీరానుసారముగా విత్తి నిత్యజీవమును కోయలేడు. "తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంటకోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును" (గలతీ 6:8). పాపము కావాలంటే పరలోకమును త్యాగం చేయాలి. పరలోకం కావాలంటే పాపాన్ని త్యజించాలి. మనుష్యుడు ఈ రెండూ కలిగి యుండ లేడు.

జ్ఞానియైన వాడు తనకు కలిగిన దంతయు అమ్మి పరలోకమును సంపాదించుకొన జూచును (మత్త 13:45, 46).

**మనుష్యుని ఆత్మ పొగొట్టుకుంటే ఘోర**

# ఒకడు సర్వలోకమును సంపాదించు కొని.....?

## (What shall it profit a man, if he gains the whole world?)

*Leroy Brownlow*

ఒకడు సర్వలోకమును సంపాదించు కొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము? మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలడు? (మార్కు 8:36) అని యేసు ప్రభువు ప్రశ్నించారు.

**1. ప్రతివాడు సంపాదించు కొనడానికి, లాభము పొందడానికి ఆసక్తి కలిగిన వాడే.** దేనినైనా పోగొట్టుకొనుట మానవునికి ఇష్టముండదు. అనేకులు ఇహసంబంధమైన లాభాలను పొందడానికి ఆసక్తి కలిగి యుండుట చాల విచారము. లాభనష్టాలను గూర్చియే ఎక్కువ సమయం ప్రజలు వెచ్చించుదురు. యిది ముఖ్యంగా ఆందోళన కరము.

**అనేక సంగతుల విలువ ఊగిసలాడును** బంగారము, భూమి మొదలగు వాటి విలువలు పెరుగుతాయి. స్టాకుల విషయం వాటి విలువలు పెరుగుతాయి, తరుగు తాయి. స్టాకుల విషయం కూడ అంతే. డబ్బు సంగతి ఇక చెప్ప నక్కర్లేదు. గాని ఒకని ఆత్మయొక్క విలువ మాత్రం నిన్న, నేడు, నిరంతరం ఒకే లాగుండును.

ఒకని ఆత్మను, లేక ప్రాణాన్ని మనం కంటితో చూడలేనంత మాత్రమున దాని విలువ తగ్గిపోదు. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు" (2కొరింథీ 4:18). సంతోషము, దుఃఖము, బాధ, విద్యుచ్ఛక్తి మొదలైనవి అదృశ్యములు. గాని వాటి రుజువుల వలన దృశ్యముల వలె అవి వాస్తవములు.

**2. ఈ ప్రశ్నను బట్టి ఒకడు తన ఆత్మను పోగొట్టుకొనగలడని రుజువగు చున్నది.**

ఈ లోకస్థులలో అనేకమంది యొక్క గతి అంతే (మత్తయి 7:13-14). ఆత్మను నశింపజేయుశక్తి పాపమునకున్నది (మత్త 8:34), ఒకని ఆత్మనశించితే, అది ఆవ్యక్తి యొక్క స్వంత నిర్ణయమే దానికి కారణం (అపొ.కా. 13:46).

**మనుష్యుడు తన ఆత్మకు బదులుగా వేరొకదానిని కాంక్షించే ప్రమాదమున్నది:**

ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా యేమీ ఇయ్యగలడు? అని యేసు ప్రశ్నించారు (మార్కు 8:37). ఇట్టి ప్రమాదమును గూర్చి యేసు తరుచు హెచ్చరించారు (మార్కు 10:28). తమ ప్రాణమునకు ప్రతిగా మనుష్యులు ఇచ్చే కొన్ని సంగతులు దిగువ నీయబడినవి. అనుదిన చర్యల కొరకు విపరీతమైన ఆసక్తి, తీరిక లేదు! కొందరు జీవనోపాధి కొరకు

అర్పింపబడే బలులు పాపములను తీసి వేయలేకపోయెను. వారిని పరిపూర్ణులుగా చేయలేకపోయెను.

ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము.

**2.** కొలస్స 1:19-20

తండ్రియైన దేవునితో యేసుక్రీస్తులో మాత్రమే సమాధానపడగలము.

అది యోహాను ద్వారా గాని, ఏదో ఒక మానవుని ద్వారాగాని సాధ్యమా?

**3.** హెబ్రీ 2:17

నమ్మకము గల ప్రధాన యాజకు డెవరు? యేసుక్రీస్తా? లేక పోపా? యేసుక్రీస్తు ప్రజల పాపములకు పరి హారము కలుగ జేయును. అవునా? కాదా?

**4.** ఎఫెసీ 1:3-7

సమస్తాత్మీయాశీర్వాదములు క్రీస్తు నందున్నవి. అవునా? క్రీస్తు నందున్న ఆత్మీయాశీర్వాదములలో మూడింటిని పేర్కొనుము.

**5.** 2 కొరింథీ 5:21

ఏపాపము ఎరుగని వాడెవరు? దావీదు, పోపు, క్రీస్తు మన నిమిత్తము పాపమయిన వారెవరు? క్రీస్తు, మోషే.

**6.** హెబ్రీ 5:8-9

తాను పొందిన శ్రమల ద్వారా ఎవరు విధేయత నేర్చుకొన్నారు? యేసు క్రీస్తు ఎవరికి నిత్య రక్షణకు కారకుడు!

**7.** యోహాను 8:32-34

మానవుని స్వతంత్రుని చేయునదేమి? సత్యమనగా నేమి? యోహాను 17:17 చదువుము.

**8.** రోమా 6:16-18

రోమాలోని క్రైస్తవులు ఎవరికి/దేనికి దాసులు? వారు దేనికి లోబడుటద్వారా స్వతంత్రులయ్యారు?

**9.** 1 కొరింథీ 15:1-4

కొరింథీయులకు ఎవరు సువార్త చెప్పారు?

సువార్తలో యున్న వాస్తవములు ఏమి?

**10.** రోమా 6:3-7

ఒకడు క్రీస్తులో ఎట్లు ప్రవేశించును?

యేసు క్రీస్తు ఎన్నో దినమున తిరిగి లేచెను?

**11.** రోమా 6:23

పాపము వలన వచ్చు జీతము....

దేవుని కృపావరమేమిటి?

**12.** తిమోతి 1:10

మరణమును నిరర్ధకము చేసి జీవమును అక్షయతను వెలుగులోనికి తెచ్చిన దెవరు?

యేసుకు విధేయులైన వారికి యేమి వాగ్దానము చేయబడెను?

**13.** మత్తయి 7:21-23

పరలోక రాజ్యములో ఎవరు ప్రవేశింతురు?

అబద్ధ బోధకులకు ఆనాడు ప్రభువు యేమి చెప్పును?

నీవు యేసుక్రీస్తులో నీ పాపములు కడుగు కొంటివా?

**-లోయ్ మిచ్చెల్**

# పాపముకు విరుగుడు-యేసు క్రీస్తు

## (Answer to Sin, Jesus Christ)

*-Loy Mitchell*



**పరిచయము:**

-అందరును పాపము చేసారు

-దేవుని ఆజ్ఞను అతిక్రమించడం పాపం లేదా మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయక పోవడం పాపము.

-పాపము వినాశకరమైనది. అది మానవుని దేవుని నుండి వేరుచేయును. అపవాదికి, మరణమునకు దాసత్వము చేయుటకు మనలను నడిపించును.

-పాపములోబడి మరణించువారు నిత్య నరకములో నశింతురు

(యోహాను 8:24; మత్తయి 25:41).

**దిగువ లేఖనములను పఠించి జవాబీయుము:**

**1.** హెబ్రీ 10:1-4


మోషే ధర్మ శాస్త్ర ప్రకారము

కొనిన భర్త ఆమెకొరకు అతని ప్రాణమును సయితము అర్పించును. భార్యకూడ తన భర్త కొరకు అట్లేచేయును (1 యోహాను 3:16; రోమా 5:7), అత్యంత త్యాగము చేయుట మట్టుకు సిద్ధపడిన వ్యక్తి తన భార్య కొరకు లేదా భర్తకొరకు స్వల్ప విషయములలో తప్పక త్యాగము చేయవీలగును. తద్వారా వారిద్దరు దేవునికి మరింత దగ్గరగా చేరుకొందురు. యాకోబు రాహేలును ఎంత ప్రేమించాడంటే ఆమె కొరకు 14 సంవత్సరములు లాబానుకు కొలువు చేసాడు.

**నిజమైన ప్రేమ పట్టు విడువదు:** అది ఎంత దూరమైనా పయనించును. ప్రేమ వలన పరిష్కారము లభించును. "ప్రేమ అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును" ( 1 కొరింథీ 13:8). అది విడిచిపెట్టి వెళ్ళిపోదు (మత్తయి 19:6-9; రోమా 7:2). పక్ష వాయువుగల రోగియొక్క నలుగురు మిత్రులు ప్రేమ వలన అతడు స్వస్థత పడుటకు మార్గమును కనుగొన్నారు. నిజమైన ప్రేమ సృజనాత్మకమైనది. వారు ఇంటిపై కప్పును విప్పి అతని మంచమును యేసు వున్నా చోటుకు దింపారు (మార్కు 2:4). అవిశ్వాసియైన భార్యగాని భర్తగాని విశ్వాసి అయ్యేవరకు నిజమైన ప్రేమ ప్రయత్నిస్తాది. నిజమైన ప్రేమ క్రైస్తవ పందెములో వెనుకంజ వేయదు, అపవాదితో చేయు పోరాటములో వెనుకంజ వేయదు (1కొరింథీ 9:24-27).

**నిజమైన ప్రేమ అనేక సంగతులను ఆకళించుకొనును:** తనలో ఇముడ్చుకొనును. పౌలు కళంకమైనను, మచ్చయైనను, ముడతయైనను లేని ప్రేమను గూర్చి చెబుతాడు (ఎఫెసీ 5:27). ఉతికి ఇస్త్రీ చేయబడిన వస్త్రము కళంకము, ముడత లేక ఎట్లుండునో వివాహితులైన దంపతులు అట్లు జీవిస్తూ పరలోకము వైపు పయనించాలి. మరల వయసు మీరిన కొలది ముడతలు మచ్చలు కలిగినను వీటన్నిటిని అధిగమించి ప్రేమ పయనించును. ఒకరి పొరబాట్లను మరొకరు కప్పి పుంచుకొందురు (కీర్తన 19:12). ప్రేమ అనేక పాపములను కప్పును (1పేతురు 4:8).

దేవుని మహాదినపురాకడ కొరకు సిద్ధపడునట్లు దేవుడు కుటుంబముల నిచ్చారు. దేవుని ఆ మహా గొప్పదినమును ప్రపంచమంతా వీక్షించును. నీవు, నీ జీవిత భాగస్వామి సిద్ధముగా యున్నారా? (మత్త 25: 31-33).



# నిజమైన ప్రేమ
## (True Love)



బైబిలు ఒక ప్రేమ గ్రంథమై యున్నది. వివాహితులైన దంపతులు ఒండొరులను ప్రేమించుదురని, కలసి సంతోషముగా యుందురని అది చెప్పుచున్నది (ప్రసంగి 9:9). ఇస్సాకు రిబ్కాను ప్రేమించెను. ఆమె అతనికి సంతోషమునిచ్చెను (ఆదికా 24:67). హిత్తీయుడైన ఊరియా తన భార్యయైన బెత్షెబాను ప్రేమించి, ఆదరించెను. (2 సమూ 12:3). సొలొమోను భార్య అతనికి అందమైన లేడివలె యుండెను. అతడామెను ప్రేమించెను. (సామె 5:19). నిజమైన ప్రేమ లక్షణములను బైబిలు ఇట్లు తెలియజేయుచున్నది.

**నిజమైన ప్రేమ త్యాగ పూరితమైనది:** ఎంతైనా త్యాగము చేయుటనేది సంశయించదు. "నేను నా భార్యను చాల ఎక్కువగా ప్రేమించుచున్నానని" ఒకడు తన మిత్రుని యొద్ద ఒప్పుకొనెను. "క్రీస్తు సంఘమును ప్రేమించినంతగా నీవామెను ప్రేమించుచున్నావా? యని అతని మిత్రుడతనిని అడిగెను. "బహుశ అంతలేదేమో" యని అతడు జవాబిచ్చెను. "అట్లయితే నీవామెను ఇంకా ఎక్కువ ప్రేమించాలి" యని అతనికి సలహా ఇయ్యబడెను.

బైబిలు ప్రకారమైన ప్రేమను గ్రహించు

31). నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును (యోహాను 12:48).

ఆఖరి దినమున అనగా తీర్పుదినమున మరియు పునరుద్ధాన దినమున దేవుని శక్తి వలన మృతులైన వారందరు సజీవులై లేప బడుదురు. క్రీస్తు ప్రభువు చెప్పిన ప్రకారము "దీనికి అశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది ఆకాలమున సమాధులలో ఉన్నవారందరు ఆయన శబ్ధము విని మేలు చేసినవారు జీవ పునరుద్ధానమునకు కీడు చేసినవారు తీర్పు పునరుద్ధానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29). చెడ్డవారిని లేక దుష్టులను గూర్చి ఈలాగు చెప్పుచున్నాడు నిత్యశిక్షకు పోవుడి. కాని రక్షింప బడినవారిని లేక నీతిమంతులను గూర్చి క్రీస్తు చెప్పున దేమనగా నిత్యజీవములోనికి ప్రవేశించండి (మత్తయి 25:46). గమనించండి పాపులకు నరకములో నిత్యశిక్ష-మరి రక్షింపబడిన వారికి పరలోకములో నిత్యజీవము. అందరికి మరణము అనేది తప్పనిసరి. ఆలాగుననే మరణము నుండి పునరుద్ధా నము. రక్షింపబడినవారికి, రక్షింపబడని వారికి పునరుద్ధానము తరువాత దేవుని ఎదుట తీర్పునకు ప్రత్యక్షము కావలెను. ఆ తరువాత పరలోకములోగాని, నరక ములో గాని నిత్యము జీవించి యుండ వలెను.

ఈ జీవితములో మాత్రమే నిత్య త్వములో ఎక్కడవుండాలి అనేది నిశ్చ యించుకొనవలెను. దేవుడు ఏ వ్యక్తిని నరకములోనికి పంపడు, పంపబోడు. ఎందుకనగా ఆయన ప్రేమయై యున్నాడు. (యోహాను 3:16). అందరును పాపముల విషయమై పశ్చాత్తాపము పొంది క్రీస్తు ద్వారా రక్షణపొంది పరలోకములో ఆయనతో కూడా నివసించాలని ఆయన కోరిక-చీకటిలోనుండి తన్నుతాను రక్షించు కొనునట్లు ఆయన మానవుని విడిచిపెట్టే దేవుడుకాదు. మానవులందరూ ఆయనతో కూడా ఉండాలి అని ఆయన చిత్తము అని బైబిలు చెప్పుచున్నది. మానవుడు తనకేది కావాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛను దేవుడు మానవునికి ఇచ్చాడు. కాని ప్రజలందరూ క్రీస్తును కోరుకొని ఆయనద్వారా పర లోకములో నిత్యము జీవించి యుండాలి అనునది దేవుని యొక్క కోరిక.

- సన్నీ దేవిడ్



గృహము (1 తిమోతి 3:15) క్రీస్తు-క్రీస్తురక్తము-రక్షణ-ఆయన సంఘము అనునవి జతచేయబడిన అంశములు. అనగా మనము క్రీస్తుకు చెందిన వారమైతే ఆయన రక్తము ద్వారా రక్షణ పొందాలి; ఆయన రక్తముద్వారా రక్షణపొందితే ఆయన సంఘములో ఉంటాము. ఎవరైతే క్రీస్తు రక్తము వలన పాపక్షమాపణ పొందుతారో వారు రక్షణ పొందుతారు. రక్షణ పొందిన వారిని క్రీస్తు తానే సంఘంములోనికి చేర్చునని బైబిలు బోధించుచున్నది (అపొ2:38, 47).

దీనిని బట్టి మనము ఏమి నేర్చు కొనుచున్నాము?

క్రీస్తు సంఘమునకు వెలుపల రక్షణ పొందినవారు లేక క్రైస్తవులు ఉండరని తెలియుచున్నది. రక్షణ క్రీస్తులో క్రీస్తు రక్తము ద్వారా మాత్రమే మరియు రక్షణ పొందినవారు క్రీస్తు సంఘములో ఉందురు.

2. అదే విధముగా బైబిలులో దేవుడు జతపరచిన మరో విషయము ఏమనగా-క్రీస్తునందు విశ్వాసము-పాపముల విషయమైన మారుమనస్సు-క్రీస్తును ఒప్పుకొనుట.

**బాప్తీస్మము మరియు శిక్షణ:**

క్రీస్తు లోనికి రక్షణ పొందాలని అంటే ఒకడు క్రీస్తునందు విశ్వాసముంచి పాపములనిమిత్తమై మారుమనస్సు పొంది క్రీస్తు దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొని పాపమోచనకొరకై బాప్తీస్మము పొందవలెనని బైబిలు బోధించు చున్నది. కావున దేవుడు జతపరిచిన విషయములను ఎవరూకూడా ఒకదాని నుండి మరొకటి విడదీయజాలరు. మార్కు 16:16 నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును.

అపొ. కా. 2:38 పాపక్షమాపణ పొందుటకు గాను మారుమనస్సు పొంది బాప్తీస్మము పొందాలి.

అపొ.కా. 8:35-39 నపుంసకుడు క్రీస్తునందు విశ్వసించి బాప్తీస్మము పొందుతాని చెప్పినపుడు ఫిలిప్పు. నపుంసకుడు క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనిన దానినిబట్టి అతనికి బాప్తీస్మమిచ్చెను.

కనుక పాపములనుండి రక్షణ పొందాలంటే ఒకడు క్రీస్తు యొక్క సువార్తవిని, క్రీస్తునందు విశ్వాసముంచి పాపముల నిమిత్తమైన మారు మనస్సు పొంది క్రీస్తు నామమును ఒప్పుకొని బాప్తీస్మము పొందాలి. అనగా పాపక్షమాపణ నిమిత్తమై క్రీస్తు యొక్క అధికారము క్రింద నీటిలో ముంచబడాలి.

3. దేవుడు జతపరచిన మరియొక విషయము-<u>మరణము, పునరుత్థానము, తీర్పు, నిత్యత్వము.</u>

హెబ్రీ 9:27 "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును''. తీర్పు తీర్చబోయెడి ఒక దినమును దేవుడు నిర్ణయించి యున్నాడు (అపొ. 17:30,

# దేవుడు జతపరచిన విషయములు

## (Things God has joined together)

*-Sunny David*

బైబిలు గ్రంథములోని పాత నిబంధన హెబ్రీ భాషలోను, క్రొత్త నిబంధన గ్రీకు భాషలోను వ్రాయబడెను. పాత నిబంధనలో హెబ్రీ భాషలో దేవుడు అనే పదము (God) ఏక వచనములోను, బహు వచనములోను వాడబడినది. ఏకవచన రూపమైన ఏలీ(El) అనే పదము 500 సార్లు బహవచన రూపమైన ఎలోహిమ్ (Elohim) అనే పదము 3వేల సార్లు కనబడుచున్నది. బహువచన రూపమైన ఎలోహిమ్ (God) అనే పదము దైవత్వము (Godhead) అనే అర్థమును ఇచ్చుచున్నది. అనగా దైవత్వములో ఒకటి కంటే ఎక్కువ మంది వ్యక్తులు ఉన్నారని తెలియుచున్నది. బైబిలు లోని క్రొత్త నిబంధన చదువుచున్నప్పుడు ఒకడు దేవుని గూర్చి ఈలాగు తెలిసికొనగలడు. ఆయన తండ్రి, ఆయన కుమారుడు, ఆయన పరిశుద్ధాత్ముడు. కనుక దేవుడు ముగ్గురు వ్యక్తులుగా ఉన్నాడు. (యోహాను 1:1, 14 యోహాను 10:30 మత్తయి 28:19 అపో. 5:3,4) తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు ఒకే దేవుడై యున్నాడు. బైబిలు ఈలాగు బోధించుచున్నది "దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరు పరచకూడదని చెప్పెను". (మత్తయి 19:6).

దేవుడు ఏయే విషయములను జత పరచి యుంచెనో నాతో కలసి ఆలోచన చేయవలెనని కోరుచున్నాను.

(1) క్రీస్తు-ఆయనరక్తము-రక్షణ-ఆయన సంఘము అనునవి జతచేయబడిన అంశములు:- క్రీస్తు రక్తము ద్వారా రక్షణ పొంది క్రీస్తులోనికి ఆయన సంఘములోనికి చేర్చబడుట అనునది బైబిలు తెలియజేయు చున్నది. ఆలాగున అవి జతచేయబడి యున్నవి.

గమనించండి: మత్తయి 16:18లో "నేను నా సంఘమును కట్టుదును" అని క్రీస్తు చెప్పెను.

(ఎఫెసీ 1:22,23) సంఘము క్రీస్తు శరీరమని మనము చదువుచున్నాము.

(కొలస్సీ 1:18) క్రీస్తు సంఘమునకు శిరస్సు అని బోధించు చున్నది.

అపొ. 20:28. ఆయన తన స్వరక్తమిచ్చి సంఘమును కొనెను. మత్తయి 26:28; I పేతురు 1:18-20లో పాపవిమోచన కొరకై క్రీస్తు రక్తము చిందించెనని మనము నేర్చుకొనుచున్నాము. సంఘము అనగా (ఇటుకలు, సిమ్మెంటుతో కట్టబడినది కాదు). క్రీస్తు రక్తము వలన రక్షింపబడినవారు. సంఘమనగా ఆత్మ సంబంధమైన దేవుని

కూడ లేపబడి యుండ లేదు. క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు" అని పౌలు చెప్పాడు (1 కొరింథీ 15:13-18).

గాని క్రీస్తు మృతులలోనుండి లేప బడెనని మనమెరుగుదుము. అందు వలన అమరత్వమును గూర్చిన నిరీక్షణ కలిగియున్నాము. "క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొన వలసి యున్నది. ఈక్షయమైనది అక్షయతను ధరించుకొని నప్పుడు ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించు కొనినప్పుడు-విజయమందు మరణము మ్రింగివేయ బడెను అను వాక్యము నెరవేరును".(1 కొరింథీ 15:53-54). అమరత్వము లేక అమర్త్యతను గూర్చిన మన నిరీక్షణ మృతులలోనుండి లేచిన యేసుయొక్క పునరుత్థానముపై ఆధారపడి యున్నది. ఆయన మరల తిరిగి వచ్చునను వాగ్దాన ముపై ఆధారపడి యున్నది.


తాత్కాలికమైన ఈ భౌతిక జీవితము తరువాత కూడ జీవించాలనే కోరిక ప్రజలు కలిగి యున్నారు. ప్లేటో అను వేదాంతవేత్త మానవుని నాశనము గావింపబడని, అమరత్వము గల ఆత్మను గూర్చి వ్రాసాడు. మరియు దానిలో యున్న దైవిక మూలాంకమును గూర్చి వ్రాసాడు. ప్రజలందరు నిత్యము కొనసాగింప బడు వ్యక్తిత్వము గలవారని తామస్ వారెన్‌గారు వ్రాసారు. అయితే మనలను మార్చగల వ్యక్తి ఒకే ఒక్కరున్నారు. ఆయన పునరుత్థానము ద్వారా మనలను అమరత్వము లోనికి మార్చగలవాడు ఒకే ఒక్కడు. ఆయనే దేవుని కుమారుడైన యేసు క్రీస్తు! క్రైస్తవునికి నిత్య జీవిత నిరీక్షణ యున్నది. అవిశ్వాసికైతే మత్తయి 25:46లో వర్ణించ బడిన నిత్య నాశనమున్నది.

**ప్రాణము వలన మనము నిత్యత్వము నుండి బహు స్వల్పముగా వేరు చేయబడి యున్నాము:** మన జీవము అంతలో కనబడి అంతలోమాయమై పోవు ఆవిరి వంటిది. "మీ జీవమేపాటిది? మీరు కొంత సేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే'' యని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 4:14). దేవుని బిడ్డలవలె అనుదినము ఆయన సేవలో ఉత్సాహముతో పాల్గొందుము. ఈ జీవానంతరము దేవుని బిడ్డయైన వాడు సమాధిలో నెమ్మదిగా ఉంచబడగా, ప్రభువు వచ్చినప్పుడు క్రీస్తు నందు మృతులైన వారు మొదట లేతురు ( 1 థెస్స 4:16). గనుక ఆ దినమందు దేవుని ప్రజలు నిత్యత్వము లోనికి సంతోషముతో ప్రవేశింతురు. అందువలన మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించు కొనులాగున మనందరము జీవింప బద్ధులమై యున్నాము. "ఓ మరణమా నీ ముల్లెక్కడ? ఓ మరణమా నీ విజయమెక్కడ?".

**-జేమ్స్ ఫారిస్**

# మర్త్యమైనది అమర్త్యతను ధరించు కొనును
## (The Mortal will put on Immortality)

*-James W. Farris*



ఈ జీవితానంతరము మన ఆత్మ రెండు నిత్య స్థావరములలో ఏదో ఒక దానిలో యుండునని బైబిలు బోధించు చున్నది. "పునరుత్థానమును జీవమును నేనే. నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను మరల బ్రదుకును" అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 11:25). "మృతుల పునరుత్థానము లేని యెడల క్రీస్తు

# మన గొప్ప అవుసరత

## (Our greatest Need)


*-Ron Brayant*

మన క్రియకు తగిన మూల్యము పొందుట న్యాయము. మనకు అర్హత లేకపోయినను దేనినైనా పొందుట దయ యగును. బొత్తిగా అర్హత లేకపోయినను పొందుట కృపయగును. దేవుని సింహాసనము కృపా సింహాసన మును గూర్చి హెబ్రీ లేఖకుడు చెబుతాడు. ఆపదలో యున్న దేవుని బిడ్డ సమయో చితమైన సహాయము పొందునట్లు దేవుని కృపా సింహాసనము నొద్దకు చేరవలెనని లేఖనములు చెప్పు చున్నవి (హెబ్రీ 4:14-16). "గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృపపొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము".

ప్రతి వ్యక్తి యెడల దేవుడు దయ చూపించుచున్నారని అనేకులు మరతురు. దుష్టుల యెడలకూడ దేవుడు దయగలిగి యున్నారు. మనమందరము పాపము చేసి దేవుని మహిమను పొందలేక పోవు చున్నందున మనకు దేవుని దయ అత్యవుసరము. పాపము వాస్తవమైనప్పుడు దయ యదార్థమాయెను. శిక్షకుపాత్రులైన వారి మీదికి వచ్చు శిక్షను వాయిదా వేయడం దయ యగును. పాపియైన వాడెవడు తనకు రావలసిన శిక్షను కోరుకొనడు. అత్యవసర సమయాల్లో తాను దేనికి పాత్రుడో దానిని ఎవడు కోరుకొనడు. ఆశ్చర్యం యేమంటే దయగల దేవుడు మన బలహీనతలలో, అవుసరాలలో తన కృప ననుగ్రహించుటకు కోరుచున్నారు. ఆయన దయగల దేవుడు, కృపగల దేవుడు. ఆయన ప్రతివాని దయతో ఆదరించును. తన కృపా కటాక్షములను మనపై కుమ్మరించుటకే ఆయన కోరును.

దేవుని కృప కొరకు అర్హుడైన వాడెవ డును లేడు. మనయతి క్రమములను బట్టి మన స్థానాన్ని కోల్పోయాము, ఆయన ఉగ్రతకు పాత్రులమై యున్నాము. దేవుని దయ కొరకు మనకున్న హక్కు యేమియు లేదు, గాని మనం ఆయన దయలో పెరుగుచున్నాము. క్రీస్తుద్వారా దేవుని బిడ్డయైన వాడు ఇప్పుడు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుకొనగలడు. దేవుని దయ మన బలహీన సమయాలలో కూడ ఆయనతో నడుచుచున్నప్పుడు ధైర్యముతో ఆయన కృపా సింహాసనము నొద్దకు చేరుటకు సహాయపడును.

-రాన్ బ్రాయన్ట్



కోరెను. అవిధేయతగాని, పాక్షిక విధేయత గాని ఆయనకు ఆమోదమైనది కాదు. ఒకడు గొప్ప త్యాగము చేయవచ్చును. అతడు తన సమయమును ధనమును గొప్పగా త్యాగము చేయవచ్చును. కాల్చ బడుటకు ఒకడు తన శరీరమును అప్ప గింప వచ్చును. అయితే అతడు దేవునికి సంపూర్ణముగా విధేయత చూపని యెడల అదంతా వ్యర్థము.

బలులకంటే శ్రేష్టమైనవి రెండున్నవని ప్రవక్తయైన హోషేయ చెప్పుచున్నాడు. "నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహన బలుల కంటే దేవుని గూర్చిన జ్ఞానము నాకిష్టమైనది" (హోషేయ 6:6). ప్రజలు కూడుకొనుచు దేవుని సత్యమార్గములోనే ఆరాధించుచుండిరి. అయితే వారిలో కొందరు, యాజకులతో సహా తమ సహోదరుల యెడల ఘోర పాపములను జరిగించుచుండిరి. కొందరు దొంగలు, మరికొందరు నరహంతకులు. దేశములో న్యాయము లేకుండెను. కనిక రము కరువాయెను. వారి హృదయములో దేవుని గూర్చిన జ్ఞానము లేనట్లు యిది చూపించెను. దైవ జ్ఞానము లోపించినందు వలన అది తమ క్రియలలో ప్రత్యక్ష మాయెను.

మీకా కాలములో కూడ అట్టి సమస్యయే వుండెను. ప్రవక్తయైన మీకా ఇట్లు వ్రాసెను. "ఏమీ తీసికొనివచ్చి నేను యెహోవాను దర్శింతును? ఏమి తీసి కొనివచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును? దహనబలులును ఏడాది దూడలను అర్పించి దర్శింతునా? వేలకొలది పొట్టేళ్లను వేలాది నదులంత విస్తారమైన తైలమును ఆయనకు సంతో షము కలుగ జేయునా? నా అతిక్రమము నకై నా జ్యేష్టపుత్రుని నేనిత్తునా? నా పాపపరిహారమునకై నాగర్భఫలమును నేనిత్తునా? మనుష్యుడా యేది ఉత్తమమో అది నీకు తెలియ జేయబడియున్నవి. న్యాయముగా నడుచుకొనుటయు, కనికర మును ప్రేమించుటయు, దీన మనస్సుకలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతే గదా యెహోవా నిన్నడుగుచున్నాడు" (మీకా 6:6–8).

నేడు దీనిభావమేమంటే, ప్రభువు ప్రజలతో ప్రభువుదిన మందు కూడుకొని పాటలుపాడి, ప్రార్థించి, ప్రభురాత్రి భోజనములో పాల్గొని, వాక్యమును విని కానుకలిచ్చుట ప్రాముఖ్యము. అయితే మన హృదయము మనస్సు, శక్తితో దేవుని ప్రేమించితేనే గాని దీనివలన మేలు కలు గదు. మరియు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి. మనం సంపూర్ణ మాన్యతతో ప్రభువుకు విధేయత చూపించాలి, యితరులు నీకెట్లు చేయాలని కోరుకుం దువో నీవును అట్లు చేయాలి. మరియు ఆపదలలో యున్నవారికి సహాయ పడాలి. క్రియలతో కూడిన విశ్వాస మార్గమే క్రైస్తవ్యము. అవును విధేయత, కనికరము, దేవుని జ్ఞానము మొదలైనవి బలులుకంటే శ్రేష్టమైనవి!!

**–రోయ్ బీస్లే**

# బలుల కంటే శ్రేష్టమైనవి

## (Things greater than Sacrifice)

*-Roy Beasley*

దేవుడు ఎల్లవేళలా తన ప్రజలనుండి బలులను కోరియున్నారు. మొదట్లో ఆయన జంతుబలులను కోరారు. అవి క్రీస్తు సిలువ బలియాగమునకు ముందు ఛాయా రూపక ముగా యుండెను. ఆ బలుల నర్పించే వాడు గొర్రెలలోనేమి, ఎద్దులలో నేమి, మేకలలో నేమి ఉన్నవాటిలో శ్రేష్టమైన వాటిని దేవునికి అర్పింప బాధ్యుడై యుండెను. మిగతావన్నీ నిరాకరించ బడెను.

ఇప్పుడు మనకు మనమే దేవునికి అర్పించుకోవాలి. మనం దేవునికి పరి శుద్ధమును అనుకూలమునగు యాగముగా మనకు మనమే అర్పించు కోవాలి. అట్టి సేవ మనకు యుక్తమైనది (రోమా 12:1). ఇందులో మన సమయము, తలాంతులు, ధనము, నిజానికి సమస్తము చివరకు మన ప్రాణం సయితము ఇమడ్చబడెను.

అయితే బలులకంటే శ్రేష్టమైన కొన్ని సంగతులున్నవి. పాత నిబంధన కాల ములో సౌలు రాజు అమాలేకీయుల మీదకి పోయి వారి నందరిని, జంతువులనేమి మనుష్యులనేమి సమూలముగా నాశనం చేయాలని దేవుడు కోరాడు. దేవుడు చెప్పిన రీతిగానే సౌలు తన సైన్యముతో అమాలేకీయుల మీదికి పోయాడు. అతడు వారిని నాశనము చేసాడు. వారిలో ప్రతి పురుషుని, స్త్రీ, బాలుని, బాలికను హత్య చేసాడు. గాని వారి రాజైన అగబును మాత్రము బ్రదుక నిచ్చాడు. యుద్ధ జ్ఞాపికగా రాజు వానిని కొనితెచ్చాడు.

సౌలు అమాలేకీయుల పశువులనన్నిటి నాశనం చేసాడు. గాని వాటిలో కొన్ని శ్రేష్టమైన వాటిని దేవునికి బలిగా తెచ్చాడు. అతడు తన సైన్యములతో విజేయవంత ముగా తిరిగి రాగా ప్రవక్తయైన సమూయేలు అతనిని కలసికొనెను. తాను సాధించిన ఘనవిజయమును బట్టి ప్రవక్త అభినంది స్తాడని సౌలు రాజు తలంచి యుండవ చ్చును. అయితే సమూయేలు, "నాకు వినబడుచున్న గొర్రెల అరుపులును ఎడ్ల రంకెలును ఎక్కడివి?" యని సౌలును అడిగెను. అందుకు సౌలు అమాకేకీయుల యొద్ద నుండి జనులు వీటిని బలి అర్పించుటకు తీసికొని వచ్చిరనెను. అందుకు సమూయేలు, "ఆలోచించుము, బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుట కంటే మాట వినుటయు శ్రేష్టము" అని అతనికి చెప్పెను (1 సమూయేలు 17:10-24).


దేవుడు ఎల్లవేళలా సంపూర్ణ విధేయతను

చెప్పిన ఆ సంఘముతో తృప్తి చెందక, తల్లి సంఘము లేక వారికి తోచిన సంఘము కావాలని కోరుకుంటున్నారు. కావున వారు దేవునితో వాదించుచున్నారు. నయమాను నదులను గూర్చి వాదించిన రీతిగా మాకు "మంచి సంఘములు" ఉన్నవని వాదించు చున్నారు. కాని వారు దేవుని, దేవుని ప్రణాళికను మరచిపోవు చున్నారు. నయమాను యొక్క కుష్ఠ రోగమును యోర్దాను బాగుచేయలేదు గాని దేవుడే అతనిని శుద్ధిచేసెను. సంఘములో ఉన్న మనుష్యులను ఎవరూ రక్షించరుగాని ప్రభువే రక్షించువాడు. ఆయనే ఆయన సంఘమును రక్షించును (ఎఫె 5:23). సంఘమును ఎంపిక చేయుట మనుష్యుని యొక్క పనికాదు కాని అది ప్రభువు యొక్క పనియై యున్నది.

నయమాను బుద్ధిహీనముగా ప్రవర్తించి నప్పటికి అతని దాసులలో ఒకడు 'నాయనా! ఆ ప్రవక్త ఏదైన ఒక గొప్ప కార్యము చేయమని నియమించిన ఎడల నీవు చేయకుందువా? అయితే స్నానము చేసి శుద్ధుడవు కమ్ము అనుమాట మేలు కాదా! అని చెప్పినపుడు అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యోర్దాను నదిలో ఏడుమార్లు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహము వలెనై అతడు శుద్ధుడాయెను (II రాజు 5:14; లూకా 4:27). యోర్దాను నదిలోని నీరు కాదు అతని స్వస్థపరచినది నయమాను విధేయత చూపినపుడు దేవుడే అతనిని స్వస్థపరచెను. బాప్తీస్మము విషయములో కూడా అంతే మనుష్యుని నీళ్ళు రక్షించవుగాని దేవునికి విధేయత చూపి ఆయన చెప్పినట్లుగా చేయుటవలన ఆయనే రక్షించును. అలాగే సంఘము రక్షించదు గాని దేవుని ప్రణాళికను మనము విశ్వసించినపుడు దేవుడే మనలను రక్షించి ఆయన సంఘమైన క్రీస్తు సంఘములో సభ్యునిగా చేర్చును.

ఈ భూమిపై మానవునియొక్క విధి ఏమనగా "దేవుని యందు భయభక్తులు కల్గి ఆయన కట్టడలను అనుసరించి నడచుకొనుట" (ప్రసంగి 12:13). దేవుని యొక్క ప్రణాళిక ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించకుండా ఆయన యొక్క సంకల్పాన్ని ప్రశ్నించకూడదు. దేవుడు చెప్పినదివిని ఆయన చెప్పిన దానిని అంగీకరించి విశ్వాసము వలన నడచుకుంటూ (II కొరింథి 5:6) విశ్వాస మూలముగా జీవించాలి (రోమా 1:17) కాని దేవునితో మనము వాదించకూడదు.

–క్లెమ్ తుర్మన్



# Watch the Power One

**Mike Benson**

- One aged man (Noah) was instrumental in saving mankind from extinction (Genesis 6; Hebrews 11:7).
- One man (Moses) who felt unqualified confronted a Pharaoh and led the Exodus (Exodus 3).
- One woman (Esther) broke long-standing tradition, walked into the king's throne room, and saved an entire nation from genocide (Esther 4).
- One boy's lunch of five loaves and two fish fed thousands (John 6).
- One slave girl was instrumental in healing a world military leader (2 Kings 5).
- One vote gave Oliver Cromwell control of England in 1645.
- One vote gave America the English language instead of the German language in 1776.
- One vote saved Andrew Jackson from impeachment in 1868.
- One vote gave Adolf Hitler control of the Nazi party in 1941.

"But Moses said to God, 'Who am I that I should go to Pharaoh, and that I should bring the children of Israel out of Egypt?'"

(Exodus 3:11).

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday & Thursday
3:00 p.m. - 3:15 p.m

T.V. : Every Sunday 6:00 p.m. on Subhavartha
Every Wednesday 6:30 p.m. on Rakshana
Every Thursday 2:30 p.m on Rakshana
Every Saturday 8:00 a.m. on Aradhana Channel
Speakers : Joshua Gootam & Ricky Gootam.
P.O. Box. 80, Kakinada - 533001.

HINDI : Sunday 6:45 p.m. 7:00 p.m. and
Thursday, 6:45 p.m. 7:00 p.m.
Speaker : Sunny David
P.O. Box 3815, New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5.45 p.m.
Speaker : P.R. Swamy
P.O. Box, 8450, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3:45 p.m. - 4:00 p.m.
Speaker : P.K. Varghese, P.O.Box, 5540,
Trivandrum - 695043 (Kerala).

Please write to these addresses for
Bible correspondence courses, Magzines, and
other Christian literature in your language.

---

All of these Programmes are sponsored
by
CHURCH OF CHRIST